RNI.No. APTEL/2014/57702 Estd.: 2000 www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 10 | సంచిక : 157 | గుంటూరు | సోమవారం, నవంబర్ 18, 2024 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12







సోదరుడు నారా రామ్మూర్తినాయుడు అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన... ఏసీఎం చంద్రబాబు గారు, మంత్రి నారా లోకేష్ గారు

# ఏపీ రైతులకు ప్రభుత్వం శుభవార్త

- ధాన్యం విక్రయాలకు ఏపీ సర్కారు నూతన విధానం
- రైతులకు సులభతరంగా ఉండేలా వాట్సాప్ సేవలు
- హాయ్ అని మెసేజ్ చేస్తే షెడ్యూల్ చేసుకునేలా ఏర్పాట్లు

రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. పండించిన ధాన్యం అమ్మకాలకు ఇక ఇబ్బందులు పడాల్సిన పనిలేదు. ధాన్యం విక్రయాలను ఏపీ ప్రభుత్వం మరింత సులభతరం చేసింది. ఈ విషయాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యం విక్రయించుకొనేందుకు ప్రయాస అవసరం లేదన్న మంత్రి నాదెండ్ల మనోహర్.. కేవలం వాట్సాప్ మెసేజ్ చేస్తే చాలని అన్నారు. 73373 59375 నంబరుకు వాట్సాప్ నుంచి హాయ్ అని చెబితే చాలు... సేవలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఏ కేంద్రంలో, ఏ రోజు, ఏ సమయంలో, ఏ రకం ధాన్యం, ఎన్ని బస్తాలు అమ్మాలనుకుంటున్నారో ఆ వివరాలను వాట్సాప్ ద్వారా మెసేజ్ ఇస్తే స్లాట్ బుక్ అవుతుందని అన్నారు. స్లాట్ ఎలా బుక్ చేసుకోవాలనే దానిపై నాదెండ్ల మనోహర్ తన ఎక్స్ ఖాతా వేదికగా వీడియో షేర్ చేశారు. ఈ ప్రకారం ధాన్యం అమ్మాలనుకుంటున్న రైతు.. ప్రభుత్వం ఇచ్చిన మొబైల్ నంబర్‌కు హాయ్ అని మెసేజ్ పంపాలి.

ఆ తర్వాత ధాన్యం అమ్మడానికి షెడ్యూల్ చేసుకోవాలా అని అడుగుతారు. దీనికి షెడ్యూల్ అనే ఆప్షన్ ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత రైతు తన ఆధార్ నంబర్ నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ రైతు తన పేరును ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ ధ్రువీకరణ పూర్తైన తర్వాత ఎక్కడ అమ్మాలనుకుంటున్నారో ఆ ప్రాంతానికి సంబంధించి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంచుకోవాలి. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంచుకున్న తర్వాత రైతుకు మూడు తేదీలను ఆప్షన్‌గా ఇస్తారు. ఆప్షన్లుగా ఇచ్చిన మూడు తేదీలలో ధాన్యం అమ్మాల్సిన తేదీని రైతు ఎంచుకోవాల్సి ఉంటుంది. ఆ తర్వాత ఏ సమయానికి అమ్మాలనుకుంటున్నారనే దానిపైనా మూడు ఆప్షన్లు ఇస్తారు. సమయాన్ని కూడా రైతు ఎంచుకున్న తర్వాత ఎలాంటి రకం ధాన్యం అమ్మాలనుకుంటున్నారనే దానిపై ఆప్షన్ ఉంటుంది. ధాన్యం రకాన్ని కూడా రైతు ఎంచుకున్న తర్వాత.. ఎన్ని బస్తాలు అమ్మాలనుకుంటున్నారనే వివరాలను అడుగుతారు. ఇది కూడా ఎంచుకున్న తర్వాత ధాన్యం అమ్మకం షెడ్యూల్ పూర్తైనట్లు రైతుకు కూపన్ కోడ్‌తో ప్రత్యేక మెసేజ్ వస్తుంది. ఈ మెసేజ్‌ను సెల్‌ఫోన్‌కు కూడా పంపుతారు. ఈ మొత్తం ప్రక్రియను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తెలుగు వాయిస్‌తో వినిపిస్తూ ఉంటారు.




## అధికారిక లాంఛనాలతో నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు

తిరుపతి నవంబర్ 17 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సోదరుడు నారా రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నారావారి పల్లెలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. ఏపి మంత్రి లోకేశ్, రామ్మూర్తి నాయుడు తనయుడు, సినీ నటుడు రోహిత్, ఇతర కుటుంబ సభ్యులు ఈ అంత్యక్రియలో పాల్గొన్నారు. తన తల్లిదండ్రుల అంతిమ సంస్కారాలు నిర్వహించిన చోటే రామ్మూర్తి నాయుడి అంత్యక్రియలు నిర్వహించారు. హైదరాబాద్ లో చికిత్స పొందుతూ నారా రామ్మూర్తి నాయుడు కన్ను మూసిన సంగతి తెలిసిందే. అంతకు ముందు చాలా మంది ప్రముఖులు ఆయనకు నివాళులర్పించారు.



అత్యధిక కేసులు పరిష్కరించిన న్యాయమూర్తిగా జస్టిస్ అమర్‌నాథ్ గౌడ్ రికార్డ్. త్రిపుర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్‌కు యూకే వండర్ బుక్ ఆఫ్ రికార్డ్. తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్న జస్టిస్ అమర్‌నాథ్‌గౌడ్.
2017 నుంచి ఇప్పటివరకు 92వేల కేసులు పరిష్కరించిన జస్టిన్ అమర్‌నాథ్‌గౌడ్

# జార్ఖండ్ ఖనిజ సంపదపై బిజెపి కన్ను

ఇండియా కూటమిని గెలిపించండి... జార్ఖండ్‌భవిష్యత్తును కాపాడండి..
అధికారంలోకి రాగానే ఏడు హామీలు అమలు చేస్తాం, జనాభా నిష్పత్తి ప్రకారం సంపద పంచుతాం



**హైదరాబాద్ :** బిజెపికి జార్ఖండ్ ప్రజలపై ప్రేమ లేదు.. ఇక్కడి ఖనిజ సంపద పై కన్ను వేసిందని స్టార్ క్యాంపెనర్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఆదివారం సాయంత్రం ఆయన జార్ఖండ్ రాష్టం బొకారో నియోజకవర్గంలోని శివండి, దుంది బజార్, ఆజాద్ నగర్ తదితర బ్లాక్ లల్లో ఇండియా కూటమి పక్షాన ప్రచారం నిర్వహించారు. జార్ఖండ్ రాష్ట్రములోని అపార ఖనిజ సంపదను అదానీ, అంబానీ లకు అప్పగించేందుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని వివరించారు. మీ బిడ్డల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని మీ సంపదను, వనరులను కాపాడే ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. జనాభా నిష్పత్తి ప్రకారం ఈ దేశ వనరులు, పంచాలని మన ప్రియతమ నేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలంగాణలోనూ ఎన్నికల ముందు ఇదే ప్రధాన అస్త్రంగా ప్రచారం చేశామని, ఆ రాష్ట్ర ప్రజలు గుర్తించి కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం.. జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు, సంపద పంచేందుకు తెలంగాణలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభించామని వివరించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే క్యాబినెట్లో తీర్మానం చేశామని, ఆ తర్వాత అసెంబ్లీలో ఏకగ్రీవంగా కుల గణనకు బిల్లు పాస్ చేయించామని.. ప్రస్తుతం తెలంగాణలో శరవేగంగా సమగ్ర కుటుంబ సర్వే జరుగుతుందని తెలిపారు.

జార్ఖండ్ రాష్ట్రంలోనూ ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపిస్తే.. ఇక్కడి సంపద ఈ ప్రాంత వాసులకే పంచుతామని అందుకు ఇక్కడ కూడా సమగ్ర కుటుంబ సర్వే చేపడతామని తెలిపారు. సమగ్ర కుటుంబ సర్వే ద్వారా సంపద ఎవరి వద్ద ఉంది, ఉద్యోగాలు ఎవరికి వచ్చాయి వంటి అన్ని వివరాలు తెలుస్తాయి అన్నారు. ఆదివాసీలు, దళితులు, వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ సైనికుడిగా, మీ అందరితో ఇక్కడ మాట్లాడడం ఒక అదృష్టంగా భావిస్తున్నాను, జార?ండ్ రాష్ట్ర పార్టీకి సేవ చేసే అవకాశాన్ని కల్పించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీకి ధన్యవాదాలు అన్నారు. తాను 20 ఏళ్లకు పైగా ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేతగా , ప్రస్తుతం డిప్యూటీ సీఎం గా వివిధ హోదాల్లో పనిచేస్తున్నానని తెలిపారు. జార?ండ్ తరహా లోనే తెలంగాణ ప్రజలు మా నీళ్లు, నిధులు, నియామకాలు మాకు కావాలని సుదీర్ఘ పోరాటం చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నారని వివరించారు. ప్రత్యేక రాష్ట్రాన్ని మొదట 10 సంవత్సరాల పాటు పాలించిన వారు రాష్ట్ర సంపద, వనరులను దోచుకున్నారని తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల ముందు నాలుగు నెలలపాటు విరామం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా తాను మహా పాదయాత్ర నిర్వహించానని వివరించారు. తెలంగాణ రాష్ట్ర వనరులు, సంపదను 10 ఏళ్లు పాలించిన వారు ఎలా దోచుకున్నారో ప్రజలందరికీ వివరించానని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్ర సంపదను సామాన్యులకు పొందుతామని తెలిపాం, అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలను ఒకటి తరువాత ఒకటి అమలు చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ శాఖ మంత్రిగా 200 యూనిట్ల వరకు గృహ జ్యోతి పథకం ద్వారా పేదలకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేస్తున్నామని తెలిపారు. 500 కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ పథకాలు చేపట్టామని తెలిపారు. జార?ండ్ రాష్ట్రంలోనూ మహాకూటమి అధికారంలోకి రాగానే తెలంగాణ తరహాలో ఏడు గ్యారెంటీలను అమలు చేస్తామని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో మహాకూటమి అధికారులకు రావడం ఖాయం, చివరి రెండు రోజులు మహాకూటమి, నాయకులు కార్యకర్తలు అవిశ్రాంతంగా శ్రమించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధైర్యంగా సమిష్టిగా ప్రచారం చేసి ఇండియా కూటమి అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నిజాం అన్సారి, మహేష్ సింగ్, గులాబ్ హుస్సేన్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ర్యాగింగ్ బాధ్యులపై చర్యలు

హైదరాబాద్ : ఖమ్మం ఘటనపై మంత్రి దామోదర రాజ నర్సింహ ఆగ్రహంబాధ్యులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశంర్యాగింగ్ పేరిట భవిష్యత్ పాడుచేసుకోవద్దని విద్యార్థులకు సూచనమెడికల్ కాలేజీల్లో ర్యాగింగ్ ఘటనలపై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అంశంపై ఉన్నతాధికారులతో మంత్రి ఆదివారం టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఫస్ట్ ఇయర్ విద్యార్థికి గుండు కొట్టించిన ఘటనపై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ ఘటనపై ఎంక్వైరీ చేసి, తక్షణమే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అవకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని, అన్ని కాలేజీల్లో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకు పోలీస్ డిపార్ట్‌మెంట్ సహకారం తీసుకోవాలన్నారు.

ర్యాగింగ్ వల్ల విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం పడకుండా చూడాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. తమ జూనియర్లతో సీనియర్ స్టూడెంట్స్ ఫ్రెండ్లీగా ఉండాలి తప్పితే, ర్యాగింగ్ పేరిట వారిని భయాందోళనకు గురి చేయొద్దన్నారు.

## తెలంగాణలో కొత్త ఎలక్ట్రిక్ వెహికిల్స్ పాలసీ



హైదరాబాద్ నవంబర్ 17 : తెలంగాణలో రేపటి నుంచి కొత్త ఎలక్ట్రిక్ వెహికిల్స్ పాలసీ అమలు కానున్నది. రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మీడియా సమావేశంలో కొత్త పాలసీ వివరాలు ప్రకటించారు. రాష్ట్రంలో ఇకపై కొనుగోలు చేసే అన్ని ఈవి వాహనాలకు రిజిస్ట్రేషన్ ఫీజు నుంచి మినహాయింపు ఇవ్వనున్నట్లు తెలిపారు. జివో 41 ద్వారా తెచ్చే ఈ కొత్త పాలసీ 31 డిసెంబర్ 2026 వరకు అమలులో ఉంటుందన్నారు. ఎలక్ట్రిక్ టూ వీలర్స్, ఆటో, ట్రాన్స్ పోర్ట్ బస్సులకు వంద శాతం రిజిస్ట్రేషన్ మినహాయింపు ఉంటుందని, దీని ద్వారా వినియోగదారులకు ఏడాదికి లక్ష రూపాయల వరకు ఆదా అవుతుందని వివరించారు. ఢిల్లీ మాదిరి హైదరాబాద్ కూడా కాలుష్యం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కొత్త ఈవి పాలసీని ప్రవేశపెడుతున్నామన్నారు. నగరంలో ఎలక్ట్రిక్ బస్సులను మూడు వేల బస్సుల స్థానంలో తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని అన్నారు. ముమ్ముందు నగరంలో మొత్తం ఈవి ఆర్టీసి బస్సులు నడుస్తాయని పేర్కొన్నారు.

# దీర్ఘ శ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణి పరీక్ష జయప్రదం

న్యూ డిల్లీ నవంబర్ 17 భారత్ తొలిసారి దీర్ఘ శ్రేణి హైపర్‌సోనిక్ క్షిపణిని ఒడిశా తీరం నుంచి విజయవంతంగా పరీక్షించింది. ఈ పరీక్షతో భారత రక్ష రంగం మరింత బలోపేతమైనట్లు రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు. వివిధ రకాల పేలోడ్లను మోసుకువెళ్లేలా దీనిని డిజైన్ చేశారు. ఇది 1500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను తుత్తునియలు చేయగలదు. ఈ విజయంతో క్రిటికల్, అడ్వాన్స్‌డ్ మిలిటరీ టెక్నాలజీ కలిగిని దేశాల చెంత భారత్ చేరిందని రాజ్‌నాథ్ సింగ్ తెలియజేశారు. ఇది ఒక చారిత్రక ఘట్టమని, ఈ విజయంతో అత్యాధునిక మిలిటరీ టెక్నాలజీ కలిగిన దేశాల సరసన భారత్ చేరిందని రాజ్‌నాథ్ సింగ్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలిపారు. క్షిపణి గమనాన్ని జాగ్రత్తగా పరీక్షించారు. డౌన్ రేంజ్ షిప్ స్టేషన్ల నుంచి సేకరించిన ఫ్లైట్ డేటా క్షిపణి అత్యంత కచ్చితత్వంలో లక్ష్యాన్ని ఛేదించినట్టు నిర్ధారించిందని డిఆర్‌డిఓ తెలియజేసింది. ఈ క్షిపణిని దేశీయంగా అభివృద్ధి చేశారు. హైదరాబాద్‌లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలామ్ మిస్సైల్ కాంప్లెక్స్‌లో డిఆర్‌డిఓ లేబరేటరీస్,ఇండస్ట్రీ భాగస్వాములతో కలసి రూపొందించారు. డిఆర్‌డిఓ సీనియర్ శాస్త్రవేత్తలు, రక్షణ దళాల అధికారుల సమక్షంలో ఈ పరీక్ష నిర్వహించినట్లు డిఆర్‌డిఓ వెల్లడించింది.



## ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ జీవో జారీ



హైదరాబాద్ : 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేసిన పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖస్వయం సహాయక సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవన్ లు ఇందిరా మహిళా శక్తి భవన్ లలో శిక్షణా కేంద్రం, స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల మార్కెటింగ్, కామన్ వర్క్ షెడ్, ఉత్పత్తుల ప్రదర్శన, SARAS మేళాలు, జీవనోపాధి, ఆర్థిక కార్యకలాపాల నిర్వహణ22 జిల్లా కేంద్రాల్లో 22 మహిళా శక్తి భవనాలుఒక్కో భవన నిర్మాణానికి రూ. 5 కోట్లు మొత్తం రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో 22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవన్‌ల నిర్మాణానికి పరిపాలనాపరమైన అనుమతులు మంజూరునవంబర్ 19 న హన్మకొండ ఆర్ట్స్ & సైన్స్ కాలేజీలో జరిగే ప్రజా పాలన విజయోత్సవ సభలో ఇందిరా మహిళా శక్తి భవన నిర్మాణాలకు శంకు స్థాపన

# సంపాదకీయం

## ప్రతిభకి చదువు అవసరమా?

ప్రస్తుతం పట్టభద్రుల కంటే 'వృత్తి నిపుణుల' అవసరమే ఎక్కువ. చాలా మంది నాలుగేళ్ళ పాటు కాలేజీలో సమయం వృథా చేస్తారు. చివరికి ఉపయోగపడే నైపుణ్యాలేవి వారి వద్ద ఉండవు. నేడు ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్, కమ్మరి వంటి 'వృత్తి నిపుణులు' కావాలి. సక్సెస్ అయ్యేందుకు డిగ్రీ పట్టా 'అవసరం లేదు' అని టెస్లా అధినేత ఎలన్ మస్క్ అభిప్రాయం. పైన ఉదహరించబడిన వాక్యాలతో నేను పూర్తిగా ఏకీభవించనుగాని కొంత మేరకు సమర్థించగలను కూడా. ఎందుకంటే ప్రపంచంలో చాలా మంది చదువుతో సంబంధం లేకుండానే వారి వారి ప్రతిభ, నైపుణ్యాల ఆధారంగా వివిధ రంగాలలో రాణించి సమాజానికి ఉపయోగపడే నూతన యంత్రాలను, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆవిష్కరించి చరిత్రకెక్కిన దాఖలాలు ఉన్నాయి. అంతంత మాత్రం చదువుతో వారి వద్ద వున్న ప్రతిభాపాటవాలతో, నైపుణ్యాలతో వాసికెక్కిన వారు కూడా వున్నారు. వారిలో అక్కినేని నాగేశ్వర రావు, సచిన్ టెండుల్కర్, డా. కిరణ్ కుమార్ (లలిత జువెల్లర్స్ అధినేత) లూయి బ్రెయిల్, (బెయిలి లిపి ఆవిష్కర్త), థామస్ ఆల్వాఎడిసన్, బిల్‌గేట్స్, రైట్ సోదరులు, లారీ ఎల్లీసన్, మైకేల్ డెల్ మొదలైనవారు. మొదటగా మన తెలుగునాట ప్రసిద్ధి పొందిన సినీనటులు డా. అక్కినేని నాగేశ్వర్‌రావు గురించి తెల్సుకుందాం. కేవలం నాల్గవ తరగతి వరకు మాత్రమే చదివిన నాగేశ్వర్ రావుకి నాటకాలపై మక్కువతో ఓ రోజు స్టేజీ పైన నాటకం ప్రదర్శించిన అనంతరం సినీ నిర్మాత ఘంటసాల బలరామయ్య అక్కినేనిని విజయవాడ రైల్వేస్టేషన్‌లో గుర్తించటం, ఆయన కెరీర్‌కు కీలక మలుపు. శ్రీ సీతారామ జననం (1944)లో రాముడి పాత్రతో ప్రారంభమైన నటనా జీవితం ఇంతింతై వటుడింతై అన్న చందంగా సినీ పరిశ్రమలో వటవృక్షంలా ఎదిగి ఎంతో మందికి ఆదర్శప్రాయులైనారు. వీరి ప్రతిభను గుర్తించిన కేంద్రం దాదాసాహెబ్‌ఫాల్కే పురస్కారం (1990), పద్మవిభూషణ్ (2011), పద్మభూషణ్ (1998), ఫిలింఫేర్ అవార్డులు, నంది అవార్డులు, వివిధ రాష్ట్రాలు వారి సేవలకు గౌరవంగా సూచకంగా ఎన్నో అవార్డులు ఇచ్చాయి. నాల్గవ తరగతి వరకు మాత్రమే చదివిన అక్కినేనికి ఆంగ్ల భాషపై సాధికారికమైన పట్టు వుంది. అంతర్జాతీయ వేదికలపై అనర్గళమైన ప్రసంగాలు చేసేవారు. చివరి శ్వాసవరకు నటనతోనే జీవితాన్ని ముగించి తెలుగు వారి గుండెల్లో చెరగని ముద్రను వేశారు. ఇక రెండవ వ్యక్తి భారతీయ క్రికెట్ చరిత్రలో ఎన్నో మైలు రాళ్ళను అధిగమించిన క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్ కేవలం పదవ తరగతి మాత్రమే చదివాడన్న విషయం ఎంతమంది తెలుసు? కాని అతనిలోని ప్రతిభా నైపుణ్యాలను గమనించిన అతని సోదరుడు. (అజిత్ టెండుల్కర్) రమాకాంత్ అచ్రేకర్ వద్ద క్రికెట్ మెలకువలు నేర్చుకోవడానికి పంపించాడు. ఆ తర్వాత అతడు అంతర్జాతీయ క్రికెట్‌లో సాధించిన విజయాలు, రికార్డులు అన్నీఇన్నీ కావు. అంటే ఇక్కడ సచిన్ టెండుల్కర్ చదువు ద్వారా పేరు ప్రతిష్ఠలు పొందలేదు. అతనిలోని క్రీడా నైపుణ్యం ద్వారా మాత్రమే ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్నాడన్న విషయం మరువకూడదు. అతిపిన్న వయస్సులో భారతరత్న అవార్డు (2014) పొందిన వ్యక్తిగా మరో చరిత్రను సృష్టించిన విషయం విదితమే. సచిన్ టెండుల్కర్ పేరు ప్రపంచవ్యాప్తంగా చాలా మందిని ప్రభావితం చేసింది. అతడిని స్ఫూర్తిగా తీసుకొని ఎంతోమంది యువక్రీడాకారులు భారత జట్టులో చోటు సంపాదించి రాణించటం గొప్ప విశేషం. ఇక మూడవ వ్యక్తి డా. ఎం. కిరణ్ కుమార్ (లలిత జువెల్లర్స్ స్థాపకులు) 'డబ్బులు ఊరికే రావు' అంటూ ప్రతి రోజు టివిలలో దర్శనమిచ్చే ఇతడు కనీసం ప్రాథమిక స్థాయిలోనే విద్యాభ్యాసం ముగించి ఓ బంగారు షాపులో పని నేర్చుకోవడానికి వెళ్ళాడన్న విషయం ఎంత మందికి తెలిసి వుంటుంది? నేడు రూ. వెయ్యి కోట్లకు అధిపతిగా ఎలా మారాడు? దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాలలో అనేక శాఖల ద్వారా తన వ్యాపార కార్యకలాపాలను నేటికీ విస్తరిస్తూనే ఉన్నాడు. మరి ఇతడికి చదువు ఏం ఉపయోగపడింది? అనేది ఆలోచించావల్సిన అంశం. మరొక వ్యక్తి లూయిబ్రెయిల్ ఇతడు బాల్యంలోనే ఒక కన్నుకి సోకిన ఇన్‌ఫెక్షన్ రెండవ కన్నుకి కూడా వ్యాపించి శాశ్వతంగా రెండు కళ్లను కోల్పోవలసి వచ్చింది. అతడు పెరిగి పెద్దైన కొద్దీ తన లాంటి అంధులకు మార్గదర్శకుడిగా ఏదో చేయాలన్న సంకల్పం అతడిని బ్రెయిలి లిపిని ఆవిష్కరించేలా చేసింది. అదే నేడు చిన్నచిన్న మార్పులతో ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది అంధుల జీవితాల్లో కొత్త వెలుగులు చూయిస్తోంది. ఇక మరొక వ్యక్తి థామస్ ఆల్వాఎడిసన్ (ఫిబ్రవరి 11, 1847 అక్టోబర్ 18, 1931) ఎనిమిది సంవత్సరాల వయస్సులో స్కార్లెట్ ఫీవర్ వల్ల పాఠశాలకి ఆలస్యంగా వెళ్లటం జరుగుతుంది. అప్పుడు అతడిని పాఠశాలలోని ఓ టీచర్ ఇతడిని మానసిక వైకల్యంతో బాధపడుతున్నాడని పాఠశాల నుండి బహిష్కరించటం జరిగింది. అనంతరం అతడిని పాఠశాల నుండి ఇంటికి తీసుకొని వచ్చిన తన తల్లి (నాన్సి ఈలియట్) టీచర్‌గా మారి పాఠాలు బోధిస్తుంది. బైబిల్, అర్థమెటిక్, రాయడం, చదవటం, చిన్నచిన్న కథలు మొదలైనవి గురువుగా మరి చదువునేర్పింది. అలా అంతంత మాత్రం చదువుతోనే ఎడిసన్ బల్బును ఆవిష్కరించిన విషయం అందరికీ తెలిసినదే కదా! ఇక్కడ థామస్ ఆల్వా ఎడిసన్ ఏ యూనివర్శిటీ నుండి కూడా పరిశోధనా పట్టా కాని, డిగ్రీ స్థాయి పట్టా కాని అందుకో లేదన్న విషయం ఎంతమందికి తెలుసు? అంటే ఎడిసన్ చదివింది గొప్ప చదువు ఏం కాదు. కేవలం తనలోని ప్రతిభ ఆధారంగానే ప్రపంచానికి పరిచయం అయ్యాడు. ఇక చివరి వ్యక్తి మైక్రోసాఫ్ట్ వ్యవస్థాకుడు బిల్ గేట్స్ (మూడవ విలియం హెన్రీ అసలు పేరు) ఇతడు కూడా అంతంత మాత్రం చదువును మాత్రమే కొనసాగించాడు. పాఠశాల దశలోనే తన మిత్రుడు పాల్ అల్లెన్‌తో కలిసి కంప్యూటర్ లాంగ్వేజ్ఐన బేసిక్ (దీరీ) నేర్చుకొని అందులో ప్రోగ్రాములు రాయటం మొదలుపెట్టాడు. అలా ప్రారంభమైన అతని జీవితం ఈరోజు అమెరికాలోని సంపన్నులలో మొదటి వరుసలో ఉన్నాడంటే ఆశ్చర్యపోవలసిందే. వీటికి తోడు మిలిండాగేట్స్ ఫౌండేషన్ ద్వారా అనేక దాతృత్వ కార్యక్రమాలు ప్రపంచ వ్యాప్తంగా కొనసాగించటం గొప్ప విషయం. అదే విధంగా ల్యారి ఇల్లిసన్, మైకేల్ డెల్, విరాట్ కోహ్లి ఇలా చెప్పుకుంటూపోతే జాబితా చాలా పెద్దదవుతుంది. అంటే ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే మనిషి జన్మతః సహజ సామర్థ్యాల ఆధారంగానే ఈ ప్రపంచంలోకి ఆహ్వానింపబడతాడు. పెరిగి పెద్దవాడవుతున్న కొద్దీ అందుబాటులో ఉన్న సదుపాయాలు, సౌకర్యాల ద్వారా మనిషి తన ఆలోచనలను మెరుగుపర్చుకోవడానికి ప్రయత్నం చేస్తాడు. సహజంగా అందరికీ ఒక ప్రశ్నరావచ్చు. 'ప్రతిభకి చదువు అవసరమా'? అనేది ఇక్కడ మనం గమనించాల్సిన విషయమేమిటంటే ఆది మానవుడు ఏమీ చదువుకోలేదు. తన ప్రాణరక్షణ కోసం క్రూరమృగాల నుండి ఎలా కాపాడుకోవాలన్న ఆలోచన అతడికి/ ఆమెకి వచ్చినప్పుడు వాటి నుండి తనను తాను రక్షించుకోవడానికి, ఈటెలు, బరిసెలు, ఎత్తైన చెట్లు, కొండగుహలు సురక్షితంగా ఉంటాయని భావించాడు. ఇక్కడ అతనికి తట్టిన ఆలోచన మాత్రమే ఉపయోగపడింది. అనంతరం యాదృచ్ఛికంగా దొరికిన కాల్చిన మాంసం రుచిగా ఉండటంతో పచ్చిమాంసం స్థానంలో కాల్చిన మాంసాన్ని తినాలన్న ఆసక్తి పెరగటంతో 'నిప్పును' కనిపెట్టాడు. అప్పటి నుండి మనిషి ఆహారపు అలవాట్లు జీవనశైలి మారటం మొదలైంది. ఇక్కడ కూడా అక్కినేని నాగేశ్వరరావు, సచిన్ టెండుల్కర్, డా. కిరణ్ కుమార్, లూయిబ్రెయిల్, థామస్ ఆల్వాఎడిసన్, బిల్‌గేట్స్, రైట్‌సోదరులు, లారీ ఎల్లీసన్, మెకేల్‌డెల్ మొదలైన వారు ప్రపంచ ప్రసిద్ధి పొందిన విశ్వవిద్యాలయాలలో చదువుకోనప్పటికీ వీరిలో వున్న ప్రతిభ, సహజ సామర్థ్యాలు, నైపుణ్యాలు ఆధారంగా ప్రపంచ ప్రసిద్ధమైన వ్యక్తులుగా ఎదిగారు. ఆయా రంగాలను ప్రభావితం చేసి సమాజానికి, నేటి యువతకు స్ఫూర్తి సందేశం ఇచ్చారు. మరి చదువు ఎందుకు అవసరం అనే ప్రశ్న అందరికీ ఉదయించక మానదు. చదువు ద్వారా సృజనాత్మక ఆలోచనలు, భిన్న వైఖరులు, తెలియని విషయాలు' తెలుసుకొని ఇంకొంచెం మెరుగై తనను తాను తీర్చిదిద్దుకోవడానికి చదువు మనిషికి ఉపయోగపడుతుంది. చదువుకోవటం మూలంగానే మనిషి శిల నుండి శిల్పంగా మారే అవకాశం వుంటుంది. కొత్త కొత్త ఆవిష్కరణలు చేసి మార్పులు, చేర్పులు చేస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానపు పోకడలు మొదలైనవన్ని తెలుసుకోగలుగుతాడు. ఆది మానవుడికి అంతరిక్షంలోకి వెళ్లాలన్నా, చంద్ర మండలంలోకి వెళ్లాలన్న ఆలోచన ఒకవేళ వారికి వచ్చి ఉంటే అది అప్పట్లో వారికి సాధ్యం కాలేదు. నేడు అంతరిక్ష కేంద్రం సునితా విలియమ్‌సు, విల్‌మోర్‌లు ఉన్నారంటే వారికి వారిలో ఉన్న ప్రతిభతో పాటు వారు చదువుకున్న చదువు కూడా ఉపయోగపడింది.

# ప్రాణాంతక సమస్యగా ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

అతి ప్రధానమైన 10 ప్రజారోగ్య సమస్యల్లో ''ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్(ఏఎంఆర్)'' లేదా ''ఆంటీ-మైక్రోబియల్ నిరోధకత''ను ఒకటిగా గుర్తించడంతో 2005 నుంచి ఐరాస ప్రతి ఏట 18-24 నవంబర్ రోజుల్లో "వరల్డ్ ఆంటీ-మైక్రోబియల్ అవేర్‌సెస్ వీక్ లేదా ''ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం'' పాటించుట ఆనవాయితీగా మారింది. బాక్టీరియా, వైరస్, ఫంగీ, పరాన్నజీవులు లాంటి సూక్ష్మజీవులు కలిగించే సాంక్రమిక వ్యాధులను త్వరగా, సమర్థవంతంగా నయం చేయడానికి ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను వాడుట అలవాటు అయ్యింది. కాలానుగుణంగా సూక్ష్మజీవుల్లో వస్తున్న మార్పులతో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ పట్ల సూక్ష్మజీవులు నిరోధకతను పెంచుకొని, ఆ ఔషధాలకు రోగ కారక సూక్ష్మజీవులు లొంగకుండా మొండికేయడంతో అంటువ్యాధుల చికిత్సలకు అవాంతరాలు ఏర్పడి ప్రాణాంతక స్థితులకు చేరడంతో పాటు మరో "నిశ్శబ్ద విపత్తు" ఏర్పడుతున్నదని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ ప్రమాదకర విపత్తు వల్ల ఏడాదికి 70 లక్షల మంది ప్రాణాలు కోల్పోవడం, ఈ సంఖ్య 2050 వరకు 10 మిలియన్లకు చేరవచ్చని హెచ్చరిస్తున్నారు. ప్రపంచ ఏఎంఆర్ సమస్య ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే 90 శాతం వరకు విస్తరించిందని నిర్ధారణ అవుతున్నది.

ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్ పెరగడానికి కారణాలు:

ఏఎంఆర్ పెరగడానికి ప్రధాన కారణాలుగా విచక్షణారహితంగా అధిక మోతాదులో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడడం, సురక్షిత నీటి కొరత, పారిశుద్ధ్యం సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత లాంటి అవలక్షణాలతో మానవాళే కాకుండా జంతువులు, వ్యవసాయ పంటలు ప్రమాదంలో పడుతున్నాయి. 2000-15 మధ్య కాలంలో ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడకం 65 శాతం వరకు పెరుగగా, 2030 నాటికి 200 శాతం పెరగవచ్చని అంచనా వేస్తున్నారు. అలాగే 2017-30న మధ్య జంతు చికిత్సలకు వాడే ఆంటీబయోటిక్స్ 12 శాతం పెరగవచ్చనే అశుభ వార్తలు వింటున్నాం.

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం -2024 థీమ్:

ప్రపంచ ఆంటీ-మైక్రోబియల్ అవగాహన వారం-2024 థీమ్‌గా "ఎడ్యుకేట్, అడ్వకేట్, ఆక్ట్ నౌ" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నారు. ఏఎంఆర్ పట్ల అవగాహన కల్పించడానికి పౌరసమాజం, ప్రభుత్వ యంత్రాంగం, వెటర్నరీ విభాగం, రైతులు, ఫార్మసిస్టులు, విద్యావేత్తలు, యువజన సంఘాలు, సీనియర్ సిటిజెన్స్, వ్యవసాయ శాఖల సమన్వయంతో కృషి చేయాల్సి ఉంది. కరోనా విపత్తు సమయంలో అధిక శాతం రోగులకు ఆంటీబయాట్ ఔషధాలను విచక్షణారహితంగా, అధిక మోతాదులో వాడడంతో నేడు దాని దుష్ప్రభావాలు నేడు తీవ్రరూపం దాల్చడం, తీవ్ర అనారోగ్యాలు కలగడంతో పాటు ప్రాణాలు సహితం పోవడం చూస్తున్నాం. గత ఎనిమిది దశాబ్దాలుగా ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను విరివిగా వాడి రోగాలను నయం చేసే ప్రయత్నాలు చేయడంతో ఆ డ్రగ్స్ పట్ల నిరోధకత పెరిగి వాటి ప్రభావం పూర్తిగా తగ్గడం గమనిస్తున్నాం. ఏఎంఆర్ ఫలితంగా సూక్ష్మజీవుల కారణ సాంక్రమిక వ్యాధులకు చికిత్స కష్టం అవుతున్నది.

ఏఎంఆర్ కట్టడి మార్గాలు:

రానున్న రోజుల్లో ఆంటీ-బాక్టీరియల్, ఆంటీబయాటిక్, ఆంటీలైరల్, ఆంటీఫంగల్, ఆంటీపారాసైటిక్స్ లాంటి ఔషధాలు పని చేయక పోవడంతో, వ్యాధుల కట్టడి వైద్యులకు కష్టం కావడంతో మరో ప్రమాదకర సంక్షోభానికి లేదా విపత్తుకు తలుపులు తెరుచుకుంటున్నాయి. ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ పని చేయని యెడల రోగులు/జంతువులు/ పంటలు కూడా ప్రభావితం కావడం, పలు సంబంధిత సమస్యలకు దారి తీస్తున్నాయి. వైద్యుల సలహాలు తీసుకోకుండా ఆంటీ-మైక్రోబియల్ డ్రగ్స్ వాడరాదు. ఆంటీ-మైక్రోబియల్ రెసిస్టెన్స్‌ను అదుపు చేయడానికి చేతులు శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత శుభ్రత పాటించడం, సురక్షిత నీరు తాగడం, పరిశుద్ధ ఆహారం తీసుకోవడం, టీకాలు తీసుకోవడం, పరిసరాల పరిశుభ్రత, వ్యాధిగ్రస్తులకు దూరంగా ఉండడం, సురక్షిత లైంగిక సంబంధాలు కలిగి ఉండడం లాంటి తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

ఏఎంఆర్ ప్రతికూల ప్రభావంతో ప్రజలు, పశుసంపద, మత్స్యసంపద, పాడి పరిశ్రమ, ఆక్వాకల్చర్, హార్టీకల్చర్, పండ్ల తోటలు, పర్యావరణ వ్యవస్థలు దెబ్బతినే ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. ఆంటీ-మైక్రోబియల్ ఔషధాలను వైద్యులు సూచించినట్లుగా విచక్షణతో వాడడం, మోతాదు మించకపోవడం, ఇతర జాగ్రత్తలను తూచా తప్పకుండా పాటించడం వల్ల ఏఎంఆర్ అదుపు చేయబడి మానవాళి, జంతువులు, పంటల ఆరోగ్యాలు వర్ధిల్లుతాయి.

# జాతీయ జంతువు సంరక్షణ సామాజిక బాధ్యత

జంతు రాజ్యంలో అడవికి రాజైన సింహం తర్వాత అగ్రస్థానం పులిదే. పెద్దపులి రాజసం ఇతర ఏ జంతువుకు రాదు. వేటగాళ్ల బారి నుంచి కాపాడేందుకు ప్రభుత్వాలు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నా.. ఆశించిన ఫలితాలు కనిపించడం లేదు. గత వందేళ్లలో పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. పులులు మనగడను ప్రశ్నార్ధకముగా మార్చేస్తున్నాయి. పెద్దపులులను భవిష్యత్ తరాలు జూలోనే చూసేలా పరిస్థితులు తయారవుతున్నాయి. నాగరిక సమాజం పులుల పాలిట శాపంగా మారుతోంది. 1972 నవంబర్ 18 వ తేదిన భారత జాతీయ జంతువుగా పెద్దపులిని స్వీకరించారు. ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి భారతదేశం, బంగ్లాదేశ్, మలేషియా, దక్షిణ కొరియా దేశాలకు జాతీయ జంతువు. శాస్త్రయ నామం పాంథేరా టైగ్రిస్. టైగర్ అనే పదం గ్రీకు భాషలోని టైగ్రిస్ నుండి వచ్చింది. దాని అర్థం బాణం. పాంథేరా అంటే పసుపు జంతువు అని అర్థం. సుమారు 11 అడుగుల పొడవు, 300 కిలోల వరుకు బరువు ఉంటుంది. సుమారు 5 మీటర్ల దూరం వరకు దూకుతుంది. గంటకు 65 కిమీ వేగంతో పరుగెడుతుంది. పులి ఒంటి మీద దాదాపుగా 100 చారలు ఉంటాయి. ఏ రెండు పులుల ఒంటి మీద చారలూ ఒకేలా ఉండవు. పెద్ద పులి ఉందంటే ఆ అడవిలో పర్యావరణ సమ తుల్యం పరిఢవిల్లుతుంది. ఒక పులి సంచరించే ప్రాంతం చుట్టుపక్కల మరో పులి సంచరించదు. 25 నుంచి 30 కిలోమీటర్ల మేర ఒక పులి తన సామ్రాజ్యాన్ని విస్తరిస్తుంది. ఫుడ్ పిరమిడ్‌లో అగ్రస్థానంలో ఉండే పెద్ద పులి నివసించాలంటే ఆ ప్రాంతంలో చిన్నా, పెద్దా అన్నిరకాల జంతువు లుండాలి. మంచి వర్షపాతం ఉండాలి. పచ్చని చెట్లతోకూడిన దట్టమైన అడవి అయ్యి ఉండాలి. ఇది పెద్దపులి రాజసం. మన దేశంలో రాయల్ బెంగాల్ టైగర్ ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన జాతి. రాణా టైగర్‌గా వ్యవహరించే ఈ పులిని మన ప్రభుత్వం జాతీయ జంతువుగా ప్రకటించింది. పులి (పాన్థెర టైగ్రిస్) ఫెలిడే కుటుంబానికి చెందినదిబీ పాన్థెరా తరగతికి చెందిన నాలుగు పెద్ద పిల్లులలో ఇది ఒకటి. భారతదేశం ప్రపంచంలో కెల్లా అత్యధికంగా అడవులలో నివసించే పులుల జనాభాను కలిగి ఉన్న దేశం. వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ ప్రకారం, ప్రపంచంలోని పులులలో, భారత దేశంలోనే ఉన్నాయి. పూర్వకాలములో



పులులు ఎక్కువగా వుండేవి. ప్రజారక్షణ కారణంగా రాజులు వాటిని వేటాడేవారు. ఇప్పుడు వాటికే రక్షణ కరువైంది అనటంలో ఎటువంటి సందేహము లేదు. పులులను వేటాడటానికి , స్మగ్లింగ్ చేయటానికి కారణం పులి చర్మం, గోర్లు, దంతాలు చాలా విలువైనవి గా భావిస్తున్నారు. పులిలో ఔషధగుణాలు వున్నాయి అని నమ్ముతారు. ఔషధ గుణాలు వున్నట్టు ఎటువంటి శాస్త్రీయమైన ఆదారాలు లేవు. పులుల్ని వేటాడటం ఆ తర్వాత వాటి చర్మాలను ఇంట్లోని గోడలకు వేలాడదీయటం మన పూర్వపు రాజులకు ఒక ఆట. పులిగోర్లను లాకెట్లలో ధరించి మేడలో వేసుకోవటం రాచరికానికి హెరీదాగా భావించేవారు. మొఘల్ చక్రవర్తులలో అక్బర్ కు పులుల వేట అంటే చాలా ఇష్టం. పులుల్ని వేటాడటం అనేది రాచరికపు హుందాతనానికి దర్పణంగా భావించేవారు. జానపద సాహిత్యంలో రాజకుమారుల వీరత్వాన్ని తెలపాలంటే, శౌర్యాన్ని ప్రదర్శించాలంటే పులులతో తలపడటమే ఉండేది. రాజులు, జమీందారులు పూర్వం వేటను వినోదంగా భావించేవారు. గ్రామాల్లోకి వచ్చే పులులను వేటగాళ్ళు కాపుకాసి మట్టుబెట్టేవారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవటం వలన, ఇలాంటి వేటల వలన కారణాలే మయితేనేం నేడు పులుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. చాల రకాల పులులు ప్రస్తుతం విలుప్తమై పోయాయి. కొన్ని రకాల పులులు విలుప్తమయే ప్రమాదస్థితిలో జీవిస్తున్నాయి. పులి రాజసానికి, ఠీవికి పేరు. దాని కళ్ళలోని స్ఫురద్రూపం, నడకలో గాంభీర్యం చూస్తేనే వణుకు పుడుతుంది. పులి మన జాతీయ జంతువు. పూర్వపు రాజులు పులుల బొమ్మలను తమ జెండాల మీదా, మిలటరీ చిహ్నాలుగానూ ఉపయోగించేవారు. క్రీడల పోటీల సమయంలో వాటిని ఆయాదేశాల మస్కట్ లుగా కూడా రూపొందిస్తునారు. అడవుల విస్తీర్ణం తగ్గిపోవడం వల్ల, వేటగాళ్ళ వల్ల పులుల సంఖ్య 2010 సంవత్సరంలో లెక్కల ప్రకారం 3200 సంఖ్యకు తగ్గిపోయాయి. పెద్ద సైజు అడవి పులులు 3.38 మీటర్ల పొడవు వరకు ఉంటుంది. 380 కిలోల బరువును కలిగి యుంటుంది. సాధారణ మగపులి దాదాపు 250 కిలోల బరువు ఉంటుంది. ఆడపులి సుమారు 160 కిలోల వరకు బరువు ఉండవచ్చు.

సాధారణంగా పులులలో 41 రకాల ఉపజాతులున్నాయి. వీటిలో ఎన్నో రకాల పులులు ప్రస్తుతం అంతరించాయి. అంతరించిపోయే దశలో ఉన్నాయి. అందువలననే పులుల సంరక్షణ చాలా ఆవశ్యకం. ప్రస్తుతం ఉన్న జాతుల్లో బెంగాల్ టైగర్, ఇండో చైనీస్ టైగర్, మలయన్ టైగర్, సైబీరియన్ టైగర్, సౌత్ చైనా టైగర్, సుమత్రన్ టైగర్ ఉన్నాయి.

భారత్, నేపాల్, టర్కి భూటాన్, రష్యా దేశాలలో పులులు ఎక్కువగా ఉంటాయి. 1913లో ప్రపంచ వ్యాప్తంగా పులులు లక్షదాకా ఉండేవి. పులులు

అధికంగా జీవిస్తున్న దేశాలలో భారతదేశం మొదటి స్థానంలో ఉన్నది. మన దేశంలో పలు 47 అభయారణ్యాలు ఉన్నాయి. భారత్‌లో పన్నెండేళ్లలో పులుల సంఖ్య రెట్టింపైంది. 2006లో 1,411గా ఉన్న వీటి సంఖ్య, 2010లో 1,706గా ఉన్న పులుల సంఖ్య 2014 నాటికి 2,226కు, 2018లో 2,967కు చేరింది. గత ఆరేళ్లలో ఏడు వందలకు పైగా పెరిగింది. 2014లో అవిభాజ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పులుల సంఖ్య 68 కాగా, 2018 నాటికి ఏపీ, తెలంగాణల్లో కలిపి వీటి సంఖ్య 74కు చేరింది. ఏపీలో 48, తెలంగాణలో 26 పులులు ఉన్నాయి.

పెద్దపులులు గతంలో దట్టమైన అరణ్యాల్లోనే ఉండేవి. మనుషుల జాడ ఉంటే మకాం మార్చేవి. కొన్నాళ్లుగా పులుల సంతతి పెరుగుతోంది. అదే సమయంలో అటవీ విస్తీర్ణం తగ్గుతోంది. ఈ క్రమంలో ఆవాసం కోసం అటవీ శివారు ప్రాంతాలకు అంటే జనావాసాల సమీపానికి పులులు వచ్చేస్తున్నాయి. అడవుల పెంపకం పై దృష్టి సారించాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

# అసమానాలు... సరిహద్దు సైనికుల సేవలు


భారత దేశ ప్రజలు అనుక్షణం ప్రశాంత జీవనం గడుపుతూ సంతోషంగా ఉన్నారంటే కారణం భారత సైనికులు ఇరవై నాలుగు గంటలు సరిహద్దుల్లో దేశానికి కాపలా కాస్తూ ఎడారి ఎండల్ని, మంచు కొండల మంచును, నిరంతరం కురిసే వర్షాలను లెక్క చేయకుండా దేశ రక్షణలో ప్రాణ త్యాగానికైనా సిద్ధపడి ఉండడం వల్ల మాత్రమే. కోట్లాది భారతీయుల కోసం తమ కుటుంబాలకు దూరంగా మంచు కొండల్లో, ఎముకలు కొరికే చలిలో విధులు నిర్వర్తిస్తూ దేశాన్ని కంటికి రెప్పలా కాపలా కాస్తూ, కేవలం దేశరక్షణకే పరిమితం కాకుండా వరదలు, భూకంపాల వంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రజల రక్షణలోనూ ముందుంటున్న మన సైనికుల రుణాన్ని ఏ విధంగా తీర్చుకోవడం సాధ్యం..

దేశానికి అన్నం పెట్టేది రైతన్న అయితే, దేశాన్ని కాపాడేది సైనికుడు. అందులోనూ త్యాగానికి ప్రతీక సైనికుడు. అందుకే "జై జవాన్, ఆ తరువాత జై కిసాన్" దని అని దేశ మలి ప్రధాని లాల్ బహదూర్ లాంటి పెద్దలు అన్నారు. దేశసేవ కోసం ఎంతో మంది సైనికులు సరిహద్దులో విధులు నిర్వర్తిస్తున్నారు.

సైనికులలో మూడు బృందాలుండేవి. మద్రాస్ శాపర్స్, బెంగాల్ శాపర్స్, బాంబే శాపర్స్ ఉండగా 1932 నవంబర్ 18న వీటిని విలీనం చేశారు. అప్పటి నుంచి వీరి అత్యున్నత సేవలు చరిత్రలో భాగమయ్యాయి. అటు యుద్ధ సమయం లోనూ, ఇటు శాంతి సమయాల లోనూ వీరి సేవలు అసమానంగా సాగుతూ వస్తున్నాయి.

భారతీయ సైన్యం చరిత్ర కొన్ని వేల సంవత్సరాలకు పైబడిందే. మహాభారత కాలాల్లో కురుక్షేత్ర సంగ్రామంలో లక్షలాది మంది యుద్ధంలో పాల్గొన్నారు. రథాలు, గుర్రాలు, ఏనుగులపై నుంచి యుద్ధం సాగించడమే కాకుండా నేలపై నుంచి కూడా యుద్ధం చేసారు. అప్పట్లో విశ్వశాంతి, ధర్మ పరిరక్షణల కోసం అనేక యుద్ధాలు జరిగాయి. క్రమక్రమంగా రాజ్య విస్తరణ కాంక్షతో, నాగరికత పెరిగే కొద్దీ వాయవ్య దిశగా హిందూకుష్ పర్వతాల ద్వారా చొరబాట్లు పెరిగాయి. ఎన్నో శతాబ్దాల పాటు అక్కడ పర్యవేక్షణ లేదు. ఆ తరువాత చొరబాట్లకు అనేక మార్గాలు ఏర్పడ్డాయి. వీటిని ఎదుర్కొనేందుకు ఆయా ప్రదేశాల రాజ్యాధినేతలు యుద్ధాలు చేయాల్సి వచ్చేది. స్వదేశీ తెగల్లోని సైన్యం ప్రధాన ఆయుధాలు విల్లు, బాణాలు. ఆనాటి యుద్ధ కారణాలు పరిమితంగా ఉండేవి. మనుగడ, చొరబాట్లకు సంబంధించినవే ఎక్కువ. భారతీయ రాజకీయ చరిత్రలో చెపుకోదగ్గ తొలి చొరబాటు క్రీ.పూ.327 లో అలెగ్జాండర్ అధ్వర్యంలో గ్రీకులది.

ప్రాచీన భారతీయ సాహిత్యంలో రాజకీయాల్లో యుద్ధాల ప్రస్తావనలు ప్రముఖంగా కనిపిస్తాయి చంద్రగుప్త మౌర్యులు కాలంలోని సైన్యాన్ని ఈ సందర్భముగా ప్రస్తావనార్హం. ఆనాటి సైనిక చరిత్రకు అర్థశాస్త్రం ప్రామాణికం లాంటిది. కళింగ రాజుల కాలంలో యుద్ధభూమిలోకి ఏనుగులు వచ్చాయి. ఇవి 17 వ శతాబ్దిదాకా సాగాయి. మౌర్యుల కాలంలో శాంతి స్థాపన జరిగినది. గుప్తుల కాలం లో మన దేశానికి ప్రపంచ గుర్తింపు లభించినది. ఈ విధంగా రాజ్యాల రక్షణ కోసం సైన్యము సైనిక అవసరాలు కలిగాయి.



స్వాతంత్ర్యం సాధించుకున్నాక, స్వతంత్ర రాజ్యమైన కాశ్మీర్ మహారాజు ఇటు భారత దేశంలో లేదా అటు పాకిస్తాన్‌లో విలీనానికి అంగీకరించలేదు. ఈ కారణంగా పాకిస్తాన్ కొంతమంది చొరబాటు దారులను కాశ్మీరుకు పంపి ఊళ్ళను ఆక్రమించుకో సాగింది. మరి కొద్దిరోజులను తన సైన్యాన్ని పంపి కాశ్మీరును ఆక్రమించు కోవడానికి ప్రయత్నిస్తున్నపుడు మహారాజు భారత ప్రభుత్వాన్ని శరణు కోరి భారత దేశంలో కాశ్మీర్‌ను విలీనం చేయడానికి అంగీకరించి ఒప్పందం చేసాడు. అప్పుడు భారత ప్రభుత్వం జనరల్ తిమ్మయ్య నేతృత్వంలో సైన్యాన్ని పంపి పాకిస్తాన్ సైన్యాన్ని కాశ్మీర్ నుండి వెళ్ళగొట్టే చర్యలుచేపట్టింది. ఆ సమయంలో ఐక్యరాజ్య సమితి రెండు దేశాల మధ్య శాంతి చర్చలు ప్రారంభించి సరిహద్దు రేఖను నిర్ణయించడంతో వివాదానికి తెరపడింది.

తర్వాత... బ్రిటీష్, ఫ్రెంచ్ సైన్యాలు భారత దేశాన్ని విడిచి వెళ్ళినా, పోర్చుగీసు సైన్యం విడిచి వెళ్ళక గోవా, డామన్ డయ్యులను తన ఆధీనంలో ఉంచుకుంది. పోర్చుగీస్ అధికారులు చర్చలకు అంగీకరించక పోవడంతో భారత ప్రభుత్వం ఆపరేషన్ విజయ్ పేరుతో సైన్యాన్ని పంపింది. భారత సైన్యాన్ని తట్టుకోలేక పోర్చుగల్ దేశం భారతదేశంతో సంధికి ఒప్పుకొని అన్ని ప్రాంతాలను విడిచి వెళ్ళేందుకు అంగీకరించింది.

చైనాతో 1962లో జరిగిన యుద్ధంలో సైన్యం అంతులేని సాహసాలు ప్రదర్శించారు. కాశ్మీర్ ప్రజలు పాకిస్తాన్ కు మద్దతు ఇస్తారు అన్న అపోహలతో 1965లో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ తన సైన్యాన్ని పంపి కాశ్మీర్‌ను కొంత మేరకు ఆక్రమించు కున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఈ యుద్ధంలోనే అత్యధికంగా యుద్ధ ట్యాంకులను ఉపయోగించారు. భారత ఆర్మీ హోరాహోరీగా పోరాడి అందుబాటులో ఉన్న యుద్ధం ట్యాంకులన్నీ వినియోగించి పాక్ సైన్యానికి తానేమిటో చూపెట్టింది. భారత్ 128 ట్యాంకులను నష్టపోయింది. 150 పాక్ ట్యాంకులను ధ్వంసం చేసి 152 ట్యాంకులను చేజిక్కించుకొంది. తాష్కెంట్‌లో లాల్ బహదూర్ శాస్త్రి - అయూబ్ ఖాన్‌ల మధ్య జరిగిన సంధితో ఈ యుద్ధం ముగిసింది. 1971లో తూర్పు పాకిస్తాన్ (ప్రస్తుత బంగ్లాదేశ్) లో జరిగిన తిరుగు బాటుతో దాదాపు కోటి మంది శరణార్థులు భారత దేశానికి రావడంతో భారత్-పాక్ యుద్ధం మొదలయింది. తూర్పు పాకిస్తాన్‌కు పశ్చిమ పాకిస్తాన్ నుండి విమోచన కల్పించడం భారత్‌కు అన్ని విధాలా శ్రేయస్కర మయింది. తన బలగాలన్నిటినీ పశ్చిమ పాకిస్తాన్ (ప్రస్తుత పాకిస్తాన్) వైపే గురి పెట్టగలిగింది. భారత సైన్యం జనరల్ అరోరా నేతృత్వంలో పాక్ సైన్యాన్ని లాహోర్ వరకు తరిమి కొట్టి 90వేల యుద్ధ ఖైదీలను పట్టుకొంది. పాక్ ఓటమిని అంగీకరించడంతో ఈ యుద్ధం ముగిసింది.

1999లో పాకిస్తాన్ తన సైన్యాన్ని పంపి తీవ్రవాదులతో కలసి ఆ ప్రాంతాలు ఆక్రమించుకుంది. నెమ్మదిగా కీలకమయిన బటాలిక్, ద్రాస్, టైగర్ హిల్‌లను ఆక్రమించు కోవడంతో భారత్ 2లక్షల మంది సైన్యాన్ని సిద్దం చేసింది. కార్గిల్ యుద్ధం జరుగుతున్న ప్రాంతాలకున్న పరిమితులవల్ల 30వేల మంది మాత్రమే పాల్గొన్నారు. సైన్యం అనేక కీలక పర్వతాలలో, చెక్ పోస్టుల వద్ద ఉన్న తీవ్రవాదులను సమర్థవంతంగా ఎదుర్కొని రెండు నెలల్లో అన్నింటినీ స్వాధీనం చేసుకుంది. ఇలా భారత సరిహద్దు లలో సైన్యం అంతులేని ధైర్య సాహసాలు ప్రదర్శిస్తు, సకల త్యాగాలకు సిద్ధపడి, ప్రాణాలను పణంగా పెట్టి అనుక్షణ అప్రమత్తులై దేశ రక్షణ చేస్తున్నారు.

## రాష్ట్ర చేనేత సంఘం ఉపాధ్యక్షులుగా కటకం వెంకటేష్



రాజాపేట, నవంబర్ 17 వుదయం ప్రతినిధి : రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కటకం వెంకటేష్ తెలంగాణ రాష్ట్ర చేనేత విభాగం ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు. ఆదివారం గజ్వేల్ లో నిర్వహించిన మొదటి సమావేశంలో నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షులు వల్లకాటి రాజకుమార్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తూ చేనేత పరిశ్రమ అభివృద్ధికి ధనవంతు కృషి చేస్తానని, హక్కుల కోసం పాటుపడతానని తన ఎంపికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు చెప్పారు.

## ఆర్థిక సాయం చేసిన బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత



: యాదాద్రి భువనగిరి/రాజాపేట, నవంబర్ 17 వుదయం ప్రతినిధి రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన శాగ మమత వివాహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనిత ఆర్థిక సాయం చేశారు.
ఈ సందర్భంగా పలువురు కృతజ్ఞతలు చెప్పారు.

## బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు అందుకున్న పెంటపర్తి




యాదాద్రి భువన గిర/రాజాపేట, నవంబర్ 17 వుదయం ప్రతినిధి ' రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెంటపర్తి మాధవరెడ్డి బెస్ట్ టీచర్ ఇన్స్పిరేషన్ అవార్డు ఆదివారం అందుకున్నారు. శారద ఎడ్యుకేషన్ సొసైటీ వారు హైదరాబాదులోని భాస్కర ఆడిటోరియంలో ఈ అవార్డును ప్రొఫెసర్ ఉమేష్ కుమార్ చేతుల మీదుగా అందజేసి సత్కరించి అభినందించారు.

## పెద్దమ్మ తల్లి దేవాలయం లో అన్నదానం



కోదాడ టౌన్ నవంబర్ 17(వుదయం)కోదాడ పట్టణ పరిధిలోని కటకొమ్మ గూడెం రోడ్డులో పెద్దమ్మ తల్లి దేవస్థానం కమిటీ ఆధ్వర్యంలో కార్తీక మాసం సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం లో 7వ వార్డ్ కౌన్సిలర్ స్వామి నాయక్, భాన్కర్, శంకర్, కృష్ణ, జనార్ధన్, ప్రసాద్రెడ్డి, రహీమ్ ,అనిల్,లింగయ్య,నాగబాబు,అశోక్,నాగమల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన మస్జీద్-ఎ-యూసుఫ్ ను సందర్శించిన మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు.



ఖానాపురం నవంబర్ 17 వుదయం ప్రతినిది. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని నూతనంగా నిర్మించిన మస్జీద్-ఎ- యూసుఫ్ ను మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ వేములపల్లి మాట్లాడుతూ మస్జీద్- ఎ- యూసుఫ్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దాతల, గ్రామస్తుల సహకారంతో మస్జీద్ నిర్మాణ పనులు పూర్తి చేసినందుకు ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యుడు ఎస్కే మస్తాన్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎస్.కె నాగుల్ మీరా, బాలునాయక్,
సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ యాదవ్, ముస్లిం పెద్దలు ఇమాంసాబ్, అక్బర్, షఫీ, యాకుబ్, జాఫర్, రజాక్, అన్వార్, మైబుపాషా, షబ్బీర్, నాయకులు వెంకన్న, సాయిలు,ఈర్య, ఉప్పలయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై పోరాడుతున్న సిపియం పార్టీకి విరివిగా విరాళాలు ఇచ్చి ఆదరించండి కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



యాదాద్రి భువనగిరి /వుదయం పతినిధి: మోత్కూర్ మండలం పాటిమట్ల గ్రామంలో ఈ రోజు ఇంటింటికి సిపిఎం పార్టీ కార్యక్రమాన్ని కల్లూరి మల్లేశం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూజిల్లాలో మూసీ మురికినీటి సమస్యపై , జిల్లా ప్రజా సమస్యలపైన సిపియం ఆధ్వర్యంలో జిల్లా వ్యాపితంగా నెల రోజులపాటు పాదయాత్ర నిర్వహించి పోరాడింది జిల్లా లో ఏకైక పార్టీ సిపియం అని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వందలాది మందితో రెండు రోజులపాటు వంట వార్పులతో నిద్రలు చేసి ప్రభుత్వాన్ని మేల్కొల్పింది సిపియం పార్టీ అని గుర్తుచేశారు. మూసి నీటి కాలుష్యాన్ని అరికట్టాలని - ప్రత్యామ్నాయ గోదావరి నీటిని అందించాలని బునాదిగాని కాలువ , భీమలింగం , పిలాయిపల్లి కాలువల సాధన కోసం వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని నిరంతరం పోరాటాలు నిర్వహించింది సిపియం పార్టీ అని తెలియజేశారు.దేశ వ్యాపితంగా బీజేపీ రైతు , కార్మిక వ్యతిరేక చట్టాలపై ,కార్పోరేట్ విధానాలపై పోరాటాలు నిర్వహించడంలో సిపియం పార్టీ ముందుండి పోరాడుతుందని తెలియజేశారు. ప్రజలు సిపియం ప్రజా ఉద్యమాలకు ఆర్థిక సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 15,16,17, తేదీలలో చౌటుప్పల్ లో సిపిఎం జిల్లా మహాసభలు నిర్వహించడం జరుగుతుందని, ఈ సందర్భంగా డిసెంబర్ 15 న వేలాదిమందితో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ,బహిరంగ సభ సమీకరణకు,మహాసభలకు , జిల్లా వ్యాప్త ఉద్యమ నిర్వహణకు ఇంటింటికి సిపిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ప్రజలంత సహకరించి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని కోరారుఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, మండల కమిటీ సభ్యులు రాచకొండ కనకయ్య, కురిమేటి యాదయ్య, దొండ నాగరాజు, మెతుకు అంజయ్య, బండి రవి, పిట్టల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పోల్కం శేషయ్యకి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి



యాదాద్రి భువనగిరి /వుదయం పతినిధి :- మోత్కుర్ ఇటీవల అనారోగ్య కారణంతో ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) నిధుల కొరకు అప్లై చేయుట కొరకై కాంగ్రెస్ నాయకులు కారుపోతుల వెంకన్న గౌడ్ ని సంప్రదించగా
వెంటనే స్పందించి ఆసుపత్రి బిల్లులు సేకరించి స్థానిక ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అవిలయ్య మరియు తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ అప్లై చేయగా మంజూరైన చెక్కును ఈ రోజు జిల్లా కాంగ్రెస్ నాయకుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారుడు పోల్కం శేషయ్యకి అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో అప్షన్ మెంబర్ గణగాని నర్సయ్య, మండల కాంగ్రెస్ నాయకులు జినుకల కనకయ్య,బద్దం నాగార్జున్ రెడ్డి,మాజీ సర్పంచ్ సుధగాని పాండు, సమీర్,మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెంట నగేష్, యూత్ కాంగ్రెస్ టౌన్ అధ్యక్షుడు కొనతం నరేందర్ రెడ్డి,బీసు రాహుల్,నరేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు

# రెండు తెలుగు రాష్ట్రాల సున్నపురాయి గనుల భద్రత వారోత్సవాల ముగింపు

### ప్రథమ,తృతీయ బహుమతులను అందుకున్న మై హోమ్ ఇండస్ట్రీస్




వేముల్లచెరువు /హుజూర్నగర్ నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):రెండు తెలుగు రాష్ట్రాల రాష్ట్రా స్థాయి 39 వ సున్నపు రాయి గనుల భద్రత వారోత్సవాలు 2024 ముగింపు సమావేశం ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిన్న రాత్రి విజయవాడ నందు ఘనంగా నిర్వహించారు. ఈ ముగింపు సమావేశాలకు ముఖ్య అతిథిగా శ్రీ ఉజ్వల్ థా, డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ, భారత ప్రభుత్వం మరియు శ్రీ ప్రవీణ్ కుమార్, ఐ.ఏ.ఎస్, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ పాల్గొన్నారు. సున్నపురాయి గనుల యందు భద్రతా మరియు ఉత్పత్తి రంగంలో ప్రతిభ పంచిన గనులకు బహుమతి ప్రధానోత్సవం జరిగినది.
రాష్ట్ర స్థాయిలో స్థానిక మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ కు చెందిన మైన్స్ " సి " గ్రూప్ నందు మై హోమ్ వేపాలమాధవరం ఓవరాల్ పర్ఫామెన్స్ లో ప్రథమ స్థానం, "బి" గ్రూపు లో ఓవర్ ఆల్ పెర్ఫార్మన్స్ నందు చౌటపల్లి లైమ్ స్టోన్ మైన్స్ తృతీయ బహుమతి," సాధించింది.
ఇట్టి బహుమతులను విశిష్ట అతిథి శ్రీ ప్రవీణ్ కుమార్, ఐ.ఏ.ఎస్, మేనేజింగ్ డైరెక్టర్, ఆంధ్ర ప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చేతుల మీదుగా అప్పలరాజు మైన్స్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ మరియు నరేష్, మైన్స్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అందుకున్నారు.
ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీ ఉజ్వల్ థా, డైరెక్టర్ జనరల్ మైన్స్ సేఫ్టీ మాట్లాడుతూ 39వ గనుల భద్రత వారోత్సవాలు నందు రాష్ట్రస్థాయిలో ఓవరాల్ పెర్ఫార్మన్స్ విభాగంలో అవతలో గెలుచుకున్నందుకు మై హోమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ను అయన అభినందించారు, మైన్స్ లో భద్రత ఎప్పుడు పాటించాలని, మైన్స్ నందు పనిచేసే కార్మికుల భద్రత కోసం సంస్థలు రాజీ పడకుండా పనిచేయాలని ఆయన సంస్థ ప్రతినిధులు కోరారు. ఈ సందర్భంగా సంస్థ ప్రెసిడెంట్ వర్క్స్ మరియు యూనిట్ హెడ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గనుల యందు పనిచేస్తున్నటువంటి కార్మికుల భద్రత కోసం సమస్త అహర్నిశలు కృషి చేస్తుందని, ఇట్టి రాష్ట్రస్థాయి అవార్డులు యాజమాన్యము సంపూర్ణ సహకారంతో, ఉద్యోగుల సమిష్టి కృషితో ఇట్టి అవార్డులు రావడం చాలా ఆనందకరమని ఆయన అన్నారు.

## కార్మికులకు పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలి,

### ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం,



ఖానాపురం నవంబర్ 15 వుదయం ప్రతినిధి.వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా వేతనాలు పెంచాలని ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు కామ్రేడ్ మోడెమ్ మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని శ్రీనివాస పారా బాయిల్డ్ రైస్ మిల్ వద్ద కార్మిక సంఘం నాయకులు చిన్న పెల్లి పోశాలు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథిగా ఏఐఎఫ్టియు (న్యూ) రాష్ట్ర అధ్యక్షుడు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో అసంఘటిత రంగంలో కోట్లాది మంది కార్మికులు పనిచేస్తున్నారని అసంఘటిత రంగంలో పనిచేయుచున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు కావటంలేదని, పనిచేసే ప్రదేశాలలో కనీస సౌకర్యాలు లేవని, యాజమాన్యాల ద్వారా కార్మికులకు ఎలాంటి సౌకర్యాలు లేకుండా శ్రమదోపిడికి గురి కాబడుతున్నారని అసంఘటిత కార్మికులకు సమగ్రమైన చట్టం తెచ్చి కనీస వేతనాలను అమలు చేయాల్సిన పాలకులు, యాజమాన్యాలకు, పెట్టుబడిదారి వర్గాలకు దాసోహం అంటూ అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరిస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిన్న పెల్లి పోషన్న, పుల్లన్న, వెంకటేశ్వర్లు,కొమురయ్య, గుగ్గిళ్ళ రాజు,దొండ శ్రీను, యాకూబ్, రమేష్, యాకయ్య, భూలక్ష్మి, రాణి, మంగమ్మ, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## 64 వేల 500లు ముఖ్యమంత్రి సహాయ నీది చెక్కుల పంపిణీ.

### గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్.కె కమాలుద్దీన్.



ఖానాపురం నవంబర్ 17 వుదయం ప్రతినిది. మండలంలోని మనుబోతులగడ్డ గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఇటీవలే ఆరోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స చేయించుకొని ఇంటికి తిరిగి వచ్చిన వారికి నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహాయ సహకారముతో ప్రత్యేక కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన 64 వేల 500 రూపాయల విలువ గల చెక్కులను బాధిత కుటుంబాలకు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమాలుద్దీ, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు, మాజీ సర్పంచ్ భూక్యా నరసింహనాయక్, తోపాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి బాధితులు వల్లపు సోమక్క 19వేలు, గుర్రం ఏకాంతం 15వేలు, బానోత్ పవన్ కుమార్ 15వేలు, వల్లెపు సాంబశివరావు 15, వేల 500ల రూపాయల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొంత శ్రీను, మేకల రాజు, శివరాత్రి ఎల్లాస్వామి, మేకల వరదయ్య, మంచె అశోక్, బోదాసు రాజకొమురయ్య, వల్లెపు శ్రీను, కుంచెం వెంకన్న,ఎస్ కే యాకుబ్ పాషా, ఓర్సు సంపత్, వల్లపు సాయిలు, ఓర్సు శేఖర్, బోదాసు ఉపేందర్, బొంత గంగయ్య, వల్లెపు వెంకన్న, వల్లెపు ఎల్లయ్య, ఓర్సు వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక వనభోజనాలతో ప్రతి ఒక్కరూ ఏకం కావాలి



కోదాడ చిలుకూరు నవంబర్ 17(వుదయం) కోదాడ నియోజకవర్గం పరిధిలోని చిలుకూరులో కార్తీక మాసం సందర్భంగా ఏర్పాటుచేసిన కమ్మ కులస్తుల వనభోజనాలకు కాకతీయ కమ్మసంక్షేమ సంఘం కోదాడ అధ్యక్షులు యెర్నేని వెంకటరత్నం బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్మ కులస్తులు విద్యా ఉద్యోగ ఉపాధి వాణిజ్య వర్తక రాజకీయ రంగాల్లో రాణించి అగ్రస్థానంలో నిలవాలని అన్నారు. కార్తీక మాస వనభోజనాలు ఆధ్యాత్మికతకు ఐక్యతకు ప్రతీకలన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో కమ్మ కులస్తులు భాగస్వాములై సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. పూర్వికులు సమాజ చైతన్యానికి కృషి చేశారని నేటితరం కమ్మ కులస్తులు కూడా అదే ఆదర్శ భావాలను కొనసాగించాలన్నారు. పేద విద్యార్థుల్లో విద్యాభివృద్ధికి ఉన్నత స్థానాల్లో ఉన్న కమ్మ కులస్తులు సహకారం అందించాలని కోరారు.

## బయ్యారం రైతు సహకార సంఘ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, -కోరం కనకయ్య



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 17.కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షాన పని చేస్తుందని ,రైతుల పండించిన ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ను ప్రకటించిన విషయం ప్రస్థావిస్తూ రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రైతు లాభ పడే విధంగా చర్యలు తీసుకోవాలని ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య అధికారులను కోరారు.మండలంలో రైతు సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఎప్పటికి మరువబోమని ,రెండు లక్షల రుణమాఫీ చేశామని ,సన్న వరి ధాన్యనికి క్వింటకు 500 రూపాయలు బోనస్ అందచేస్థామని హామి ఇచ్చామని.రైతులు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని ,రైతులు అధైర్య పడవద్దని ,ఇందిరమ్మ రాజ్యంలో అందరికి ఫలాలు ఇవ్వడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్థున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ,ఎంపిడిఓ విజయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి రాంజీ , ఇల్లందు మార్కెట్ వైస్ చైర్మన్ బీజ్జా వెంకటేశ్వర్లు, సొసైటీ డైరెక్టర్ లు.తిరుమల ప్రభాకర్ రెడ్డి, వేల్పుల శ్రీనివాస్,నాగమణి,సీతారాంరెడ్డి,వెంకటపతి, నాగేశ్వరావు,సూరం సుధాకర్ రెడ్డి,కిషన్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యే ప్రజాదర్బార్



బెల్లంపల్లి, నవంబరు17 (వుదయం ప్రతినిధి) బెల్లంపల్లి నియోజకవర్గ పరిధిలోని సమస్యల పరిష్కారానికి నేడు సోమవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు బెల్లంపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రజా దర్బార్ నిర్వహించనున్నారు. డివిజన్, మండల అధికారుల సమక్షంలో ఎమ్మెల్యే ప్రజలనుండి నేరుగా ఎమ్మెల్యే వినతులను స్వీకరిస్తారు. వ్యక్తిగత, సామాజిక ప్రజా సమస్యలను ప్రజా దర్బార్లో తన దృష్టికి తీసుకురావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ప్రజా పాలన నిర్మాణమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వినోద్ పిలుపునిచ్చారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించుకోవాలి.. మదనపు ఎస్పీ బీమ్ రావు



కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహించాలని పరీక్షా సరళని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేసిన అదనపు ఎస్పీ భీమ్ రావు ఏర్పాట్లు చేసిన రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జి గా ఉంటూ ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు పరీక్షా జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు

# నా భర్త చెయ్యని తప్పుకు కేసులో ఇరికించారు.

**-తప్పు చేసినట్లు రుజువైతే శిక్షించండి.**
**-చేయని తప్పు నా భర్త ను బలిచేయకండి.**



బయ్యారం(వుదయం ప్రతినిధి)నవంబర్ 17.బయ్యారం మండలంలో కుక్కమూడి సురేష్ ఈ నెల 14 న గడ్డిమందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఈ సంఘటనలో మృతికి కారణంగా చూపుతూ పల్లెపొంగు ఉపేందర్ ను బాదితుడిగా చిత్రికరించడం పై పల్లెపొంగు ఉపేందర్ బార్య సుజాత బయ్యారం మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ చేయని తప్పుకు నా భర్త ను బలి పశువును చేశారని బోరున విలపించారు.మృతుడికి,నా భర్తకు ఆర్థిక లావాదేవీల్లో అతని వద్ద డబ్బులు తీసుకొని, అనివార్య కారణాలతో డబ్బులు తిరిగి చెల్లించడంలో జాప్యం జరిగిన మాట వాస్తవం.రెండు నెలల క్రితం అతని వద్ద తీసుకున్న 60 వేలు తిరిగి ఇచ్చామని, ఆ డబ్బుల విషయంలో మృతునికి,వారి కుటుంబ సభ్యులకు ఫోన్ చెసి బెదిరింపులు చేయలేదని ఆమె అన్నారు.ఒక వేళ రెండు నెలల కాలం నుండి నేటి వరకు ఫోన్ లు చేసి బెదిరింపులకు పాల్పడినట్లు రుజువు చేస్థే నా భర్త కు ఎలాంటి శిక్ష వేసినా సమ్మతమేనని ,అలా కాకుండా కావాలని నా భర్తను కేసులో ఇరికించారని,నా భర్త ఫోన్ కాల్స్ చెసి చెక్ చెయ్యండి. ఎప్పటికైనా అధికారులు సమగ్ర విచారణ చేసి,అసలు దోషులను చట్టం ముందు నిలబెట్టాలని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.మృతుడు చనిపోయే ముందు కొంత మంది మా పై కక్షతో బలవంతంగా అతనితో మా ఆయన పేరు చెప్పించి కేసులో ఇరికించారని ఆమె ఆరోపించారు.ఈ కార్యక్రమంలో భాధితుని అక్కలు,అన్న, తదితరులు పాల్గొన్నారు.

# ఏఎన్ఎం ల పోస్టులు పెంచాలి

**వయసు మీరిన వారికి 10 లక్షల గ్రాట్యుటీ ఇవ్వాలి ఈనెల 28 న కమిషనర్ కార్యాలయం ఎదుట ధర్నా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం.డి. యూసుఫ్ డిమాండ్**





శంషాబాద్ ,నవంబర్17(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో 1931 ఏఎన్ఎం పోస్టులకు మరో 3000 పోస్టులను పెంచి, వయసు దాటిన వారు పరీక్ష రాయడానికి అర్హత లేకపోతే, వారికి 100% గ్రాస్ శాలరీతో పాటు రిటైర్మెంట్ సమయంలో 10 లక్షల రూపాయల లైఫ్ గ్రాట్యుటీ ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.డి. యూసుఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదే రోజు, తెలంగాణ రాష్ట్ర రెండవ ఏఎన్ఎంల రాష్ట్ర ప్రథమ మహాసభ జక్కుల పద్మా, బోయిని శ్యామల అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొలుత, ఏఐటీయూసీ జెండాను రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం. నరసింహా ఆవిష్కరించారు.ఈ సభలో యూసుఫ్ మాట్లాడుతూ, రెండవ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించేందుకు, బేషరతంగా రెగ్యులర్ చేయాలని గతంలో ఏఐటీయూసీ సమ్మె చేసినట్లు గుర్తుచేశారు. సమ్మె సమయంలో, గత ప్రభుత్వం హామీలు ఇచ్చినప్పటికీ అవి అమలు చేయలేదు. 17 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతూ పనిచేస్తున్న ఈ ఉద్యోగులకు మొదటి అవకాశం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని తెలిపారు.వారు చెప్పారు, "కూడా 5000 కొత్త పోస్టులను మంజూరు చేసి నియామకాలు చేపట్టాలి. వయసు కారణంగా పరీక్ష రాయలేని వారికి 100% గ్రాస్ శాలరీతో పాటు 10 లక్షల రూపాయల లైఫ్ టైమ్ గ్రాట్యుటీ ఇవ్వాలి. అలాగే, ఉద్యోగం రానటువంటి రెండవ ఏఎన్ఎం లకు 100% గ్రాస్ శాలరీతోపాటు 10 లక్షల రూపాయల హెల్త్ ఇన్సూరెన్స్, 10 లక్షల లైఫ్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ప్రభుత్వం నుండి డిమాండ్ చేశారు."ప్రశ్నించారు, "ప్రతిష్ఠిత రాష్ట్రాలలో ఎటువంటి పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేస్తుండగా, తెలంగాణలో కనీసం ఈ సౌకర్యాలు కల్పించాలి."ఈ కార్యక్రమంలో, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, పానుగంటి పర్వతాలు, కే రామస్వామి, సామిడి శేఖర్ రెడ్డి, సక్రు నాయక్, రామావత్ వాణి, శ్యామల, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సప్లైస్ హమాలీల పెంచిన రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి



నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 17. నర్సంపేట పట్టణంలోని సివిల్ సప్లైస్ గోదాం ప్రాంగణం యందు హమలి కార్మికుల రేట్ల పెంపు పై జీవోను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర అధ్యక్షులు గుంపల్లి మునీశ్వర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ కార్మికులకు ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్ల పెంపు పై ఒప్పందం ప్రభుత్వంతో చేసుకునే ఆనవాయితీ ఉంటుంది.

ఒప్పందం అయ్యి తొమ్మిది నెలలు అయినా రేట్ల పెంపు చేయక కార్మికులను శ్రమ దోపిడీకి గురిచేస్తుంది.

జేఏసీ ఆధ్వర్యంలో కమిషనర్ ముందు అక్టోబర్ 3 2024 నూతన రేట్ల ఒప్పందం చేసుకొనడం జరిగింది క్వింటాను 29 బైలు మరియు బోనస్ 7500 సీట్ బాక్స్ 900 బట్టల కుట్టుకూలీ 1600 హమాలీలకు ఇన్సూరెన్స్ వర్తింపచేయడం జరిగిందని ఇప్పటికి వరకు జీవోను విడుదల చేయలేదు ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే జీవో విడుదల చేయాలని ఈనెల 30 నవంబర్ వరకు జీవో విడుదల చేయని పక్షాన రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండలాల పాయింట్ల దగ్గర గతంలో మాదిరిగా సమ్మెకు వెళ్లడం జరుగుతుందని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# కమ్యూనిటీ హాల్ పరారీ గోడ కోసం నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన నాయకులు



కాసిపేట నవంబర్ 17 (వుదయం విలేకరి) ధర్మారావు పేట యాదవ సంఘం కమిటీ హాల్ పరారీ గోడ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి వినతి పత్రం అందించిన నాయకులు ఆదివారం బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేసి కాసిపేట మండలం ధర్మారావు పేట గ్రామంలో యాదవ సంఘం కమిటీ హాల్ పరారీ గోడ నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ అనుభవ వైద్యులు ముత్యాల రాజమౌళి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్ కి వినతి పత్రం అందజ శారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే తప్పకుండా కమ్యూనిటీ హాల్ పరారీ గోడ నిర్మాణం కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు చిలువేరి రమేష్ చిన్నవేణి పవయ్య భాష వేణి కొమురయ్య చిన్నవేణి రవి ముత్యాల భూమయ్య లచ్చయ్య ప్రవీణ్ అనవేని శ్రీనివాసులు పాల్గొన్నారు

# అయ్యప్ప ఆలయంలో మండల పూజలో నాల్గోవ రోజు మహా అన్నదానం.





నర్సంపేట వుదయం ప్రతినిధి నవంబర్ 17.నర్సంపేట పట్టణం శ్రీశ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి సేవ చారిటబుల్ ట్రస్ట్ నర్సంపేట ఆలయ ప్రాంగణం యందు శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో అధ్యక్షులు కమిటీ బృందం కార్యనిర్వహణలో మహా అన్నదానంలో చెన్నూరు చంద్రమౌళి సుమతి కూతురు పెళ్లి సందర్భంగా అన్నదానం కు దాతలుగా నిలిచారు. లక్ష్మీప్రసన్న లక్ష్మణ్ కొనుగోతు బాలకృష్ణ సంధ్యారాణి తేజస్విని సాన్విక్ లు ఆలయం అర్చకులు పూజా విధానంలో అధ్యక్షుల చేతుల మీదుగా నూతన వస్త్రాలు ధరించి స్వామివారి అభిషేకంలో పాత్రులు అయి పూజలు నిర్వహించగా స్వామివారి నైవేద్యం దాతలు శిరస్సుపై ధరించి శరణు ఘోష తో జ్యోతులు వెలిగిస్తూ మాలదార స్వాములకు నైవేద్యం సమర్పించగా అన్నదాత సుఖీభవతో భక్తులు ఆలయంలో మహానదం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్మన్ శింగిరికొండ మాధవ శంకర్ గుప్తా, ఆలయ అధ్యక్షులు సైఫ సురేష్, చింతల కమలాకర్ రెడ్డి, దొడ్డ రవీందర్ గుప్తా, మాదారపు చంద్రశేఖరం గుప్తా, శ్రీరామ్ ఈశ్వరయ్య, భూపతి లక్ష్మీనారాయణ, రాజశేఖర్, శ్రీరాముల శంకరయ్య దొడ్డ వేణు, మల్యాల రాజు తో పాటు ఆలయ గురుస్వాములు, అర్చకులు, దేశి రాము, శ్రీధర్, మర్రి రాజు, మాలదార స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెప్టెన్ లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు.



కరీంనగర్ టౌన్ నవంబర్ 17 (వుదయం) కరీంనగర్ లో రాజ్యసభ సభ్యులు కేప్టన్ లక్ష్మీ కాంతారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, బీఆర్ఎస్ పార్టీ నగర అద్యక్షులు జీ. వి రామకృష్ణ రావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్థానిక తెలంగాణ చౌక్ లో జిల్లా అధికార ప్రతినిధి అమరావతి సలీం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన బారీ కేక్ ను ఎమ్మెల్యే గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు చేశారు. మరో వైపు స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో రక్త దాన శిబిరం ప్రారంబించారు. బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు అభిమానులు రక్త దానం చేశారు. ఈ సందర్భంగా మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మీ కాంతారావు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసిఆర్ తో కలిసి నడిచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లో ముఖ్య పాత్ర పోషించిన ఉద్యమ నాయకులని గుర్తు చేశారు. మంత్రిగా, రాజ్య సభ సభ్యునిగా దేశానికి, తెలంగాణ రాష్ట్రం కు సేవలందించారని అన్నారు. వారి జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ పార్టీ ఆద్వర్యంలో జరుపుకోవడం మాకు పండగ రోజు అన్నారు. భగవంతుడు కెప్టెన్ లక్ష్మీ కాంతారావు కు ఆరోగ్యాన్ని ప్రసాదించాలని ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలన్నారు. కెప్టెన్ లక్ష్మీ కాంతారావు కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నగర అద్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ మేయర్ సర్దార్ రవీంధర్ సింగ్, పలువురు బీఆర్ఎస్ కార్పోరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు...




కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ వద్ద నంది చౌరస్తా వద్ద గ్రూప్ 3 పోటీ పరీక్షలు రాయడానికి విచ్చేస్తున్న విద్యార్థులకు సెంటర్ ఎక్కడ ఉన్న విషయాన్ని లిటిల్ జీనియస్ స్కూలుకు చెందిన ఎన్ సీ సీ ఏ ఎన్ ఓ సంఘ మహేష్ పరీక్ష రాసే అభ్యర్థుల సౌకర్యార్థం కోరుట్ల పోలీసు వారి ఆధ్వర్యంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగింది ఇట్టి హెల్ప్ డెస్క్ లను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కోరుట్ల పోలీస్ శాఖ వారికి ఎన్ సీ సీ విద్యార్థులు సహకరించడం జరిగింది

# నూతన మస్జిద్-ఎ-యూసుఫ్ ను సందర్శించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

**నూతన మస్జిద్ ప్రహరీ గోడ మంజూరు.**
**కబరస్థాన్ ఈద్గా షాదీఖానకు కృషి.**
**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.**





ఖానాపురం నవంబర్ 17 వుదయం ప్రతినిది.మండలంలోని మనుబోతులగడ్డ గ్రామంలోని నూతనంగా నిర్మించిన మస్జిద్-ఎ-యూసుఫ్ ను నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సందర్శించారు. ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే దొంతికి టోపీ పెట్టి దట్టి కట్టి రోమాలు వేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మస్జిద్- ఎ- యూసుఫ్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో దాతల, గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్న మస్జిద్ కు ఎన్ని అడ్డంకులు ఏర్పడిన అల్లా దయవల్ల అడ్డంకులను ఛేదించుకొని మస్జిద్ నిర్మాణ పనులు పూర్తి చేసినందుకు ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ, మస్జిద్-ఎ- యూసఫ్ కు కబరస్థాన్ ప్రహరీ గోడ ఈద్గా షాదీఖానకు కృషి చేస్తానని ఎమ్మెల్యే ముస్లిం సోదరులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, బ్లాక్ అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్.కె ముస్తఫా,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల ఉపాధ్యక్షుడు మారబోయిన రాములు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వేములపల్లి వెంకటప్రసాదరావు,గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎస్కే కమలుద్దీన్, మాజీ సర్పంచ్ భూక్య నరసింహనాయక్, ముస్లిం పెద్దలు రహీంపాష, యూసుఫ్ పాష, కరీంపాష, ఇమామ్ సాబ్, అన్వర్, ఇమ్రాన్ ఖాన్, నాయకులు మండవ ప్రసాదరావు, వీరమనేని సాగర్ రావు, రాజా కోమురయ్య, అశోక్, వరదయ్య, శ్రీను, రాజు, ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్ మహాసభను విజయవంతం చేద్దాం తుడుం దెబ్బ మండల కమిటీ పిలుపు



కాసిపేట నవంబర్ 17 (వుదయం విలేకరి)ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఉమ్మడి ఆదిలాబాద్ (కుంరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆదిలాబాద్ ) జిల్లాల మహాసభ ఉట్నూర్ కేంద్రం లోని ఆదివాసి భవన్ లో ఈనెల 20 వ తేదీ బుధవారం రోజున ఉదయం 10 గంటలకు తుడుం దెబ్బ మహా సభ నిర్వహించడం జరుగుతుంది అని తుడుం దెబ్బ జిల్లా కమిటీల తో పాటు డివిజన్ కమిటీలు, మండల కమిటీలతో పాటు తుడుం దెబ్బ అనుబంధ సంఘాలు ఆదివాసీ విద్యార్థి ఆదివాసీ మహిళా ఆదివాసీ నిరుద్యోగ ఆదివాసీ రైతు ఆదివాసీ యువజన సంఘాలు హాజరై విజయవంతం చేయాలని కోరుతూ కాసిపేట మండల తుడుం దెబ్బ మండల అధ్యక్షులు సంద్ర భూమయ్య ప్రధాన కార్యదర్శి కర్సెంగ తిరుపతి ఉపాధ్యక్షులు సిడం శంకర్ పల్లె శ్రీను పిలుపునిచ్చారు అదేరోజు తుడుం దెబ్బ ఉమ్మడి( కొమురం భీం ఆసిఫాబాద్ , నిర్మల్, మంచిర్యాల, అదిలాబాద్) నాలుగు జిల్లాల నూతన కమిటీల ఎన్నిక జరుగుతుందని కాబట్టి ఆయా జిల్లాల జిల్లా కమిటీ డివిజన్ మండల కమిటీల తో పాటు ఆదివాసి ప్రజానికం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు

# మంత్రి పై అసత్యపు ఆరోపణలు చేశాడంటూ నారాయణరెడ్డి పై పోలీస్ స్టేషన్ లలో ఫిర్యాదు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి) రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తన సోదరుడు శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు పై అసత్యపు ఆరోపణలు చేస్తున్నాడంటూ మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్బర్ ఖాన్ తో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మంచినీళ్ళ దుర్గయ్య ఆదివారం మహాదేవపూర్ కాళేశ్వరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు శనివారం సోషల్ మీడియా యూట్యూబ్ చానల్లలో కాటారం మండలం ధన్వాడ గ్రామానికి నాయకుడు చల్ల నారాయరెడ్డి రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీదర్ బాబు పై శ్రీపాద ట్రస్టు చేర్మన్ మంత్రి సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు పై ఆధారం లేని అరోపణలు చేస్తూ పుట్ట మధును చంపుమన్నారని మమ్మల్ని ప్రోత్సహించారని దాడి చేయమన్నారని నిరాదారమైన అరోపణలు చేస్తు దుద్దిల కుటుంబానికి రాష్ట్రంలో దేశంలో పరువుకు భంగం కలిగేలా కుట్ర పన్ని శాంతి భద్రతలకు విగాతం కలిగేలా, రెచ్చగొట్టే విధంగా సోషల్ మీడియాలో,యూట్యూబ్ ఛానళ్లలో ఆరోపణలు చేసిన నారాయణరెడ్డి పై కేసు నమోదు చేయాలని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట రాజబాబు, వామన్ రావు, తిరుపతి రెడ్డి, కోట సమ్మయ్య, అశ్రర్ ఖురేసి, తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# తప్పుడు కూతలు కూస్తే ఉరుకునేది లేదు.



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి) సోషల్ మీడియాలో,యూట్యూబ్ ఛానళ్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,మంత్రి సోదరుడు శ్రీను బాబు పై ఆధారాలు లేకుండా పుట్ట మధుని చంపమన్నారు అని,నన్ను ప్రోత్సాహించారు అని ఆరోపణలను నీకు సరి కాదని ఖండిస్తూ నారాయణరెడ్డి ఖబర్దార్ అంటూ యూత్ కాంగ్రెస్ నాయకుడు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు డబ్బుల పెట్టలతో వెళ్లి కాళ్ళ వేళ్ళ పడి ఊసరవెల్లిగా పూటకో పార్టీ మారే నీవు శ్రీధర్ బాబు పై ఆరోపణ సరి కాదని పేద ప్రజల భూములను కబ్జా చేసి,గత ప్రభుత్వ తప్పుడు పాలనలో ధరణిలో ఖాళీ స్థలం కనిపిస్తే చాలు తప్పుడు పత్రాలతో కబ్జా చేసి బీనామిల పేర్ల పై చేసినటువంటి ఘనత నిది అని తెలిపారు.సోషల్ మీడియాలో నోటికో మాట పూటకో పార్టీ అనే చల్ల వ్యవహార శైలి అందరికి తెలిసిన విషయమేనని అన్నారు.మహనీయుని జాడలో నడిచే మంత్రి శ్రీధర్ బాబుపై ఆధారాలు లేకుండా తప్పుడు కూతలు కూస్తే ఉరుకునేది లేదు.మంథని నియోజకవర్గ ప్రజలు అందరూ గమనిస్తూనే ఉన్నారు అని చల్ల చేసిన ఆరోపణలు కు ప్రజలే త్వరలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.

# పది పరీక్షల ఫీజు 28 వరకు గడువు పొడిగింపు



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(వుదయం ప్రతినిధి) మార్చి-2025 లో జరిగే పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే రెగ్యులర్ సప్లమెంటరీ విద్యార్థులు ఎటువంటి ఆలస్య రుసుము లేకుండా ఈ నెల 28వ తేదీ లోగా పరీక్షల ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రూ.50 ఆలస్య రుసుముతో డిసెంబరు 10వ తేదీ వరకు, రూ. 200 ఆలస్య రుసుముతో డిసెంబర్ 19వ తేదీ వరకు, రూ.500 ఆలస్యరుసుముతో డిసెంబరు 30వ తేదీ వరకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పరీక్ష ఫీజు చెల్లించవలెనని వారు తెలిపారు. పరీక్షల ఫీజు రూ.125గా నిర్ణయించామన్నారు. ఒకేషనల్ విద్యార్థులు రెగ్యులర్ పరీక్ష ఫీజు తో పాటు 60 రూపాయలు అధనంగా కట్టాల్సి ఉంటుందని అన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు పట్టణాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలు, గ్రామీణ ప్రాంతాల్లో రూ.20 వేల లోపు ఉన్నట్లయితే తహసిల్దార్ గారు ఇచ్చిన ఆదాయ ధ్రువపత్రం సమర్పిస్తే పరీక్ష ఫీజు నుంచి మినహాయింపు ఉంటుందన్నారు.ప్రధానోపాధ్యాయులు సంబంధిత www.bse.telangana.gov.in వెబ్సైట్ను సందర్శించి 10వ తరగతి పాఠశాల కోడ్ ద్వారా లాగిన్ అయి ఆన్లైన్లో విద్యార్థుల వివరాలను నమోదు చేయగలరని అన్నారు.పది పరీక్షలకు జిల్లా వ్యాప్తంగా సుమారు 3526 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని తెలిపారు. తొలుత ప్రకటించిన గడువు ఈనెల 18వ తేదీతో ముగియనుంది అని పేర్కొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రూప్ 3 పరీక్షలు నిర్వహించుకోవాలి...

### మదనపు ఎస్పీ భీమ్ రావు







కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) జిల్లాలో ప్రశాంత వాతావరణంలో గ్రూప్-3 పరీక్ష నిర్వహించాలని పరీక్షా సరళని పరిశీలించి అక్కడ విధులలో ఉన్న అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేసిన అదనపు ఎస్పీ భీమ్ రావు ఏర్పాట్లు చేసిన రూట్లలో సీఐ స్థాయి అధికారి ఇన్చార్జి గా ఉంటూ ఎస్ఐ స్థాయి అధికారి ద్వారా నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించడం జరుగుతుందన్నారు పరీక్షా జవాబు పత్రాల తరలింపులో ప్రత్యేక పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేసి పకడ్బందీగా నిర్వహించనున్నట్లు తెలిపారు

## టాస్కా పోరాట ఫలితంగా వృద్ధుల సంరక్షణ పాలసి...

### సీనియర్ సిటీజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం వృద్ధుల సంరక్షణ పాలసీనీ రూపొందించడానికి నిర్ణయించినట్లు టాస్కా రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షుల హరి ఆశోక్ కుమార్ పేర్కొన్నారు ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ కార్యాలయంలో కేంద్రం వృద్ధుల సంరక్షణ పాలసీ సంక్షేమ చట్టానికి సవరణలు అనే అంశంపై సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తమ టాస్కా రాష్ట్ర అధ్యక్షులు పి నర్సింహారావు ఆధ్వర్యంలో 33 జిల్లాల టాస్కా సంఘాల సభ్యులు తల్లిదండ్రులు వృద్ధుల సంరక్షణ సంక్షేమ చట్టానికి కేంద్రం సవరణలు చేయాలని ప్రధాన మంత్రికి లక్షలాది పోస్టు కార్డులు పంపి ఉద్యమ కార్యాచరణ చేపట్టామన్నారు ఫలితంగా ఈ నెల 16 న కేంద్ర



సామాజిక న్యాయ సాధికారత మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమిత్ యాదవ్ వృద్ధుల సంరక్షణ పాలసీ ని రూపొందించదానికి కేంద్రం నిర్ణయం తీసుకుందని అలాగే వృద్ధుల సంరక్షణ చట్టానికి సవరణలు చేస్తామని వెల్లడించారన్నారు జిల్లాలో కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జగిత్యాల కోరుట్ల మెట్ పల్లి ఆర్డీవోలు మధుసూదన్ జీవాకర్ రెడ్డి శ్రీనివాస్ లు వృద్ధుల నిరాదరణ కేసులను సత్వరం పరిష్కరిస్తూ రాష్ట్రంలోనే నెంబర్ వన్ గా నిలిచారని వివరించారు ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు పి హన్మంత్ రెడ్డి కోశాధికారి వేల్మల ప్రకాష్ రావు సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్ ఎండి యాకూబ్ ఆశోక్ రావు సత్యనారాయణ ఇంద్రయ్య విజయ్ రతన్ జిల్లా డివిజన్ మండల గ్రామ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ...

### టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుచిత్ రావు





మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) మెట్పల్లి పట్టణంలో గల కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన 2 లక్షల 36 వేల 500 రూపాయల విలువగల 6 చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన టిపిసిసి డెలికేట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఈ కార్యక్రమంలో కల్వకుంట్ల సుజిత్ రావు తో పాటు మెట్పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర కార్యదర్శి బుుతు నారాయణ నియోజకవర్గ ఎన్ ఏస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ మొగిలి రాజేందర్ అమ్ముల పవన్ ఎండి మజీద్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

## రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వం ...

### గత ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించింది...

### కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు



మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో రైతు సంక్షేమాన్ని కోరేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతు సంక్షేమాన్ని విస్మరించిందని రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు ఆదివారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో సన్న రకాల వరి ధాన్యం పండించిన రైతులకు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ కచ్చితంగా ఇస్తామని తమ రాష్ట్ర మంత్రులు స్పష్టం చేశారని తెలిపారు కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల నుంచి వరి ధాన్యం సేకరించిన వారంలోపే డబ్బులు చెల్లిస్తామన్నారు సబ్ కమిటీ నివేదిక రాగానే రైతు భరోసా కూడా ఇస్తామని మంత్రులు స్పష్టం చేశారని పేర్కొన్నారు తమ ప్రభుత్వం రైతులకు చేస్తున్న లబ్ధి చూసి ఓర్వలేక మాజీ మంత్రులు హరీశ్ రావు కేటీఆర్ రైతులను రెచ్చగొడుతున్నారని రైతుల కష్టాలపై మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు గత ప్రభుత్వ హయాంలో రైతులకు ఉచితంగా ఎరువులు పంపిణీ చేస్తామని మాట తప్పారని దీనికి మాజీ సీఎం కేసీఆర్ మాజీ మంత్రులు కేటీఆర్ హరీష్ రావులు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు గత ప్రభుత్వ హయాంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం సక్రమంగా ఏర్పాటు చేయక రైతులను గోసపెట్టుకున్నారని గుర్తు చేశారు యాసంగిలో వర్షం కారణంగా ఎంతోమంది రైతుల ధాన్యం తడిచిపోతే కనీసం కొనుగోలు చేయకుండా రాక్షస ఆనందం పొందారని పేర్కొన్నారు ప్రస్తుతం తమ ప్రభుత్వం ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు రైతులకు అన్ని విధాలుగా లబ్ధి చేకూరుస్తామని తెలిపారు రైతులు పండించిన ప్రతి పంటను కొనుగోలు చేస్తామన్నారు బీఆర్ఎస్ నాయకుల రెచ్చగొట్టే మాటలు విని రైతులు ఆగం కావద్దని వారి మాటలను తిప్పి కొట్టాలని కోరారు ఇప్పటికైనా బీఆర్ఎస్ నాయకులు అనవసరంగా రైతులను ప్రజలను రెచ్చగొట్టే ప్రయత్నాలు మానుకొని అభివృద్ధి సంక్షేమానికి తమ ప్రభుత్వంతో సహకరించాలని హితవు పలికారు

## శివ భక్త మార్కండేయ దేవాలయం పునర్నిర్మాణం...



మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) క్రీస్తు శేషులు గుంటుక శంకర్ - శ్యామల ల చిన్న కుమారుడు గుంటుక సతీష్ - మంజుల దంపతులు శివభక్త మార్కండేయ దేవాలయ పునర్నిర్మాణంలో గణపతి ఆలయ స్టోన్ కోసం 2 లక్షల 2 వేల 500 వందల రూపాయలు (2,02,500/-) విరాళంగా ఇచ్చి మహారాజ పోషకులుగా సభ్యత్వం తీసుకోవడం జరిగింది వీరికి వీరి కుటుంబ సభ్యులకు శ్రీశివ భక్త మార్కండేయ మహర్షి వినాయకుడి సుబ్రహ్మణ్యేశ్వరుని అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు ఈకార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు ధ్యావనపల్లి రాజారాం ఉపాధ్యక్షులు సంకు ఆనంద్ అన్నం నాగరాజ్ కోశాధికారి బేతు భాస్కర్ ప్రచార కార్యదర్శి మాసపత్రి భూపతి కార్యవర్గ సభ్యులు గురుడు హన్మండ్లు దేవాలయ కమిటీ సభ్యులు వడ్డేపల్లి చిన్న చిన్నయ్య జిందం సాయి ఆడెపు రమణ పిన్నంశెట్టి గంగాధర్ గుంటుక ప్రసాద్ గుంటుక శ్యామ్ తదితరులు పాల్గొన్నారు

## జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన మాస్టర్ కళాశాల విద్యార్థిని...

### రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్..






కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) రాష్ట్ర జూనియర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోడ నందిని నేడు సంగారెడ్డి జిల్లాలో జరిగిన అండర్ 19 తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలలో గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ ఆకుల రాజేష్ తెలిపారు జాతీయ స్థాయికి ఎంపిక కావడానికి తైక్వాండో నేషనల్ కోచ్ అయిన నావనంది రమేష్ కృషి ఎంతో ఉంటుందని కళాశాల చైర్మన్ తెలిపారు విద్యార్థిని కళాశాల ఉపన్యాసాక బృందం అభినందించారు

## గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి సర్వే ఆధారంగా ప్రణాళికలు...

### ప్రవాసి మిత్ర లేబర్....

మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేకరి) యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ మాట్లాడుతూ గాంధీ భవన్ లో గురువారం జరిగిన ఒక కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క టీపీసీసీ అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేపై దుష్ప్రచారాన్ని నమ్మవద్దని రాజా గౌడ్ గుర్తు చేశారు సామాజిక ఆర్థిక ఉపాధి రాజకీయ కుల వివరాల సేకరణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి సర్వేలో గల్ఫ్ వలస కార్మికుల కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొనాలని గల్ఫ్ సంఖ్యా బలం నిరూపణకు సర్వే ఒక అవకాశం గల్ఫ్ కుటుంబాలు నిర్భయంగా వివరాలు వెల్లడించాలని ప్రవాసి మిత్ర లేబర్ యూనియన్ యూఏఈ దుబాయ్ అధ్యక్షులు బత్తిని రాజా గౌడ్ అన్నారు గల్ఫ్ దేశాలకు వెళ్లారని చెబితే రేషన్ కార్డు తీసేస్తారని రైతు బంధు కట్ చేస్తారని ఇతర సంక్షేమ పథకాలు వర్తించవు అనే





తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని అన్నారు ఇటీవల ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం గల్ఫ్ మృతులకు 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల సమస్యలు విన్నవించుకోవడానికి ప్రవాసీ ప్రజావాణి కార్యక్రమం ఏర్పాటు జరిగిందన్నారు భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఈ సర్వేలో సేకరించిన సమాచారం ఎంతో కీలకం అవుతుందని సర్వే ద్వారా గల్ఫ్ కార్మికుల సంఖ్యా బలం తెలితే మణ సంక్షేమానికి సురక్షిత వలసలకు సరైన ప్రణాళికలు వేయడానికి ప్రభుత్వానికి అవకాశం ఉంటుందని రాజా గౌడ్ అన్నారు విదేశాల్లో నివసిస్తున్న వారి వయస్సు విద్యార్హత వృత్తి ఉద్యోగం లాంటి వివరాలతో పాటు గ్రామం మండలం జిల్లాల వారీగా డేటా లభ్యమవుతుంది వాపస్ వచ్చినవారు గ్రామాలలో స్థిరపడటానికి పునరావాసం పునరేకీకరణ పథకాల రూపకల్పనకు ఈ సమాచారం ఎంతో కీలకంమని రాజా గౌడ్ అన్నారు

## రోడ్డు ప్రమాద బాధితున్ని పరామర్శించిన జువ్వాడి కృష్ణారావు



మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలం మెట్ల చిట్టాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు సుంకెట ఆనంద్ కుమారుడు ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై వెన్నెముకకు చికిత్స చేయించుకోగా ఆదివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు మెట్ల చిట్టాపూర్ గ్రామంలోని ఆనంద్ నివాసంలో ఆయన కుమారుడిని పరామర్శించారు తగిన జాగ్రత్తలు తీసుకొని త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు ఈ పరామర్శలో జువ్వాడి కృష్ణారావు తోపాటు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జెట్టి లింగం కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ మాజీ మండల పరిషత్ సభ్యులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

## ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కూన గోవర్ధన్ సన్మానం...





మెట్ పల్లి నవంబర్ 17 (వుదయం విలేఖరి) మెట్ పల్లి పట్టణ టీపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు నూతనంగా నియమితులైన మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ ను సన్మానించిన మెట్ పల్లి ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు ఈకార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ సభ్యులు మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబొద్దీన్ పాషా టీపీసీసీ ఫిషర్మాన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ నియోజకవర్గ ఎన్ ఎస్ యు ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ గద్దల భరత్ రాజ్ ముద్దం ప్రశాంత్ అమ్ముల పవన్ సమీర్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు

## పోలీసుల సేవలతో పరీక్షార్థులు హ్యాపీ...


### గ్రూప్ -3 పరీక్షలకు జగిత్యాల పోలీసుల ప్రత్యేక సర్వీస్...


### హెల్ప్ డెస్క్ ల ఏర్పాటు...

### ఉచిత వాహన సౌకర్యాలు..

కోరుట్ల నవంబర్ 17(వుదయం ప్రతినిధి) ఒక్క నిమిషం ఆలస్యంతో ఎందరో నిరుద్యోగులు ఉద్యోగార్హత పరీక్ష రాయలేక కన్నీళ్ల పాలైన సంఘటనలతో స్పందించిన జగిత్యాల జిల్లా సుపరెండెంట్ అశోక్ కుమార్ గ్రూప్ 3 పరీక్షార్థుల కోసం చేసిన సేవలతో నిరుద్యోగులు హ్యాపీకి గురైన యదార్థమిది గత ప్రభుత్వం ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ గ్రూప్ పరీక్షల సమయాల్లో ఎందరో నిరుద్యోగులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోలేక అర్హత పరీక్ష రాయలేక పోయారన్నది అందరికి తెలిసిందే ఈ ఆదివారం సోమవారాల్లో జరిగే గ్రూప్ 3 పరీక్ష రాయడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే నిరుద్యోగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు జగిత్యాలకు కరీంనగర్ నుండి ఆ రూట్లో వచ్చే పరీక్షార్థుల కోసం టిఆర్ నగర్ కెనాల్ వద్ద పోలీస్ హెల్ప్ డెస్క్ ను ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాలకు రాసేవారిని తీసుకెళ్లేందుకు ద్విచక్ర వాహనాలతో పోలీసులను సిద్ధం చేసిన ఎస్పీ సారద్యంలోని డిఎస్పీ సీఐ ల బృందం అక్కడే ఉచిత ఆటో సౌకర్యం కల్పించి అక్కడి నుంచే పరీక్షాకేంద్రానికి పంపించే ఏర్పాట్లు చేశారు అలాగే కొత్త బస్టాండ్ జగిత్యాల పాత బస్టాండ్ ప్రాంతంలోనూ మరో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి వచ్చిన వారిని వచ్చినట్లే







పరీక్ష కేంద్రాలకు సేఫ్ గా సకాలంలో చేర్చే ఏర్పాట్లు చేశారు అలాగే రోడ్ల మీద మొబైల్ పోలీస్ సిబ్బంది తో సెంటర్ల కోసం వెతికే వారికి దారి చూపే ఏర్పాట్లు జరిగాయి ఇలా సకాలంలో పరీక్షార్థులను తమ వంతు సేవలతో పరీక్షా కేంద్రాలకు దారి చూపడంతో ప్రశాంతంగా పరీక్షలను రాసి పోలీసుల సేవలతో హ్యాపీ గా ఫీలైనట్లు పలువురు పరిక్ష కు హాజరైన వారే అంటుండడం విశేషం

## పోలీస్ శాఖ సహాయ కేంద్రాలు...

కోరుట్ల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ బస్టాండ్ నంది చౌరస్తా వద్ద గ్రూప్ 3 పోటీ పరీక్ష రాస్తున్నటువంటి అభ్యర్థుల సౌకర్యం కోసం కోరుట్ల పోలీస్ శాఖ వారు హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు పరీక్ష కేంద్రాలకు వెళ్లే దారి పరీక్ష కేంద్రాల అడ్రెస్ లను తెలిపి సూచించిన సమయంలో అభ్యర్థులు కేంద్రాలకు చేరుకునే విషయంలో సూచనల కేంద్రంగా ఈ హెల్ప్ డెస్క్ ఉపయోగపడుతుందని తెలిపారు పోలీస్ శాఖ పట్టణంలోని కొన్ని పాఠశాలలకు చెందిన ఎన్ సీ సీ కాడేట్స్ ను ఈ హెల్ప్ డెస్క్ లో బాగస్వామ్యులను చేశారు పోలీసు వారి సహాయ కేంద్రాలను పోటీ పరీక్షలకు వచ్చిన అభ్యర్థులు వినియోంచుకున్నారు



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

లక్షెట్టిపేట, నవంబర్ 17:( వుదయం ప్రతినిధి): పట్టణంలోని పలు ప్రాంతాల్లో నేడు పలు మరమ్మత్తుల వలన విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏ ఈ గణేష్ ఆదివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుండి 12 గంటల వరకు 11 కెవి విద్యుత్తు లైన్లో చెట్ల కొమ్మల తొలగింపు, ఇతర మరమ్మత్తుల కొరకు ఉత్కార్ ఏరియాలలో పనులు జరుగుతాయన్నారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని ఆయన కోరారు.

# బహిరంగ సభను విజయవంతం చేయాలి

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్



పెద్దవంగర, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):ఈ నెల 19న హన్మకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మహిళా సదస్సు బహిరంగ సభకు ముఖ్య అతిథిగా రేవంత్ రెడ్డి వస్తున్నారని, సీఎం సభను విజయవంతం చేయాలని, భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, అభిమానులను సభకు తరలించేందుకు పార్టీ నాయకులు బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనపురం శ్రీనివాస్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఓరిగంటి సతీష్, దేవస్థానం డైరెక్టర్ పన్నీరు వేణు, గ్రామ పార్టీ అధ్యక్షుడు గద్దల ఉప్పలయ్య, శేఖర్, రమేష్, దేవా, దేవేందర్, మోరియా తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలి

## తొర్రూరు ఆర్డీవో గణేష్



పెద్దవంగర, నవంబర్ 17 (వుదయం ప్రతినిధి):కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తొర్రూరు ఆర్డీవో గణేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని పీఏసీఎస్, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ వీరగంటి మహేందర్, మండల వ్యవసాయాధికారి గుగులోత్ స్వామి తో కలిసి సందర్శించారు.

రైతులతో మాట్లాడి, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దళారులకు తక్కువ ధరకు విక్రయించి రైతులు మోసపోవద్దని అన్నారు. ప్రతీ రైతు ధాన్యం తీసుకొచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. కేంద్రాల్లో ధాన్యం కాంటా వేయడంలో సిబ్బంది జాప్యం చేయొద్దన్నారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. కొనుగోళ్లు సైతం వేగవంతం చేయాలని, కాంటా వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని చెప్పారు. అందుకు తగిన విధంగా వాహనాలు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ భూక్యా లష్కర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం



మెదక్, ( 2024 నవంబర్ 17 వుదయం ప్రతినిధి : రామాయంపేట మండలం క్యాత్రియాల గ్రామపంచాయతీ పరిధిలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుంది. క్యాత్రియాల లోని 33/11 కె.వి సబ్స్టేషన్ లో ఉదయం 11:15 నిమిషాల నుండి మధ్యాహ్నం 02:15 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల ఏ ఈ పెంట్యా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల కారణంగా విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# ఎస్ జె డబ్ల్యూ హెచ్ ఆర్ సి మహబూబాబాద్ జిల్లా చైర్మన్గా గుగులోతు రవీంద్ర నాయక్



మహబూబాబాద్ జిల్లా చిన్న గూడూరు/(వుదయం ప్రతినిధి) సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కౌన్సిల్ నేషనల్ చైర్మన్ డాక్టర్ కొప్పుల విజయ్ కుమార్ వరల్డ్ రికార్డు హోల్డర్ ఆదేశాల మేరకు ఆదివారం మహబూబాబాద్ జిల్లా సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్గా గూగులోత్ రవీంద్రా నాయక్ నియమించారు ఈ కార్యక్రమంలో సౌత్ ఇండియా వైస్ చైర్మన్ డాక్టర్ జూపల్లి తిరుమలరావు మరియు ఉభయ రాష్ట్రాల రీజినల్ చైర్మన్ గాజుల వేణు కుమార్ మరియు తెలంగాణ స్టేట్ వైస్ చైర్మన్ డాక్టర్ కస్తూరి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు

# సిపిఎం మీడియా సమావేశం




మహబూబాబాద్ జిల్లా డోర్నకల్/ (వుదయం ప్రతినిధి) డోర్నకల్ సిపిఎం పార్టీ జిల్లా 3వ మహాసభలు సందర్భంగా మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ అజరయ్య పంక్షన్ హాల్ వేదికలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిపిఎం పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు నాగయ్య, మాట్లాడుతూ .. మహబూబాబాద్ ప్రజల చిరకాల కోరిక బయ్యారం ఉక్కు పరిశ్రమను ఇంతవరకు పాలకులు నిర్మించకపోవడం సిగ్గుచేటని తెలిపారు.. గత పాలకుల నిర్లక్ష్యంతో డోర్నకల్ నియోజకవర్గ ఏమాత్రం అభివృద్ధి చెందలేదని తెలిపారు.. మహబూబాబాద్ జిల్లా ప్రజలు ఓటుతో ఎన్నుకోబడిన మాజీ మంత్రి డీఎస్ రెడ్యానాయక్, సత్యవతి రాథోడ్, మాజీ పార్లమెంటు సభ్యురాలు కవిత,పదవులు అనుభవించి వారి సొంత స్వలాభం కోసం పనిచేశారు తప్ప అభివృద్ధి చేయలేదని పేర్కొన్నారు.. గత పాలకులు చేసిన తప్పును కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని.. ఎన్నికల్లో సాధ్యం కానీ హామీలు ప్రజలకు ఇచ్చి అధికారులకు వచ్చిన రేవంత్ రెడ్డి సర్కార్ పై మండిపడ్డారు.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై కమ్యూనిస్టులు పోరాటాలకు సిద్ధమవుతామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో బొమ్మన అశోక్, ఉప్పరపల్లి శ్రీనివాస్, శెట్టి వెంకన్న, దాసరి మల్లేష్ ,నవాబ్, జక్కుల వెంకటేశ్వర్లు, వీరస్వామి , వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు

# గ్రూప్ 3 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, నవంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : వరంగల్ నగరంలో జరుగుతున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం పరిశీలించారు. వరంగల్ నగరంలోని వాగ్దేవి కళాశాల, తాళ్ల పద్మావతి కళాశాల, సిల్వర్ క్రౌన్ ఉన్నత పాఠశాలలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్ష కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు.పరీక్ష నిర్వహణ గదులను, వైద్య ఇతర సౌకర్యాలను కలెక్టర్ తనిఖీ చేశారు. పరీక్ష సమయంలో ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే పరీక్ష కేంద్రాలకు అనుమతించాలన్నారు. ఆదేవిధంగా టీటీడీ కళ్యాణ మంటపం పక్కన గల అదనపు కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను పరిశీలించి పరీక్ష కేంద్రాలకు తరలించే ప్రక్రియను సిబ్బందిని వివరాలను అడిగి తెలుసుకున్నారు.వరంగల్ జిల్లావ్యాప్తంగా ఆదివారం జరిగినగ్రూప్ త్రీ పరీక్ష మొదటి పేపర్ కు ఉదయం 10,913 అభ్యర్థులకు గాను 5,513 మంది హాజరైనారని,మధ్యాహ్నం గ్రూప్ 3 రెండవ పరీక్షకు 10,913 మంది అభ్యర్థులకు గాను 5489 మంది అభ్యర్థులు హాజరు, గైరుహాజరైనారు.కలెక్టర్ వెంట ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, పరీక్షల రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమోహన్, రీజినల్ కోఆర్డినేటర్, సహాయ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ సురేష్ బాబు, జిల్లా బయోమెట్రిక్ ఆఫీసర్ డాక్టర్ శ్యామ్ తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీ కుటుంబ ని పరామర్శించిన సీఎం..



(వుదయంప్రతినిది)కామారెడ్డి మద్నూర్ మహారాష్ట్రలోని నాందేడ్ ఎంపీ వసంతరావు చవాన్ గారు కొన్ని నెలల క్రితం మరణించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఏనుమల రేవంత్ రెడ్డి ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారితో కలిసి వారి నివాసనికి వెళ్లి కుటుంబ సభ్యులనుపరామర్శించారు..

# ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులే.!

**- సమాజ స్థితిగతులను మార్చేది మార్క్సిజమే**

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్ళపల్లి శ్రీనివాసరావు**

**హనుమకొండలో సిపిఐ నిరంతర రాజకీయ పాఠశాల ప్రారంభం**




హనుమకొండ, నవంబర్ 17(వుదయం జిల్లా ప్రతినిధి) : ప్రజా సమస్యలపై నిత్యం పోరాడేది కమ్యూనిస్టులేనని, సమ సమాజ నిర్మాణానికి మార్క్సిజమే దిక్సూచని, సిపిఐ ది నూరేళ్ళ చరిత్ర కలిగిన పార్టీ అని రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరంతర రాజకీయ పాఠశాలను సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షతన జరిగిన రాజకీయ పాఠశాల సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలు నిర్మించి ప్రజల మధ్య ఉండి ప్రజలను చైతన్యం చేస్తూ ప్రశ్నించే గొంతుకగా ఉన్న సిపిఐ శత సంవత్సరాలు కలిగిందని, శతాబ్ద కాలంగా ఎన్నో పార్టీలు వారి స్వార్థ ప్రయోజనాల కోసం ప్రారంభించి కనుమరుగయ్యాయని అన్నారు. 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించిన సిపిఐ భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో సిపిఐ కార్యకర్తలు, నాయకులపై అనేక కుట్రకేసులు బనాయించినా కూడా, జైల్లో పెట్టి చిత్రహింసలు పెట్టినా కూడా స్వాతంత్రం సిద్ధించే వరకు ప్రజలను చైతన్యం చేస్తూ విశ్రమించని పోరాటం చేసిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదన్నారు. అంతరాలు లేని సమాజ అభివృద్ధికి మార్క్సిజమే ప్రత్యామ్నాయమని, ఈ పెట్టుబడి దారి సమాజంలో అంతరాలు లేకుండా పేదవాడు, ధనికుడు తేడా లేకుండా అందరూ సమానంగా బతకాలని, సమ సమాజ స్థాపన కోసం మార్క్సిజం చూపినా సైద్ధాంతిక సిద్ధాంతంతో నిరంతరం ప్రజలను చైతన్యం చేస్తూ ప్రజా ఉద్యమాలలో కీలక పాత్ర పోషిస్తూ అనేక సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు గావించాలని పిలుపునిచ్చారు. పాలక ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం మరిచి కార్పొరేట్ పెట్టుబడిదారి వ్యవస్థకు అనుకూలంగా దేశంలో ఉన్న ప్రజలు సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ లక్షలాది కోట్ల రూపాయలను వారికి రాయితీల పేరు మీద కట్టబెడుతున్నాయని మండిపడ్డారు.ఈ సందర్భంగా కమ్యూనిస్టులు ఏమి తెలుసుకోవాలి అనే అంశంపై రిటైర్డ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ మార్క శంకర్ నారాయణ బోధిస్తూ కమ్యూనిస్టులు దేశంలో నెలకొని ఉన్న ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేస్తూనే మరోవైపు మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాటాలు చేయాలని అన్నారు. ఈ రాజకీయ పాఠశాల కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, ఎన్ ఎ స్టాలిన్, జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్, నాయకులు కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, నేదునూరి రాజమౌళి, బత్తిని సదానందం, వేల్పుల సారంగపాణి, మంచాల రమాదేవి, శంకర్ నాయక్, కొట్టేపాక రవి, కే. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## .. ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు



లక్షెట్టిపేట నవంబర్ 17:( వుదయం ప్రతినిధి):మంచిర్యాల నియోజకవర్గంలోని రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం అని రైతులను దోచుకున్న వారిని విడిచి పెట్టేది లేదని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. ఆదివారం లక్షెట్టిపేట ఆర్అండ్ బి విశ్రాంతిభవన ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు పండించిన పంటను దళారులకు వ్యాపారస్తులకు అమ్ముకొని మోసపోవద్దని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు అమ్ముకొని బోనస్ తీసుకోవాలని ఆయన రైతులకు సూచించారు. దళాలకు వ్యాపారస్తులకు వరి ధాన్యం అమ్మిన రైతులకు బోనస్ ఇవ్వబోమని అన్నారు. రైతులు పండించిన ప్రతి గింజ చివరివరకు కొనుగోలు చేసి వారం రోజుల్లో రైతులకు బ్యాంకులలో డబ్బులు జమ చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చే 500 రూపాయల బోనస్ కూడా 15 రోజుల్లో రైతులకు చెల్లిస్తామని ఆయన అన్నారు. రైతు వేసే వరి ప్రతి గుంట నీరందించే బాధ్యత తనదని ఆయన అన్నారు. గత నాలుగు ఐదు సంవత్సరాల క్రితం కొనుగోలు కేంద్రాలలో మిల్లర్లు తరుగు పేరుతో దోచుకున్నారని ఆయన తెలిపారు. బిఆర్ఎస్, బిజెపి పార్టీలు గతంలో తరుగు పేరుతో దోచుకున్నది వారికి తెలియలేదా అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత కొనుగోలు కేంద్రాలలోఇప్పుడు ఒక్క గింజ కూడా తరూగు తీయడం లేదని ఆయన తెలిపారు. తప్పనిసరి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటుందని అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరిఫ్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చల్లా నాగభూషణం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పింగళి రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్, దండేపల్లి మాజీ జెడ్పిటిసి త్రిమూర్తి, దండేవల్లి మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, నాయకులు పూర్ణచంద్రరావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# నాందేడ్ లో సీఎం రేవంత్ కు ఘన స్వాగతం పలికిన జుక్కల్ ఎమ్మెల్యే.



(వుదయంప్రతినిది).కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం మహారాష్ట్రలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం నాందేడ్ విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ని నాందేడ్ విమానాశ్రయంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు మరియు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు శ్రీ షబ్బీర్ అలీ, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీ సురేష్ షేట్కార్, ఘన స్వాగతం పలుకుతూ శాలువాలతో సన్మానించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి రాష్ట్ర మంత్రులు జుక్కల్ ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు..

# వరి బోనస్ అమలుపై రైతన్నల హర్షం..

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండలంలోని హస్గుల్ గ్రామంలో ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు పండించిన వరి ధాన్యం పై ఒక క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ ఇస్తామని అన్నమాట నిలబెట్టుకున్నందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ గోసం నారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఇప్పటికే రెండు లక్షల రుణమాఫీ, చేసిందని అలాగే రైతు భరోసా పథకం అమలుపై పూర్తిస్థాయి కసరత్తు కూడా చేస్తుందని ఆయన అన్నారు. వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి నారాయణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహమ్మద్ గోరి, మునీర్, నాగనాథ్ అప్ప, నయీమ్ పటేల్, పెద్ద గంగారం,డాక్టర్ రాములు, బస్వంత్ అప్ప, పంచాయత్ కరోబరి వెంకటేశ్వర్లు తదితరులు రైతులు ఉన్నారు..

# సోయా కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన సోసైటీ ఛైర్మన్..



(వుదయంప్రతినిది) కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మార్కెట్ యార్డ్లో కొనసాగుతున్న సొయా, వరి కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం సొసైటీ ఛైర్మన్ నాల్చర్ బాలాజీ పరిశీలించారు. సొయా, ధాన్యం నాణ్యత ప్రమాణాలు కలిగిన, తేమ శాతం కల్గిన వాటిని మాత్రమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఇందులో డైరెక్టర్ సంజు, సిబ్బంది, రైతులు ఉన్నారు...

# మద్నూర్ లో వైభవంగా కార్తీకమాసం ప్రభాత్ పెరి ముగింపు ఉత్సవం .



(వుదయంప్రతినిది). కామారెడ్డి జిల్లా మద్నూర్ మండల కేంద్రంలో ఆదివారం కార్తీకమాసం ప్రభాత్ ఫేరి ముగింపు ఉత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ వ్రతం చేపట్టారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. కాగా కార్తీకమాసంలో 31 రోజులు తెల్లవారుఝామున బాలాజీ మందిరం నుంచి గ్రామంలోని వీధుల గుండా భజనలతో ప్రదక్షిణ చేస్తూ గ్రామ దేవాలయాలలో హారతీ మహోత్సవం చేపట్టారు. ఇక్కడి ప్రాంతంలో ఎక్కడ లేని విధంగా దశాబ్దాలుగా మద్నూర్ లో ప్రభాత్ ఫేరి కొనసాగుతుందని భక్తులు తెలిపారు. రాజస్థానీ సమాజ్ వారు, జంగం పండితులు ఆచారం ప్రకారం ప్రభాత్ ఫేరి కొనసాగుతుందని వివరించారు...

## భరతనాట్యం లో ప్రతిభ కనబరిచిన వావిలాల.సోనాక్షి



ధర్మపురి నవంబర్17(వుదయం విలేకరి) మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన వావిలాల జగదీష్ హరిణి ల కుమార్తె చిరంజీవి సోనాక్షి ఇటీవలే తమిళనాడు రాష్ట్రం కంచిపురం ఏకాంబరేశ్వర ఆలయంలో నిర్వహించిన భరతనాట్యం ప్రదర్శనలో ప్రతిభ కనబరిచి నాట్య దేవత అవార్డును అందుకుంది. చిరంజీవి సోనాక్షి గత 4 సంవత్సరాలుగా హైదరాబాదులోని దిల్సుకు నగర్ పి%ఌ% టి కాలనీలో గురూజీ సంతోష్ గుప్తా దగ్గర భరతనాట్యం నేర్చుకోవడం జరిగింది. వావిలాల సోనాక్షి చిన్నతనంలో ఈ అవార్డు అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందలు తెలిపారు.

# నడికూడ మండల ఎమ్మార్పిఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం.

### ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఏకు శంకర్ మాదిగ.



పరకాల నవంబర్ 17 (వుదయం ప్రతినిధి): నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశం లో భాగంగా నడికుడ గ్రామ శాఖ అధ్యక్షుడు దుప్పటి శ్రీకాంత్ మాదిగ అధ్యక్షత వహించగా ఏకు శంకర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ముఖ్యఅతిథిగా విచ్చేసి మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాష్ట్ర వ్యాప్తంగా నూతన మండల కమిటీల మరియు గ్రామ కమిటీల నిర్మాణంలో భాగంగా నడికుడ మండలంలోని ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్త సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మాదిగలను నమ్మించి మోసం చేసిందని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై మాదిగలు తిరుగుబాటుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. డీఎస్సీలో మాదిగలకు అన్యాయం జరిగిందని గ్రూప్ వన్ గ్రూప్ టు గ్రూప్ ఫోర్త్ నియామకాలు చేయకముందే వర్గీకరణకు ఆర్డినెన్స్ ద్వారా బిల్లు ప్రవేశపెట్టి తర్వాత నియామకాలు చేపట్టి మాదిగలకు నిండు అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలువుకోవాలని లేనివక్షంలో మాదిగలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై తిరుగుబాటు చేస్తారని తెలిపారు. నడికుడ మండల ఎమ్మార్పీఎస్ కమిటీని ఈనెల 20వ తేదీ 10 గంటలకు నడికుడ మండల కేంద్రంలో నిర్మాణం చేయనున్నారు. కావున నడికుడ మండల ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల మరియు మాదిగ రక్త బంధువులు పాల్గొని ఎమ్మార్పీఎస్ నడికుడ మండల కమిటీ నిర్మాణం కోసం సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల గ్రామ కమిటీల నాయకులు దుప్పటి లడ్డు రామంచ నరేష్ దండు సిద్దు రాము రాజేష్ దుప్పటి దుప్పటి క్రిస్టఫర్ దుప్పటి రాజన్న రాకేష్ రాజ్ కుమార్ మరియు వివిధ గ్రామాల మాదిగ కుల పెద్దలు పాల్గొన్నారు.

## మేయర్ ను కలిసిన నూతన కమిటీ సభ్యులు...



కుత్బుల్లాపూర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి ), నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని, 12వ డివిజన్ ఇందిరమ్మ కాలనీ ఫేస్ 3 నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేయర్ దంపతులు నూతన కమిటీ సభ్యులను శాలువాలతో సత్కరించి శు భాకాంక్షలు తెలుపుతూ కాలనీ అభివృద్ధి కొరకు కృషి చేయాలని వారి సమస్యల పరిష్కారానికి తాము ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, ప్రెసిడెంట్ సి. హెచ్. మహేష్, వైస్ ప్రెసిడెంట్ జి. కృష్ణ, జనరల్ సెక్రటరీ కె. మల్లేశం, జాయింట్ సెక్రటరీ పి. కవిత, ఆర్గనైజింగ్ సెక్రటరీ జె. బాలయ్య, ట్రెజరర్ కె. లలిత, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ బి అర్ ను కలిసిన గ్రంధాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి...



కుత్బుల్లాపూర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి ),మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వారిని ఘనంగా సన్మానించి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియచేస్తూ జిల్లా గ్రంధాలయ సంస్థను పటిష్టపరుస్తూ గ్రంధాలయాల అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు.

## కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షుడుగా సైదాపురం సురేష్





యాదాద్రి భువనగిరి / ఆలేరు : నవంబర్ వుదయం ప్రతినిధి : ఆలేరు మండలం శర్బనపురం గ్రామానికి చెందిన సైదపురం సురేష్ ను కాంగ్రెస్ సేవాదళ్ మండల అధ్యక్షునిగా నియమిస్తూ, నియామక పత్రాన్ని అందజేసిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య. ఈ సందర్భంగా సైదాపురం సురేష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషిచేస్తానని, తనపై నమ్మకంతో సేవాదళ్ మండలాధ్యక్షుడుగా నియమించిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, సుబ్బారి శ్రీనివాస్ లకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జాయింట్ సెక్రటరీ సుబ్బరి శ్రీనివాస్ మరియు కాంగ్రెస్ నాయకులు జల్తారు రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# డలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి...

### : ఎమ్మెల్సీ శంభిపూర్ రాజు






కుత్బుల్లాపూర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బౌరంపేట్ లోని బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ వారు నిర్వహించిన ఫిన్ స్విమ్మింగ్ స్టేట్ ఫెరేషన్ కప్ 2024 చాంపియన్ షిప్ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్విమ్మింగ్ పోటీ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. సాధన, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపు ఓటములను పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిన్ స్విమ్మింగ్ జనరల్ సెక్రటరీ దినేష్ రాజారియా, బ్లూ వేవ్స్ స్విమ్ అకాడమీ డైరెక్టర్ విజయ్, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, బౌరంపేట్ సీనియర్ నాయకులు నాచారం మురళి యాదవ్, విషువర్ధన్ రెడ్డి, ఎన్ఎంసి కార్పొరేటర్ బాలాజీ నాయక్, కో ఆప్షన్ అభిషేక్ రెడ్డి, సురేందర్ రెడ్డి, బౌరంపేట పీఏసీఎస్ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి, 125 డివిజన్ బిఅర్ఎస్ అధ్యక్షులు విజయ్ రామ్ రెడ్డి నిర్వాహకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అడవిలో మట్టి మాణిక్యాలు

### క్రీడా పోటీల్లో సత్తా చాటిన అడవి బిడ్డలు మంథని గురుకుల విద్యార్థుల ప్రతిభ అమోఘం

పెద్దపల్లి జిల్లా: నవంబర్ 17 (వుదయం) ప్రతినిధివజ్రాలు, బంగారం ఎక్కడో అడవుల్లో గుట్టలో దొరికినట్టు మంథని సాంఘిక సంక్షేమ గురుకుల బాలురు విద్యార్థులు అడవి బిడ్డలు మట్టిలో మాణిక్యాలుగా తయారు అయ్యారు. పట్టణ ప్రాంతాల్లో సరైన విద్య, ఆట పాటలు ఉంటాయని భావించడం భ్రమ అవుతుందేమో..? వీరిని చూస్తేనే తెలుస్తుంది. మంథని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురు విద్యార్థులు, ఇటీవల జరిగిన టెన్త్ జోనల్ స్పోర్ట్స్ మీట్ కాళేశ్వరం జోన్ 1 సాంఘిక సంక్షేమ గురుకుల జాకారంలో అద్భుతమైన క్రీడా ప్రతిభను ప్రదర్శించి అనేక బహుమతులను సాధించారు. ఈ విజయానికి ఆ పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్, పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధను చూపించి, పి, డి, పి, ఈ, టి లతో ఉదయం, సాయంత్రం ప్రత్యేక శిక్షణను అందించారు. విద్యార్థుల ప్రతిభకు అధికారులు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

**వివరాల్లోకి వెళ్ళితే**

కాళేశ్వరం జోనల్ మీట్ ములుగు జిల్లా జాకారంలో నిర్వహించగా, మంథని సాంఘిక సంక్షేమ గురుకుల/పాఠశాల కళాశాల (బాలురు) విద్యార్థులు సత్తా చాటుకొని ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. పథకాలను సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ సరిత, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ రమేష్, పి డి రమేష్, పి ఈ టి పుష్పలతలు అభినందించారు. ఈ నెల 11 నుండి 14 వరకు నిర్వహించిన జోనల్ పోటీల్లో మంథని విద్యార్థులు 20 పతకాలతో పాటు అండర్ 19 ఓవరాల్ ఛాంపియన్‌షిప్ ట్రోఫీని కైవసం చేసుకున్నారు. అండర్-14 విభాగంలో ఖో ఖో ప్రథమ బహుమతి, చదరంగం విభాగంలో మొదటి బహుమతి, 100 మీటర్ విభాగంలో సిల్వర్ మెడల్, అండర్ 17 కబడ్డీ క్రీడలో ద్వితీయ, ఖో ఖో విభాగంలో ద్వితీయ, బాల్ బ్యాడ్మింటన్ విభాగంలో ద్వితీయ, టెన్ని కాయిట్ విభాగంలో ద్వితీయ బహుమతి సాధించారు. అండర్ 19 విభాగంలో పథకాలు సాధించిన విద్యార్థులు ప్రథమ బహుమతి, సిల్వర్ మెడల్స్, గోల్డ్ మెడల్స్ సాధించారు. పాఠశాల శిక్షణతో విజయంప్రిన్సిపాల్ శ్రీనాథ్ మాట్లాడుతూ, ఈ విజయానికి ప్రత్యేక శిక్షణ, ప్రత్యేక డైట్ దోహదపడిందని, విద్యతో పాటు క్రీడలకు సముచిత స్థానం ఇవ్వడం విద్యార్థుల శారీరక, మానసిక ఎదుగుదలలో కీలకమైనదని తెలిపారు. విజయం సాధించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని మరెంతో మంది క్రీడాకారులు తయారవ్వాలని తెలిపారు.

# 25 సంవత్సరాలనుండి పోరాడుతున్నాం మాకు న్యాయం చేయండి...

### : విజయదుర్గ నగర్ ప్లాట్స్ ఓనర్ వెల్ఫేర్ అసోసియేషన్








కుత్బుల్లాపూర్, నవంబర్ 17,(వుదయం ప్రతినిధి ),బాచుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని సర్వే నె. 51, 52 లో జీపీఅర్ లేఔట్ శ్రీ లక్ష్మి హౌసింగ్ సొసైటీ ద్వారా 25 సంవత్సరాల క్రితం 400 మంది మధ్య తరగతి కుటుంబాలు రూపాయి రూపాయి పోగుచేసి నెలకు 700 రూపాయలు వాయిదాలు కట్టి స్థలం కొని రిజిస్ట్రేషన్ చేసుకుని సొంత ఇల్లు నిర్మాణం చేసే సమయంలో ప్రభుత్వం ఇది ప్రైవేట్ స్థలం కాదు ప్రభుత్వ స్థలం అసైన్డ్ భూమి అని ఎటువంటి నోటీసులు అందించకుండా నిర్మాణలను ఆపటంతో కోర్టులో కేసు వేసి 25 సంవత్సరాలనుండి మా ప్లాట్స్ మేము పొందటానికి న్యాయ పోరాటం చేస్తున్నామని గత కొన్ని రోజుల నుండి సర్వే నె. 48, 49 లోని కొందరు బిల్డర్స్ ఎటువంటి అనుమతులు లేకుండా రాత్రి సమయాలలో విజయదుర్గ నగర్ లో రోడ్డు ఏర్పాటు చేయటం, దౌర్జన్యం చేయటం పై ప్లాట్స్ ఓనర్స్ కలెక్టర్ కు, ఎమర్వో కు పోలీస్ లకు పిర్యాదు చేసారు. ప్రభుత్వం మాకు న్యాయం చేయాలని కోరుతూ విజయ దుర్గ నగర్ ప్లాట్స్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్లాట్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ సర్వే నె. 48,49, లో బహుళ అంతస్తులు నిర్మించిన కొంత మంది బిల్డర్స్ సర్వే నె. 51,52 విజయదుర్గ నగర్ లో ఎటువంటి అనుమతులు లేకుండా 12, 13, 14 తేదీన రాత్రి సమయంలో అక్రమంగా రోడ్డు పనులు చేయగా అడ్డుకోవటం జరిగిందని, ఎటువంటి అనుమతు లేవు మేము ఏమైనా చేస్తాము అని బెదిరించటం జరిగిందని వారు తెలిపారు. ఈ విషయం పై కలెక్టర్ కు, ఎమర్వో కు, పోలీస్ లకు పిర్యాదు చేశామని, కోర్టు కేసు ఉండగా ఎలా రోడ్డు వేస్తారని, ఇల్లు కట్టుకోవటనికి అనుమతి లేదు రోడ్డుకు ఎలా అనుమతి ఇస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఎవరికీ అసైన్డ్ చేసారు ఎవరు తీసుకున్నారు వారి వివరాలు లేవని పహాణిలో ప్రవేట్ ల్యాండ్ గానే ఉన్నదని, రిజిస్ట్రేషన్, సేల్ డిడ్ మా పేరు మీదనే ఉన్నాయని తెలిపారు. ఉన్నది. 2009 కోర్టులో పిర్యాదు చేసిన అసోసియేషన్ సభ్యులకు 2017 లో హైకోర్టు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని మా ప్లాట్స్ కోసం గత 25 సంవత్సరాలనుండి మేము న్యాయ పోరాటం చేస్తున్నాము మాకు నాయకులు, ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

# రైతుల ఖాతాల్లో సన్న వడ్ల బోనస్ జమ ఎన్నికల హామీ అమలు



పెద్దపల్లి జిల్లా: నవంబర్, 17 (వుదయం ప్రతినిధి)కాల్వశ్రీరాంపూర్ మండలం మంగపేట, కూనరం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్ రైతుల ఖాతాల్లో జమ చేయడం ప్రారంభమైందని చెప్పారు. "రైతులు బోనస్ పొందడంలో అనుమానం అవసరం లేదు. ప్రతిపక్ష నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నా, రైతులకు మద్దతు ధర అందిస్తూ కొనుగోలు కొనసాగిస్తున్నాం" అని పేర్కొన్నారు. వడ్లు కటింగ్ లేకుండా కొనుగోలు కొనసాగిస్తామన్నారు.

దళారుల నుండి మోసపోవద్దని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్నదని తెలిపారు. ఎమ్మెల్యే వర్షాకాల పంటకు అనుకూలంగా యాసంగి సాగును ఉత్తేజపర్చేందుకు, నార్లు అనురాధ కార్తెలో వేయాలని రైతులకు సూచించారు. అలాగే, తేమ శాతం నియమాల ప్రకారం ధాన్యాన్ని సిద్ధం చేయాలని, తడిగా లేదా మొలకెత్తిన ధాన్యాన్ని వేరుగా ఉంచాలని, మద్దతు ధరకు వేరుగా కొనుగోలు చేయించే భాధ్యత తనదైందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గజవెల్లి పురుషోత్తం, నాయకులు దొంకెన మొగిలి, ఎండి ఖలీల్, సాధనవేన కొమరయ్య, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రాజమల్లు, డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా,నవంబర్ 17(వుదయం ప్రతినిధి ):గ్రూప్ 3,పరీక్షలు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నేపథ్యంలో తేది. 18. 11. 2024 సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్లి శనివారం ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లాలోని అధికారులకు,సిబ్బంది గ్రూప్ 3 ,పరీక్షల నిర్వహణ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేల విధులలో ఉన్నందున ఎవరు అందుబాటులో ఉండరు,కావున ప్రజలు దీనిని గమనించి ఈ సోమవారం ప్రజావాణి దరఖాస్తులతో కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన ఒక ప్రకటన లో తెలిపారు.

# పథకాల అమలుపై కాంగ్రెస్‌వి 420మాటలే

## మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి నవంబర్ 17(ఉదయం ప్రతినిధి) సంక్షేమ పథకాలు అమలు చేస్తామంటూ ఎన్నికల్లో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, పాలకులవి 420మాటలేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాల్లో బాగంగా ఆదివారం కమాన్‌పూర్ మండలంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామంటూ ఇంటింటికి తిరిగి సంతకాలు పెట్టి మరీ ప్రచారం చేశారని, అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీ పథకాలు అమలు చేస్తామని చెప్పి ప్రజలను ఆగం చేశారని ఆయన అన్నారు. వంద రోజులు పూర్తియిపోయి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలో ఒక్క మహిళల ఉచిత బస్సు ప్రయాణం తప్ప ఏ ఒక్కటైనా పూర్తిస్థాయిలో అమలు చేశారా అని ఆయనప్రశ్నించారు. ఆరు గ్యారెంటీ పథకాలతో పాటు 420 హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అందులో ఏ ఒక్కటి అమలు చేయకుండా విజయోత్సవాలు జరుపుకోవడం ఏంటని ఆయన విమర్శించారు. ప్రజలు నమ్మి ఓట్లు వేసి అధికారం అప్పగిస్తే వాళ్లను దగా చేశారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మ్యానీఫెస్టో కమిటి చైర్మన్‌గా ఉన్న మంథని ఎమ్మెల్యే పథకాల అమలులో విఫలం అయ్యారని, ఆనాడు కేవలం అధికారం, పదవుల కోసమే చూశారే తప్ప పేద ప్రజల సంక్షేమంపై ఆలోచన చేయడం లేదన్నారు. కాంగ్రెస్ అంటేనే మోసం అబద్దాలు అని, సన్నరకం ధాన్యంకు బోనస్ అంటూ రైతును మభ్యపెడుతున్నారని, ఇప్పటి వరకు రైతురుణమాఫీ వంద శాతం చేయలేదన్నారు. తెలంగాణాలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామంటూ మహారాష్ట్రలో ప్రచారం చేస్తున్నారని, ఇక్కడి తరహాలోనే మహారాష్ట్ర ప్రజలను మోసం చేసేందుకు చూస్తున్నారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పాలకులు ఇచ్చిన హామీలను మర్చి విజయోత్సవాలు జరుపుకోవాలని చూస్తున్నారని, అందుకు నిరసనగా కాంగ్రెస్ ప్రజావంచన దినోత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి ప్రజలకు ఇచ్చిన హామీలను, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రశాంతంగా గ్రూప్-3 పరీక్ష

కరీంనగర్,నవంబర్17(ఉదయం ప్రతినిధి) జిల్లాలో గ్రూప్-3 పరీక్ష మొదటిరోజైన ఆదివారం ప్రశాంతంగా జరిగింది. అభ్యర్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. హాల్ టికెట్, గుర్తింపు కార్డు పరిశీలించి క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అభ్యర్థిని లోనికి పంపించారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్(స్థానిక సంస్థలు) జిల్లాలోని తిమ్మాపూర్ లో ఉన్న శ్రీ చైతన్య, వాగేశ్వరి, విట్స్ ఇంజినీరింగ్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలతో పాటు జిల్లా కేంద్రంలోని ట్రినిటీ కాలేజీ, భగవతి హై స్కూల్, ఫండస్ హై స్కూల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, వివేకానంద రెసిడెన్షియల్ స్కూల్ లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు సౌకర్యాలు కల్పించాలని, ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ఫ్లయింగ్ స్క్వాడ్ లు చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో ప్రశ్నాపత్రాలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సీలు ను అదనపు కలెక్టర్, ఆర్డీఓ మహేశ్వర్, ఏసీపీ విజయ్ కుమార్, పరీక్ష రీజినల్ కో-ఆర్డినేటర్లు వరలక్ష్మి, సతీష్ సమక్షంలో తీశారు. అనంతరం అధికారులు స్ట్రాంగ్ రూమ్ ల నుంచి పోలీసు బందోబస్తు నడుమ పరీక్షా కేంద్రాలకు ప్రశ్నాపత్రాలను తరలించారు. సీఐలు కోటేశ్వర్, విజయ్ కుమార్, జాన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరింటె%శీ%డెంట్ కాళీ చరణ్ తదితరులు ఉన్నారు.







# హిందూ హృదయ సామ్రాట్ బాల్ ఠాక్రే కు ఘన నివాళి



హైదరాబాద్ నవంబర్ 17 ):హిందూ సామ్రాట్ బాల్ ఠాక్రే గారి 12వ వర్ధంతి వేడుకలు శివసేన తెలంగాణ శివసేన హైదరాబాద్ లోని కాచిగూడ లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సుదర్శన్ ఆద్వర్యం లో నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం హిందుత్వం కోసం శ్వాస వరకు పోరాటం చేసిన గొప్ప వీరుడు హిందూ సామ్రాట్ బాల్ ఠాక్రే అని కొనియాడారిఉ .వారి ఆత్మ శాంతి చేకూరాలని ప్రార్థిన్చరు. ఈ కార్యక్రమం లో లీగల్ సెల్ వైస్ చైర్మన్ పి రాజేష్,సత్తయ్య శ్రీకాంత్ బాలయ్య నర్సింహా ఉపేందర్ రమేష్ వీరయ్య గోపాల్ శ్రీనివాస్ దిలీప్ తదితరులు పాల్గొన్నారు వారికి ఘనంగా నివాళులర్పించారు

# యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య రెండో పెళ్లి

హైదరాబాద్ నవంబర్ 17 : యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోబోతున్నారు. హీరోయిన్ శోభితా ధూళిపాళను ఆయన వివాహం చేసుకుంటున్నారు. గత నెలలో ప్రీ వెడ్డింగ్ వేడుకలు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ ఇందుకు సంబంధించిన ఫోటోలను శోభితా సోషల్ మీడియాలో వెల్లడించిన సంగతి తెలిసిందే. డిసెంబర్‌లో నాగ చైతన్య-శోభిత వివాహం చేసుకోబోతున్నారు. తాజాగా వీరి వెడ్డింగ్ కార్డు నెట్టింట చక్కర్లు కొడుతోంది. డిసెంబర్ 4వ తేదీన వీరి పెళ్లి చేసుకోబోతున్నట్లు అందులో ఉంది. వరుడు, వధువు పేర్లతో పాటు వారి కుటుంబ వివరాలు కూడా ఉన్నాయి. ఈ వెడ్డింగ్ కార్డుతో పాటు ఒక బుట్టను ఇస్తూ అతిథులను ఆహ్వానిస్తున్నట్లు తెలుస్తోంది. ఆ బుట్టలో ఆహార ప్యాకెట్లు, బట్టలు, పువ్వులతో సహా పలు వస్తువులు కనిపిస్తున్నాయి. అయితే వెడ్డింగ్ కార్డు, పెళ్లి వేదికపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కాగా, చైతన్య-శోభితా పెళ్లి హైదరాబాద్‌లోని అన్నపూర్ణ



స్టూడియోస్‌లో జరగనున్నట్లు ప్రచారం జరుగుతుంది. వెడ్డింగ్ కార్డులో మాత్రం వేదికను వెల్లడించలేదు.

# మునగాకు తో 300 రకాలకు పైగా వ్యాధులను నయం



హైదరాబాద్ నవంబర్ 17 : మన చుట్టూ పరిసరాల్లో అనేక చెట్లు పెరుగుతుంటాయి. కానీ మనం వాటి గురించి అంతగా పట్టించుకోం. అయితే అలాంటి చెట్లు అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. వాటిల్లో మునగాకు చెట్టు కూడా ఒకటి. మునగ చెట్టును చాలా మంది అంతగా పట్టించుకోరు. కానీ ఆయుర్వేదం ప్రకారం మునగాకులు సుమారుగా 300 రకాలకు పైగా వ్యాధులను నయం చేయగలవు అని వైద్యులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే రోజూ ఉదయం మునగాకులు నాలుగు తింటే ఎన్నో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చని, అనేక వ్యాధులను నయం చేసుకోవచ్చని వారు అంటున్నారు. మునగాకును రోజూ తినడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయంటున్నారు.

ఎముకలకు బలం..

మునగాకుల్లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది పొట్ట నిండిన భావనను కలిగిస్తుంది. దీంతో ఆకలి నియంత్రణలో ఉంటుంది. ఫలితంగా బరువు తగ్గడం తేలికవుతుంది. మునగాకులను తినడం వల్ల కొవ్వు కణాలు సులభంగా కరిగిపోతాయి. శరీరంలో కొవ్వు పేరుకుపోదు. దీని వల్ల బరువు తగ్గడం తేలికవుతుంది. మునగాకుల్లో అధిక మొత్తంలో క్యాల్షియం, ఫాస్ఫరస్ ఉంటాయి. ఇవి మన శరీరంలోని ఎముకలు, దంతాలకు ఎంతో మేలు చేస్తాయి. మునగాకు రోజూ తినడం వల్ల ఎముకలు బలంగా మారుతాయి. విరిగిన ఎముకలు అతుక్కుంటున్న వారు రోజూ మునగాకును తింటుంటే ఎముకలు త్వరగా అతుక్కుంటాయి. ఎముకలు దృఢంగా మారుతాయి. దీని వల్ల ఆస్టియోపోరోసిస్ అనే ఎముకల వ్యాధి రాకుండా ఉంటుంది. ఎముకల సాంద్రత పెరుగుతుంది.

కొలెస్ట్రాల్, బీపీ తగ్గుతాయి..

మునగాకుల్లో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. ఇది ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో సాధారణ దగ్గు, జలుబు నుంచి, ఇన్‌ఫెక్షన్ల నుంచి ఉపశమనం లభిస్తుంది. విటమిన్ సి వల్ల మన శరీరంలో తెల్ల రక్తకణాల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో బ్యాక్టీరియా, వైరస్‌లు నాశనం అవుతాయి. మనం రోగాల బారిన పడకుండా ఉంటాము. మునగాకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్‌ను, బీపీని తగ్గిస్తాయి. మునగాకుల్లో పొటాషియం, క్యాల్షియం అధికంగా ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. దీంతో శరీరంలో రక్త సరఫరా పెరుగుతుంది. కండరాల పనితీరు మెరుగు పడుతుంది.


షుగర్ లెవల్స్‌కు..

మునగాలను తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. దీంతో డయాబెటిస్ నియంత్రణలోకి వస్తుంది. మునగాకులు షుగర్ ఉన్నవారికి ఎంతగానో మేలు చేస్తాయి. ఈ ఆకులను తీసుకోవడం వల్ల షుగర్ లెవల్స్‌ను కంట్రోల్ చేయవచ్చు. మునగాకుల్లో విటమిన్లు ఇ, సి సమృద్ధిగా ఉంటాయి. ఇవి మెదడు పనితీరును మెరుగు పరుస్తాయి. మునగాకులను తినడం వల్ల ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. దీంతో వయస్సు మీద పడడం వల్ల వచ్చే మతిమరుపు సమస్య తగ్గుతుంది. తరచూ మునగాకులను తినడం వల్ల జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతాయి. మెదడు చురుగ్గా పనిచేస్తుంది.

లివర్ పనితీరుకు..

మునగాకులను రోజూ తినడం వల్ల లివర్, శరీరంలోని వ్యర్థాలు బయటకు పోయి డిటాక్స్ అవుతాయి. దీంతో లివర్ పనితీరు మెరుగు పడుతుంది. లివర్ డ్యామేజ్ అయిన వారు మునగాకులను తింటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. లివర్ మళ్లీ ఆరోగ్యంగా మారుతుంది. యాక్టివ్‌గా పనిచేస్తుంది. మునగాకులను తినడం వల్ల లివర్ వ్యాధులను తగ్గించుకోవచ్చు. ఇలా మునగాకులతో ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక రోజూ వాటిని తినడం మరిచిపోకండి.

# తెలుగువారి సాంస్కృతిక వారసత్వానికి ప్రతినిధి వేదాంతం రాఘవయ్య



VEDANTAM RAGHAVAIAH

వేదాంతం రాఘవయ్య (1919 - 1971) తెలుగువారికి గర్వకారణమైన ఒక నాట్యకళా శిల్పి, సినీ దర్శకుడు, సాంస్కృతిక నేత. కూచిపూడి నాట్య రూపానికి అత్యున్నత స్థానం అందజేయడంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమైనది. కేవలం నాట్య రంగానికే కాకుండా తెలుగు సినిమా రంగానికీ ఆయన వంటి ప్రాని సేవలందించారు. జననం మరియు విద్యాభ్యాసంవేదాంతం రాఘవయ్య 1919లో ఆంధ్రప్రదేశ్ లోని కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామంలో ఒక సంప్రదాయ నాట్య కుటుంబంలో జన్మించారు. ఆయన తాతగారు వేదాంతం రామయ్య గారు ప్రఖ్యాత కూచిపూడి యక్షగాన కళాకారుడు. చిన్ననాటి నుంచే కుటుంబంలోని నాట్య సంప్రదాయం వల్ల కళాపరమైన ఆరాటం రాఘవయ్య గారిలో ఏర్పడింది. ఆయన తన మౌలిక నాట్య శిక్షణను కుటుంబసభ్యుల వద్ద పొందారు. తరువాత, నాట్య శాస్త్రంలో మరింత లోతైన శిక్షణ కోసం పద్మభూషణ్ వెంపటి చినసత్యం గారి వద్ద శిక్షణ పొందారు. తెలుగు విశ్వవిద్యాలయం నుంచి నాట్యశాస్త్రంలో ఎం.ఏ. పట్టా పొందిన తర్వాత, తన నాట్య ప్రస్థానాన్ని మరింత అభివృద్ధి చేసుకున్నారు. కూచిపూడి కళకు సేవలువేదాంతం రాఘవయ్య కూచిపూడి నాట్యాన్ని దేశ విదేశాల్లో విస్తరించడంలో ఎంతో కృషి చేశారు. ఆయన కూచిపూడి నాట్యంలో నైపుణ్యం, భావప్రదర్శన, మరియు కథానాయక శైలిలో ప్రసిద్ధుడయ్యారు. కూచిపూడి నాట్యాన్ని మరింత ప్రాచుర్యంలోకి తీసుకురావడమే కాకుండా, యువ కళాకారులకు మార్గదర్శిగా నిలిచారు. నవీనతను జోడించటం: కూచిపూడి నృత్య రూపానికి ఆధునిక నాట్య శైలుల సారాన్ని కలిపి, అనేక కొత్త ప్రయోగాలు చేశారు. ఆయన నృత్య ప్రదర్శనలు కేవలం కళాపరం గానే కాకుండా, భావోద్వేగాలను స్పష్టంగా వ్యక్తపరచడంలో శ్రేష్ఠమైనవిగా నిలిచాయికూచిపూడి నాట్యాన్ని జాతీయ స్థాయిలో ప్రాచుర్యం పొందేలా చేయడంలో ఆయన కీలక పాత్ర పోషించారు. 1964లో జాతీయ నృత్యోత్సవంలో అధ్యక్షుడిగా నియమితులయ్యారు. సినిమా రంగంలో ప్రవేశంవేదాంతం రాఘవయ్య తన నాట్యానుభవాన్ని సినిమాల ద్వారా ప్రపంచానికి చూపించారు. ఆయన కొన్ని సినిమాలు నేటికీ ఆదరణ పొందుతూనే ఉన్నాయి. నృత్య దర్శకుడిగా:"రైతుబిడ్డ", "స్వర్గసీమ", "విప్రనారాయణ", "వందేమాతరం" వంటి సినిమాలకు నృత్య దర్శకత్వం వహించి, ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేశారు. దర్శకుడిగా:ఆయన దర్శకత్వంలో రూపొందిన చిత్రాలు కళాత్మకత, సాంస్కృతికత, మరియు భావ ప్రధానతలతో ప్రసిద్ధి చెందాయి. "దేవదాసు" (1953): తెలుగు సినీ చరిత్రలో ఒక అవిస్మరణీయ చిత్రం. "అనార్కలి," "శాంతి," "సువర్ణ సుందరి," "రహస్యం" వంటి చిత్రాలు సుప్రసిద్దాలు. కొన్ని సినిమాల్లో నటుడిగా కూడా తన ప్రతిభను ప్రదర్శించారు. బిరుదులు, గౌరవాలుభరత కళా ప్రపూర్ణ:కూచిపూడి నాట్యానికి చేసిన సేవలకుగానూ ఈ బిరుదును అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ సంగీత నాటక అకాడమీ:నాట్య విభాగంలో సభ్యునిగా పనిచేశారు. నృత్య గురువు:అనేక మంది నాట్య కళాకారులకు మార్గదర్శిగా నిలిచారు. మరణం, వారసత్వంవేదాంతం రాఘవయ్య 1971లో కన్ను మూశారు. ఆయన జీవితం తెలుగు సాంస్కృతిక ప్రపంచానికి ఒక వెలుగు దీపం. నేటికీ ఆయన శిష్యులు, మరియు ఆయన ప్రభావితమైన కళాకారులు కూచిపూడి నాట్యాన్ని ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం పొందిస్తున్నారు. వేదాంతం రాఘవయ్య తెలుగువారి సాంస్కృతిక వారసత్వానికి ఒక మైలురాయి. ఆయన జీవితానికి, కళా ప్రస్థానానికి ప్రేరణగా, అనేక తరాలు ముందుకు సాగుతున్నాయి. కూచిపూడి నాట్యం మరియు తెలుగు సినిమా రంగాల్లో ఆయన చేసిన కృషి అమూల్యమైనది. వేదాంతం రాఘవయ్య పేరు తెలుగువారి గుండెల్లో సుదీర్ఘ కాలం పాటు నిలిచి ఉంటుందనడంలో సందేహం లేదు.

# లాలాగూడాలోని 'సాక్రెడ్ హార్ట్ చర్చి' ఖాళీ చేయాలని దక్షిణ మధ్య రైల్వే నోటీసులు

హైదరాబాద్ నవంబర్ 17 : సికింద్రాబాద్ చర్చి చాలా పురాతనమైనది. దానిని 1927 లో నిర్మించారు. అక్కడ క్రైస్తవులు ప్రార్థనలు చేసుకుంటుంటారు. కాగా అది రైల్వే స్థలంలో ఉందని, దానిని ఖాళీ చేయాలని దక్షిణ మధ్య రైల్వే నోటీసులు జారీ చేసింది. దక్షిణ లాలాగూడాలోని 'సాక్రెడ్ హార్ట్ చర్చి' ఖాళీ చేయాలని నోటీసులు ఇచ్చారు. అక్రమంగా ఆక్రమించారని కారణం చూపారు నోటీసులో. ప్రాంగణంలోని 3534 చదరపు మీటర్ల ఆక్రమిత స్థలాన్ని ఖాళీ చేయాలని పేర్కొన్నారు. ఇదిలావుండగా క్రైస్తవ సముదాయం అది వెల్ డాక్యుమెంటెడ్ చర్చి అని, ఎలాంటి అతిక్రమణలు చేయలేదని వాదిస్తోంది. రైల్వే అధికారులు అన్యాయంగా టార్గెట్ చేస్తున్నారని వాదిస్తున్నారు. ఈ చర్చిని కేథలిక్ క్రిష్టియన్లు 1927లో నిర్మించారు. అది కూడా హైదరాబాద్ నిజామ్ కాలంలో. ఆ రోజుల్లో లాలాగూడా ప్రధాన కేంద్రంగా ఉండేది. 1947లో నిజామ్ రైల్వే కంపెనీ జాతీయం అయిపోయింది. 1951లో



సెంట్రల్ రైల్వే లో భాగమైంది. ఆ తర్వాత ఇండియన్ రైల్వేస్ లో దక్షిణ మధ్య రైల్వే జోన్ గా వర్గీకృతం అయింది.

# మిస్ యూనివర్స్ 2024గా డెన్మార్క్ బ్యూటీ..



న్యూఢిల్లీ నవంబర్ 17 73వ మిస్ యూనివర్స్ విజేతగా డెన్మార్క్‌కు చెందిన విక్టోరియా క్జైర్ థెల్విగ్ నిలిచింది. మెక్సికో సిటీలోని ఎరీనా సీడీఎంఎక్స్‌లో జరిగిన అందాల పోటీల్లో.. 21 ఏళ్ల బ్యూటీ విక్టోరియా 2024 మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకుంది. దీంతో మిస్ యూనివర్స్ 2023, నికరాగ్వాకు చెందిన షెన్నిస్ పలాసియోస్(24).. కిరీటాన్ని థీల్విగ్‌కు అందజేసింది. కాగా, ఈ కిరీటాన్ని దక్కించుకునేందుకు మొత్తం 125 మంది అందాల తారలు పోటీపడ్డారు. వెనిజులా, మెక్సికో, నైజీరియా, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన అందగత్తెలు రన్నరప్‌లుగా నిలిచారు. ఇందులో మొదటి రన్నరప్‌గా నైజీరియాకు చెందిన చిదిమ్మా అడెత్షినా, రెండో రన్నరప్‌గా మెక్సికోకు చెందిన మరియా ఫెర్నాండా బెల్ట్రాన్ నిలిచారు.

బిజినెస్

# గోల్డ్‌కు ట్రంప్ గుబులు

**దేశీయ విపణిలో క్రమేణా క్షీణిస్తున్న ధరలు**

**గత 10 రోజుల్లో తులం రూ.5,350 తగ్గుదల**

**అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపుతో మార్కెట్ రివర్స్‌గేర్**



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం.. గోల్డ్ మార్కెట్ పతనానికి దారితీస్తున్నది. ఈ నెల 4న ట్రంప్ గెలిచినట్టు అధికారికంగా వెల్లడైన విషయం తెలిసిందే. అయితే అప్పట్నుంచి ఇప్పటిదాకా దేశీయ విపణిలో 10 గ్రాముల 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) బంగారం ధర రూ.5,350 (6.5 శాతం) పడిపోవడం గమనార్హం. డాలర్ ఇండెక్స్ (డీఎక్స్‌వై) అంతకంతకూ బలపడుతుండటం.. బులియన్ మార్కెట్‌ను బేరిష్ ట్రెండ్‌లోకి నెడుతున్నది. ప్రస్తుతం తులం రూ.77వేల దరిదాపుల్లో ఉన్నది. గత నెలాఖరున మునుపెన్నడూ లేనివిధంగా రూ.82,400 పలికిన సంగతి విదితమే. హైదరాబాద్‌లో తులం 22 క్యారెట్ రేటు రూ.70వేలకు పడిపోయింది. ఈ నేపథ్యంలో ఈ ఏడాది చివరిదాకా డౌన్‌ట్రెండ్ కొనసాగవచ్చన్న అంచనాలే వినిపిస్తున్నాయి. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక, పాలసీ నిర్ణయాలు వచ్చేదాకా గోల్డ్ రేట్ కరెక్షన్ ఉంటుందంటున్నారు. ఎందుకింత ఒత్తిడిగత 10 రోజులుగా బంగారం ధరలు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నాయి. బహిరంగ మార్కెట్‌తోపాటు కమోడిటీ ఫ్యూచర్స్ ట్రేడింగ్ లోనూ ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తున్నది. గతంలో అమెరికా అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ట్రంప్ విధానాలను గమనిస్తే.. ఆ దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అనేక చర్యలు చేపట్టారు. అమెరికాకు చైనా నుంచి వచ్చే వస్తూత్పత్తులపై అధిక సుంకాలు విధించడం, వీసా విధానాన్ని కఠినతరం చేయడం వంటివి వీటిలో ఉన్నాయి. మళ్లీ జనవరి నుంచి ఆయనే అధ్యక్షుడిగా రానుండటంతో అమెరికా ఎకానమీపై ముఖ్యంగా ఆ దేశ కరెన్సీ డాలర్‌కు ఎక్కడలేని డిమాండ్‌ను తెచ్చిపెడుతున్నది. దీంతో పెట్టుబడులన్నీ స్టాక్స్, బాండ్ల మార్కెట్ వైపు వెళ్లిపోతున్నాయి. ఫలితంగా పసిడికి ఆదరణ తగ్గి ధరల క్షీణత చోటుచేసుకుంటున్నది. ప్రభావితాంశాలివే..బిట్‌కాయిన్‌బిట్‌కాయిన్‌పట్ల మదుపరులు చూపిస్తున్న అమితాసక్తి కూడా గోల్డ్ మార్కెట్ క్రాష్‌కు దారితీస్తున్నది. ఈ వర్చువల్ కరెన్సీకి అమెరికా మద్దతు ఉండబోతుందన్న అంచనాలే ఇందుకు కారణం. ఈ క్రమంలోనే తరలివస్తున్న పెట్టుబడులతో మళ్లీ ఆల్‌టైమ్ హైల్లో కి బిట్‌కాయిన్ విలువ వెళ్లింది. ప్రస్తుతం విలువ 89వేల డాలర్లపైనే పలుకుతున్నది. ఈక్విటీ మార్కెట్లుస్టాక్ మార్కెట్లలో నష్టాలను, ఒడిదొడుకులను తట్టుకొనేందుకు ఇన్వెస్టర్లు ఎంచుకొనే సురక్షిత పెట్టుబడి మార్గమే బంగారం. అయితే ప్రస్తుతం మారిన ట్రెండ్‌తో ఇన్నాళ్లూ పెట్టిన పెట్టుబడులను గోల్డ్ మార్కెట్ నుంచి మదుపరులు వెనక్కి తీసుకుంటున్నారు. రిస్క్ ఎక్కువగా ఉన్నా ఈక్విటీల్లోనే ఇన్వెస్ట్ చేసేందుకు సిద్ధమైపోతున్నారు. ఈటీఎఫ్‌ల నుంచి తరలిపోతున్న నిధులే ఇందుకు నిదర్శనం. ఉద్రిక్తతలు తగ్గుతాయని..యూరప్‌తోపాటు పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తతలు తగ్గుముఖం పడుతాయన్న అంచనాలు కూడా పసిడి ధరల్ని కిందకు లాగుతున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైతే రాజకీయ, భౌగోళిక పరిస్థితుల్లో మార్పు ఉంటుందన్న విశ్వాసం మెజారిటీ మదుపరుల్లో కనిపిస్తున్నది.డాలర్ ఇండెక్స్‌ట్రంప్ గెలుపుతో ప్రపంచ కరెన్సీగా పేరున్న అమెరికా డాలర్లకు భారీగా డిమాండ్ వచ్చిపడింది. ఈ క్రమంలోనే డాలర్ ఇండెక్స్ పరుగులు పెడుతున్నది. దేశీయ మార్కెట్ నుంచి గతకొద్ది రోజులుగా తరలిపోతున్న విదేశీ పెట్టుబడులు సైతం అమెరికన్ మార్కెట్లలోకే చేరుతున్నాయి.గ్లోబల్ మార్కెట్‌లో..అంతర్జాతీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు నేలచూపుల్నే చూస్తున్నాయి. ఔన్సు గోల్డ్ విలువ రికార్డు స్థాయిల నుంచి దిగజారింది. కొమెక్స్ గోల్డ్ ఫ్యూచర్స్‌లో 2,557.40 డాలర్లు పలికింది. అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గిస్తుండటం కూడా పుత్తడి మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నది.

## ప్రియంకానున్న బెంజ్ కార్లు

**జనవరి 1 నుంచి 3 శాతం వరకు పెరగనున్న ధరలు**



**న్యూఢిల్లీ,** నవంబర్ 15: జర్మనీకి చెందిన లగ్జరీ కార్ల తయారీ సంస్థ మెర్సిడెజ్-బెంజ్ మరోసారి కార్ల ధరలను పెంచబోతున్నట్లు ప్రకటించింది.జనవరి 1 నుంచి అమలులోకి వచ్చేలా అన్ని రకాల కార్ల ధరలను 3 శాతం వరకు పెంచుతున్నట్లు శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది. ఉత్పత్తి వ్యయం అధికమవడం, ద్రవ్యోల్బణం ఒత్తిడి, నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలను పెంచాల్సి వస్తున్నదని పేర్కొం ది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో జీఎల్‌సీ మాడల్ రూ.2 లక్షల వరకు అధికమవనుండగా, టాప్-ఎండ్ మాడల్ మేబ్యాక్ ఎస్680 లగ్జరీ కారు రూ.9 లక్షల వరకు పెరగనున్నది. గడిచిన మూడు త్రైమాసికాలుగా ముడి సరుకుల ధరలు పెరిగి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు, ముఖ్యంగా కమోడిటీ ఉత్పత్తుల ధరలు 10 శాతానికి పైగా అధికమయ్యాయని, దీంతోపాటు లాజిస్టిక్ ఖర్చులు కూడా పెరిగాయని మెర్సిడెజ్-బెంజ్ ఇండియా ఎండీ, సీఈవో సంతోష్ తెలిపారు. డిసెంబర్ 31 లోపు బుకింగ్‌చేసుకున్న వాహనాలకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు లభించనున్నదన్నారు. ప్రస్తుతం సంస్థ రూ.45 లక్షల నుంచి రూ.3.6 కోట్ల లోపు పలు మాడళ్లను దేశీయంగా విక్రయిస్తున్నది.

## హైదరాబాద్‌లో అలెగ్రో పరిశోధన కేంద్రం



**హైదరాబాద్ :** అమెరికాకు చెందిన మ్యాగ్నెటిక్ సెన్సింగ్ అండ్ పవర్ ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్(ఐసీ) సొల్యూషన్స్ సంస్థ అలెగ్రో మైక్రోసిస్టమ్స్..హైదరాబాద్‌లో రీసర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్(ఆర్అండ్‌డీ)ని ప్రారంభించింది.ఈ సందర్భంగా కంపెనీ సీఈవో వినీత్ నార్గోల్‌వాలా మాట్లాడుతూ..అంతర్జాతీయ స్థాయిలో పరిశోధన విభాగాన్ని మరింత బలోపేతం చేయడంలోభాగంగానే హైదరాబాద్‌లో నూతన ఆర్అండ్‌డీ సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు, తెలంగాణలో శక్తివంతమైన సాంకేతిక పర్యావరణ వ్యవస్థలో భాగమైనందుకు సంతోషంగా ఉన్నదని, అలాగే దేశీయ సెమీకండక్టర్ ఆశయాలకు తమవంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు చెప్పారు. నగరంలో ప్రతిభ కలిగిన ఉద్యోగులకు కొదవ లేదని, అనుకూల ప్రభుత్వ పాలసీలతో ఇక్కడి విస్తరణకు అనుకూలంగా మారిందన్నారు. ప్రస్తుతం ఆర్అండ్‌డీ కోసం 100 మంది ప్రతిభ కలిగిన సిబ్బ ందిని నియమించుకున్నట్లు, సమీప భవిష్యత్తులో ఈ సంఖ్యను 500కి పెంచుకోనున్నట్లు ఆయన ప్రకటించారు. అంతర్జాతీయ ఆటోమొబైల్ దిగ్గజాలైన బీఎండబ్ల్యూ, అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహన తయా రీ సంస్థలకు అలెగ్రో మైక్రోసిస్టమ్స్ కీలక విడిభాగాలను సరఫరా చేస్తున్నది.

# త్వరలో మార్కెట్లోకి హెచ్ఎండీ పల్స్ 2 ప్రో

ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ హెచ్ఎండీ తన హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ను త్వరలో మార్కెట్లో ఆవిష్కరించనున్నది.ఈ ఫోన్ యూనీసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 20వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తుంది. ఈ ఏడాది ప్రారంభంలో హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ యూనిసోక్ టీ606 ఎస్వోసీ ప్రాసెసర్, 6.65 అంగుళాల ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. బ్లాక్ ఓషన్, గ్లేసియర్ గ్రీన్, ట్విలైట్ పర్పుల్ రంగుల్లో లభించే హెచ్ఎండీ పల్స్ ప్రో ఫోన్ ధర రూ.16 వేలు (180 యూరోలు) పలికింది. తాజాగా మార్కెట్లోకి రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ ఎల్ఈడీ ఫ్లాష్ తోపాటు స్క్వేర్ షేప్డ్ కెమెరా ఐలాండ్ ప్లస్ ద్యుయల్ రేర్ కెమెరా ఉంటాయి.త్వరలో రానున్న హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ బ్లూ, గ్రీన్, ఎల్లో కలర్ ఆప్షన్లలో అందుబాటులో ఉంటుంది. ఐపీఎస్ ఎల్‌సీడీ హెచ్డీం డిస్ ప్లే, యూనిసోక్ టీ612 ఎస్వోసీ ప్రాసెసర్, 6 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్, 8 జీబీ ర్యామ్ విత్ 256 జీబీ స్టోరేజీ వేరియంట్లలో వస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది ఫోన్. హెచ్ఎండీ పల్స్ 2 ప్రో ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ డెప్త్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 50-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా కలిగి ఉంటుంది. 20 వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో రానున్నది.




### ప్రముఖ బాక్సర్ మైక్ టైసన్‌ను ఓడించిన..

# 27 ఏళ్ల యూట్యూబర్

ప్రపంచ గొప్ప బాక్సర్‌లలో ఒకరైన 58 ఏళ్ల మైక్ టైసన్‌కు షాక్ తగిలింది. ఓ 27 ఏళ్ల బాక్సర్ జేక్ పాల్ కీలక మ్యాచ్‌లో తనని ఓడించి చరిత్ర సృష్టించాడు. మ్యాచ్ మొత్తంలో టైసన్‌పై జేక్ పాల్ ఆధిపత్యం చెలాయించాడు. ఆ క్రమంలో టైసన్ శరీరం, ముఖంపై బలమైన పంచ్‌లను కొట్టాడు. దీంతో మ్యాచ్‌ను పాల్ 78-74తేడాతో గెలుచుకున్నాడు. అయితే చివరికి పాల్ టైసన్ ముందు వంగి గౌరవంగా నమస్కారం చేయడం విశేషం. మ్యాచ్ ప్రారంభంలో 58 ఏళ్ల వెటరన్ బాక్సర్ అద్భుతంగా ప్రారంభించాడు. కానీ పాల్ తన చాకచక్యాన్ని ప్రదర్శించి, ఎటాక్ చేసి టైసన్ అలసిపోయేలా చేశాడు.

**మొదటి రౌండ్ తర్వాత**

ఈ మ్యాచులో మైక్ టైసన్ మొదట దూకుడుగా ప్రారంభించాడు. మొదటి రౌండ్‌లో పాల్‌ను కార్నర్‌లోకి నెట్టి అనేక పంచ్‌లు ఇచ్చాడు. ఆ క్రమంలో దిగ్గజ బాక్సర్ పంచ్‌లను పాల్ ధైర్యంగా ఎదుర్కొన్నాడు. ఆ తర్వాత కూడా రెండో రౌండ్‌లో టైసన్ రెండు పంచ్‌లు విసిరాడు. కానీ ఆ తర్వాత జేక్ పాల్ రింగ్‌లో వేగంగా కదలి, టైసన్ అలసిపోయేలా చేసి ఎటాక్ చేశాడు. రెండో రౌండ్‌లో పూర్తిగా దూకుడుగా ప్రదర్శించాడు. ఆ క్రమంలో టైసన్ మూడో రౌండ్, నాల్గవ రౌండ్‌లో చాలా డిఫెన్స్‌గా కనిపించాడు.



**ఎవరికి ఎంత డబ్బు వచ్చింది?**

ఇక ఐదో రౌండ్‌లో టైసన్ పునరాగమనం చేశాడు. ఇద్దరి మధ్య విపరీతమైన పోటీ నెలకొంది. ఆరో రౌండ్ వరకు కూడా నాకౌట్ కాలేదు. చివరకు యూట్యూబర్ బాక్సర్‌గా మారిన పాల్ తప్పించుకోవడంలో విజయం సాధించి చరిత్రాత్మక విజయాన్ని నమోదు చేసుకున్నాడు. ఆ క్రమంలో ఒక నిర్ణేత 80-72 మార్కులు ఇవ్వగా, ఇద్దరు 79-73 మార్కులు ఇచ్చారు. నివేదిక ప్రకారం ఈ మ్యాచ్ కోసం జేక్ 40 మిలియన్ అమెరికన్ డాలర్లు (రూ. 337 కోట్లు) అందుకోనున్నారు. అదే సమయంలో ఓడిపోయినప్పటికీ, టైసన్‌కు 20 మిలియన్ అమెరికన్ డాలర్లు (రూ. 168 కోట్లు) ఇవ్వబడుతుంది.

**నిన్న చెంపచెల్లుకు రివేంజ్**

ప్రపంచంలోనే అత్యంత భయంకరమైన బాక్సర్ మైక్ టైసన్ 58 ఏళ్ల వయసులో 19 ఏళ్ల తర్వాత మరోసారి బరిలోకి దిగాడు. 27 ఏళ్ల మాజీ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్, ప్రొఫెషనల్ బాక్సర్ జేక్ పాల్‌తో తలపడ్డాడు. ఇద్దరు ఆటగాళ్ల మధ్య ఈ పోరు టెక్సాస్‌లోని ఆర్లింగ్టన్‌లోని %ాబుడు% స్టేడియంలో జరిగింది. ఈ పోరుకు ముందే మైక్ టైసన్ జేక్ పాల్‌ను చెంపదెబ్బ కొట్టాడు. వెంటనే అప్రమత్తమైన భద్రతా సిబ్బంది ఇద్దరినీ అడ్డుకుని అక్కడి నుంచి తీసుకెళ్లిపోయారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఈ క్రమంలోనే నేడు జేక్ పాల్ రివేంజ్ తీర్చుకుని టైసన్‌ను ఓడించడం విశేషం. అమెరికా టెక్సాస్‌లో జరిగిన ఈ మ్యాచ్‌ను నెట్‌ఫ్లిక్స్‌లో ప్రత్యక్షంగా వీక్షించవచ్చు.

## రోహిత్ శర్మకు కొడుకు పుట్టాడు..

ముంబై: భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తండ్రి అయ్యాడు. రోహిత్, రితిక సాజ్దే దంపతులకు కొడుకు పుట్టినట్లు సమాచారం. శుక్రవారం సోషల్ మీడియాలో రోహిత్ ఫ్యాన్స్ ఈ సమాచారాన్ని షేర్ చేశారు. అయితే దీనిపై ఇంకా ధ్రువీకరణ రాలేదు. రోహిత్ దంపతులకు తొలి సంతానం అమ్మాయి. సమైరా ప్రస్తుతం ఆరేళ్లు ఉన్నది. అయితే కుమారుడి జననం గురించి త్వరలో రోహిత్ ప్రకటన వెలువరించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇండియన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ఆస్ట్రేలియా టూర్‌లో ఉన్నది. పెర్త్‌లో జరిగే తొలి టెస్టులో ఆడేందుకు క్రికెటర్లు ప్రాక్టీస్ మ్యాచ్ ఆడుతున్నారు. కానీ రోహిత్ మాత్రం ఆస్ట్రేలియా వెళ్లలేదు. అయితే రోహిత్ ఎప్పుడు ఆస్ట్రేలియాకు వెళ్తాడన్న విషయంపై ఇంకా క్లారిటీ లేదు. బహుశా అతను అందుబాటులోకి వచ్చే అవకాశం ఉన్నట్లు కోచ్ గంభీర్ తెలిపాడు. ఒకవేళ తొలి టెస్టు వరకు రోహిత్ చేరకుంటే, అప్పుడు అతని స్థానంలో బుమ్రా కెప్టెన్సీ బాధ్యతలు చేపట్టనున్నాడు.



స్పోర్ట్స్

## త్వరలోనే వీడ్కోలు..

## బహుశా నా ఆఖరి మ్యాచ్ అప్పుడేనేమో?



సాకర్ దిగ్గజాల్లో ఒకడైన క్రిస్టియానో రొనాల్డో మైదానంలో దిగాడంటే గోల్స్ వర్షమే. ఫార్వర్డ్ ప్లేయర్ అయిన రొనాల్డో ప్రత్యర్థి ఆటగాళ్లను బోల్తా కొట్టించడంలో దిట్ట. గత రెండేండ్లుగా అల్ నస్రీ క్లబ్‌కు ఆడుతున్నఈ పోర్చుగల్ కెప్టెన్ త్వరలోనే వీడ్కోలు పలకనున్నాడు. ఈ విషయాన్ని అతడు ఓ ఇంటర్వ్యూలో వెల్లడించాడు. వచ్చే ఏడాది లేదా రెండు ఏండ్లలో ఫుట్‌బాల్‌కు రిటైర్మెంట్ ప్రకటిస్తాను అని రొనాల్డో తెలిపాడు. పోలాండ్‌తో మ్యాచ్ అనంతరం రొనాల్డో ఇంటర్వ్యూలో తన భవితవ్యం గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నేను వీడ్కోలు పలకడం ఖాయం. వచ్చే ఏడాది లేదా రెండు ఏండ్లు ఆడుతానా? అనేది మాత్రం చెప్పలేను. ఇప్పటికైతే ఫుట్‌బాల్‌ను ఆస్వాదిస్తున్నా. ఎప్పుడు అయితే నాకు ఫుట్‌బాల్ మజా అనిపించలేదో అప్పుడు నిర్ణయం తీసుకుంటా. వీడ్కోలు ఎప్పుడు పలకాలి? అనేది నా చేతుల్లోనే ఉంది' అని రొనాల్డో వెల్లడించాడు. అంతేకాదు తాను 1,000 గోల్స్ గురించి ఆలోచించడం లేదని ఈ ఫుట్‌బాల్ మాంత్రికుడు చెప్పాడు. నిజంగా చెబుతున్నా. కెరీర్‌లో వెయ్యి గోల్స్ రికార్డు గురించి నేను అసలు ఆలోచించడం లేదు. అయితే.. మనం ఎప్పుడైనా చరిత్ర సృష్టించాలనే కోరుకుంటాం. కానీ, ఇప్పుడు నా దృష్టి దాని మీద లేదు అని రొనాల్డో వివరించాడు. ప్రపంచంలోని మేటి ఫుట్‌బాలర్లలో ఒకడైన రొనాల్డో 2022 ఫిఫా వరల్డ్ కప్ తర్వాత అల్ నస్రీ క్లబ్‌కు మారాడు. ఆ క్లబ్‌తో రెండున్నర ఏండ్ల కాలానికి రూ.4,400 కోట్లకు కాంట్రాక్టు కుదుర్చుకున్నాడు. అప్పటి నుంచి ఆ క్లబ్ రాతే మారిపోయింది. సౌదీ ప్రో లీగ్‌లో రొనాల్డో కెప్టెన్సీలో ఆడిన అల్ నస్రీ క్లబ్ విజయాల బాట పట్టింది. తాజాగా ఒకే సీజన్‌లో 35 గోల్స్‌తో రొనాల్డో చరిత్రను తిరగరాశాడు. ప్రస్తుతం ఈ ఫుట్‌బాల్ మాంత్రికుడి ఖాతాలో 893 గోల్స్ ఉన్నాయి.

# చక్కని ఆరోగ్యం

## జలుబు, దగ్గును తగ్గించడానికి చిట్కాలు

శరీరం ఏదైనా అనారోగ్యం బారిన పడుతుందని ముందే హెచ్చరించే లక్షణాలు జలుబు, దగ్గు. కొన్ని సార్లు ఇవి వాతావరణ మార్పుల వల్ల రావచ్చు. ప్రపంచంలో ప్రతి ఒక్కరికి ఏదో ఒకసారి జలుబు కచ్చితంగా వచ్చే ఉంటుంది. దాదాపు 200 వైరస్ ల వలన మనకు జలుబు చేసే అవకాశం ఉంటుందట. ప్రస్తుతం ఎక్కడ చూసినా కరోనా మహమ్మారి విజృంభిస్తున్న సమయంలో ఈ లక్షణాలను అశ్రద్ధ చేయకూడదు.

సాధారణ జలుబే అయితే మూడు నుంచి నాలుగు రోజులలో తగ్గిపోతుంది. లేక ఇతర అనారోగ్య సమస్యల కారణంగా వస్తే జ్వరం, తలనొప్పి, గొంతు నొప్పి, నీరసం, వామ్టింగ్స్ ఇలా రకరకాల లక్షణాలను చూపుతూ తీవ్రమవుతుంది. అందుకే ఈ సమస్యకు ప్రారంభంలోనే చెక్ పెట్టాలి. జలుబు తగ్గించే వంటింటి చిట్కాలు ఎన్నో ఉన్నాయి. అందులో కొన్ని నిజంగానే జలుబుకు కారణమయ్యే వైరస్ ల నుంచి శరీరాన్ని రక్షణ ఇస్తాయని కొన్ని పరిశోధనల్లో తేలింది. ఇప్పుడు అవేంటో చూద్దాం. చలికాలంలో వాతావరణం ఒక్కసారిగా మారుతుంది. జలుబు, దగ్గు వంటివి ముఖ్యంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిని అధికంగా వేధిస్తాయి. వాతావరణం బాగాలేని సమయంలో మన ఆహారపు అలవాట్లలో చిన్న చిన్న మార్పులు కూడా జలుబు, జ్వరాన్ని కల్గిస్తాయి. జలుబుకు కారణాలు అనేకం ఉంటాయి. బయటి ఉష్ణోగ్రతలకు తగ్గట్టుగా మనం తీసుకునే ఆహారం ఉండాలి. ఉదాహరణకు ఈ చలి కాలంలో కూల్ డ్రింక్స్, మసాలా ఫుడ్స్ వంటి పదార్థాలు తీసుకుంటే అది మన శరీరంలో వేడిని అధికంగా పెంచి అనారోగ్యానికి దారి తీస్తుంది.



ఇలాంటి సమయాల్లో చాలా మంది ఇంటి చిట్కాల మీదే ఆధారపడతారు. చికెన్ సూప్ తాగడం, వెల్లుల్లి తినడం, సి విటమిన్ కలిగిన పండ్ల వల్ల జలుబు తగ్గుతుందని వింటుంటాం. అయితే వీటిలో కొన్ని చిట్కాలు నిజంగానే జలుబు, దగ్గు, జ్వరాన్ని అదుపు చేయగలవని కొన్ని అధ్యయనాలలో తేలింది. ఈసారి జలుబు చేస్తే ఓసారి ఇలా చేసి చూడండి..

8 నల్ల మిరియాలను పొడి చేసి ఒక స్పూన్ తేనెతో కలిపి రాత్రి పడుకునే ముందు, ఉదయం లేవగానే మరోసారి తీసుకోవడం వలన దగ్గు తగ్గిపోతుంది. జలుబు ఉన్నప్పుడు పాలు తాగడం మంచిదంటారు కానీ కొందరిలో అది శ్వాసకు సంబందించిన మరి కొన్ని లక్షణాలకు కారణమవుతుందని తేలింది. వెల్లుల్లిలో ఎల్లిసిన్ ఉంటుంది. వెల్లుల్లి జలుబు తగ్గడానికి సాయం చేసే సమర్థమైన ఇంటి మందుగా తేలింది. ముఖ్యంగా చలి కాలంలో రోజు ఉదయాన్నే 2 వెల్లులి రెబ్బలను నమిలి తినడం వలన జలుబు దరిచేరకుండా చేస్తుంది. దీంతోపాటుగా శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతుంది.

వంటగదిలో ఉండే వస్తువులతో తయారు చేసుకునే కాషాయం జలుబు, దగ్గును తక్షణమే తగ్గించే మరొక అద్భుతమైన చిట్కా. బిర్యానీ ఆకు, దాల్చిన చెక్క, లవంగాలు, నల్ల మిరియాలు., శొంఠిని పొడి చేసి రెండు కప్పుల నీటిలో మరిగించి రోజుకి రెండు సార్లు తాగడం వలన కూడా ఈ సమస్య నుంచి వెంటనే బయటపడవచ్చు.

చికెన్ సూప్ తాగడం వలన అంతగా ప్రయోజనం లేకపోయినా ఇలా చేస్తే జలు బు తగ్గుతుందని నమ్మేవారికి ఈ చిట్కా నిజంగానే పని చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. అలాగే జలుబు ఉన్నప్పుడు జింక్ బిళ్లలను నమలడం వల్ల కూడా ఉపశమనం లభిస్తుంది.


## డయాబెటిస్‌తో బాధ పడేవాళ్లు పాలు తాగవచ్చా..?



భారత్‌లో డయాబెటిస్ రోగుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఎవరైతే సరైన ఆహార నియమాలను పాటిస్తూ రోజూ వ్యాయామం చేస్తారో వాళ్లు మాత్రమే డయాబెటిస్ బారిన పడిన పడకుండా ఉంటారు. కొందరు వంశపారంపర్యంగా షుగర్ వ్యాధి బారిన పడుతుండటం గమనార్హం. గతంలో 60 సంవత్సరాలకు పై బడిన వాళ్లు మాత్రమే షుగర్ బారిన పడగా ప్రస్తుతం 30 ఏళ్ల వయస్సు వాళ్లకు కూడా షుగర్ నిర్ధారణ అవుతూ ఉండటం గమనార్హం. ఇప్పటికే ఈ వ్యాధితో బాధపడుతున్న వాళ్లు తగిన ఆహార నియమాలను ఖచ్చితంగా అదుపులో ఉంచితే మాత్రమే షుగర్ లెవెల్స్ అదుపులో ఉంటాయి. అయితే షుగర్‌తో బాధ పడేవాళ్లు పాలు తాగవచ్చా..? తాగకూడదా..? అనే విషయంలో చాలామందిలో సందేహాలు ఉన్నాయి. అయితే షుగర్ రోగులు ఎలాంటి ఆందోళన చెందకుండా పాలను తీసుకోవచ్చు. యూనివర్శిటీ ఆఫ్ టొరంటో ప్రతిరోజూ షుగర్ రోగులు పాలు తప్పనిసరిగా తీసుకోవాలని సూచిస్తోంది. ప్రతిరోజూ ఉదయం తృణధాన్యాలను అల్పాహారంగా తీసుకుని అనంతరం నీటికి బదులు పాలు తీసుకుంటే షుగర్ లెవెల్స్ తగ్గుతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అల్పాహారం సమయంలో పాలు తీసుకోవడం సాధ్యం కాకపోతే మధ్యాహ్న భోజనం తరువాత పాలు తాగితే మంచిది. ప్రతిరోజూ పాలు తాగడం వల్ల ఇతర ఆరోగ్య ప్రయోజనాలు సైతం చేకూరుతాయి. పాలలో ప్రోటీన్లు, క్యాల్షియం, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి. ప్రతిరోజూ పాలను తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు దూరమవుతాయి. వేడిపాలు తాగడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. రోజూ పాలు తాగితే నిద్రలేమి సంబంధిత సమస్యలు సైతం దూరమవుతాయి.

## దగ్గు తగ్గాలంటే..?

కరోనావైరస్ కారణంగా ఏమాత్రం దగ్గు, జలుబు వచ్చినా భయపడిపోతున్నారు. అది సాధారణమైనదో లేదంటే కరోనా వైరస్ ఏమోనని బెంబేలెత్తిపోతున్నారు. అసలు ఇలాంటి వైరస్‌ల బారిన పడకుండా ఉండాలంటే రోగనిరోధక శక్తిని పెంచు కోవాలి. మన ఇంట్లో వాడే పదార్థాలతోనే దగ్గు, జలుబు తగ్గించుకునే అవకాశాలున్నాయి. అవేంటో చూద్దాం. కరక్కాయను పగులగొట్టి చిన్న ముక్కను, బుగ్గన ఉంచుకుని చప్పరిస్తూ ఆ రసాన్ని కొద్ది కొద్దిగా మింగుతూ ఉంటే సాధారణంగా వచ్చే దగ్గు, జలుబు తగ్గిపోతుంది. చేదుగా, వగరుగా ఉండే కరక్కాయ రసం మంచి ఫలితాన్నే ఇస్తుంది. గోరువెచ్చని నీటిలో కొద్దిగా యాలకుల పొడి, లవంగాల పొడి కలుపుకుని నెమ్మదిగా చప్పరిస్తూ తాగితే మంచి గుణం కనిపిస్తుంది. – ఒక అర చెంచా అల్లం రసంలో ఒక చెంచా తేనె కలుపుకుని ప్రతిరోజు ఉదయం, సాయంత్రం సేవిస్తూ ఉంటే దగ్గుతో పాటు దానివల్ల కలిగే ఆయాసం కూడా తగ్గిపోతుంది. గోరువెచ్చని పాలల్లో కొద్దిగా యాలుకుల పొడి, మిరియాల పొడి కలుపుకుని రాత్రి పడుకునే ముందు తీసుకుంటే దగ్గు తగ్గి సుఖనిద్ర పడుతుంది. అలాగే మిరియాల కషాయం కూడా దగ్గుని, జలుబును తగ్గించడంలో సహాయపడుతుంది. ఒక స్పూన్ తులసి ఆకుల రసానికి సమపాళ్లలో తేనె కలిపి వాడితే కఫం వల్ల వచ్చే దగ్గు తగ్గి ఉపశమనం కలుగుతుంది. అలాకాకుంటే తులసి ఆకులను నమిలినా మంచి ఫలితం ఉంటుంది. శొంఠిని నీళ్లలో కలిపి కషాయంగా కాచి అందులో పటికబెల్లం కలుపుకుని ప్రతిరోజు ఉదయం సాయంత్రం, సేవిస్తూ ఉంటే దగ్గు, జలుబు త్వరగా తగ్గుతుంది. అలాగే శొంఠితో కాచే కాఫీ, టీ కూడా ఫలితాన్ని ఇస్తుంది.



## క్యాన్సర్ రాకుండా ఉండాలంటే ఇవి తినండి..!

కరోనా క్లిష్ట సమయంలో మనం తీసుకునే ప్రతీ ఆహారం మనకు మంచి ఆరోగ్యం అందించేలా ఉండాలి. మన శరీరానికి రోగనిరోధక శక్తిని పెంచే ఆహార పదార్థాలు తీసుకోవడం ద్వారా కరోనా వైరస్ నుంచే కాకుండా ఇతర ఆరోగ్య సమస్యలు రాకుండా కాపాడుకోవచ్చు అని వైద్య నిపుణులు తెలిపారు. ఇక కూరగాయలలో గణనీయంగా పోషకాలు, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు ఉంటాయి. మాంసాహారంతో పాటు మనం కూరగాయలకు సైతం ప్రాధాన్యత ఇవ్వాలి. ఈ కూరగాయలు మన శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగనిరోధక శక్తిని పెంచుతాయి. అలాంటి ఈ కూరగాయలను మీ రోజువారీ ఆహారంలో తీసుకోవడం ద్వారా క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు రాకుండా కాపాడుకోవచ్చు. అయితే మీ ఆరోగ్యాన్ని పెంచే ఐదు ముఖ్యమైన కూరగాయల గురించి తెలుసుకుందాం.

వెల్లుల్లి మన ఆహారంలో చాలా అరుదుగా ఉపయోగించబడుతుంది. కానీ భారతీయ ఆయుర్వే దంలో వెల్లుల్లి చాలా ముఖ్యమైన ఔషధంగా పరిగణించబడుతుంది. వెల్లు ల్లి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రి స్తుంది. వెల్లుల్లి గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది, కొలెస్ట్రాల్‌ను క్లియర్ చేస్తుంది. ప్రాణాంతక క్యాన్సర్ల నుంచి రక్షిస్తుంది. ఆరోగ్యకరమైన ఆకుకూరల్లో పా లకూర ఒకటి. ఇది కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గి స్తుంది. దీంతో పాటు బచ్చలికూర తింటే కంటి చూ పు మెరుగు పడుతుంది. బచ్చలికూరలో విటమిన్ కె కూడా ఉంటుంది, ఇది గుండె జబ్బులు మరియు రక్తపోటు




ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

ఇక ఆరోగ్యకరమైన కూరగాయల జాబితాలో బ్రోకలీ అగ్రస్థానంలో ఉంది. బ్రోకలీ తినడం వల్ల దీర్ఘకాలిక వ్యాధుల సమస్య తగ్గుతుంది. బ్రోకలీలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. గ్రీన్ బఠానీలు ఎక్కువ పిండి పదార్థాలను కలిగి ఉంటాయి. ఒక కప్పు బఠానీలు తినడం ద్వారా, మీకు 9 గ్రాముల ఫైబర్, 9 గ్రాముల ప్రోటీన్ లభిస్తుంది. అదనంగా, బఠానీలలో విటమిన్ ఎ, విటమిన్ కె, విటమిన్ సి తదితర పోషకాలు ఉంటాయి. బఠానీ వినియోగం క్యాన్సర్ కణాల పెరుగుదలను తగ్గించడమే కాకుండా క్యాన్సర్ కణాలను కూడా చంపుతుందని పరిశోధనలో తేలింది. చిలగడదుంపను స్వీట్ పొటాటో అని పిలుస్తారు. ఇది ఊపిరితిత్తులు, రొమ్ము క్యాన్సర్ నుంచి మనలను రక్షిస్తుంది.

## కలవరపెడుతున్న ఆ కరోనా వ్యాక్సిన్

ప్రాణాంతక కరోనా వైరస్ మహమ్మారిని రూపుమాపేందుకు ప్రపంచవ్యాప్తంగా వివిధ దశలలో వ్యాక్సిన్లు సిద్ధమవుతున్న విషయం తెలిసిందే. ఇక ఫార్మా దిగ్గజం ఫైజర్ తాము అభివృద్ధి చేసిన టీకా కరోనా వైరస్‌పై 90శాతం విజయం సాధించిందని ఫైజర్–బయోఎన్‌టెక్ క్లినికల్ ట్రయల్స్ మధ్యంతర ఫలితాలు ఇటీవలే వెల్లడించిన విషయం కూడా తెలిసిందే. దీంతో కరోనా మహమ్మారి నుంచి ఉపశనమం కలుగుతుందని ప్రపంచం ఊపిరి పీల్చుకుంది. అయితే, టీకా క్లినికల్ ట్రయల్స్‌లో దుష్ప్రభావాలు తలెత్తినట్టు తాజాగా బయటపడింది. సాధారణంగా ఏవైనా టీకాలు వేసుకున్నప్పుడు కొంచెం జ్వరం, నొప్పి రావడం సహజం. కానీ, ఫైజర్ వ్యాక్సిన్ వేసుకున్న తర్వాత నొప్పితో పాటు తలనొప్పి, తీవ్రమైన హ్యాంగోవర్‌గా అనిపించిందని వాలంటీర్లు చెప్పినట్లు ది డెయిలీ మెయిల్ కథనం పేర్కొంది. ఆరు దేశాలలో దాదాపు 43వేల మందికి పైగా వాలంటీర్లు ఫైజర్–బయోఎన్‌టెక్ క్లినికల్ ట్రయల్స్‌లో పాల్గొన్నారు. వ్యాక్సిన్ వేయించుకున్న తర్వాత తలనొప్పి, కండరాల నొప్పి, జ్వరం వంటి లక్షణాలు బయటపడినట్టు చాలా మంది వాలంటీర్లు వెల్లడించారు. తొలి డోస్‌లో దుష్ప్రభావాలు తక్కువగా కన్పించినప్పటికీ రెండో డోస్ తీసుకున్న తర్వాత ఈ లక్షణాలు తీవ్రంగా ఉన్నాయని ఓ 45 ఏళ్ల వాలంటీర్ తెలిపారు. వ్యాక్సిన్ వేసిన తర్వాత తనకు జ్వరం, ఒళ్లు నొప్పులతోపాటు తీవ్రమైన హ్యాంగోవర్‌గా అన్పించిందని టెక్సాస్‌కు చెందిన వాలంటీర్ ఒకరు వివరించారు. అయితే కొద్దిసేపటి తర్వాత సాధారణ స్థితికి వచ్చినట్టు చెప్పారు.



ఫైజర్ టీకా మూడో దశ క్లినికల్ ట్రయల్స్‌లో 43,500 మంది వాలంటీర్లు పాల్గొన్నారు. ఈ టీకాను మైనస్ 70 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేయాల్సి ఉంటుంది. కాబట్టి, ఇండియా వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలకు సరఫరా చేయడం చాలా కష్టంతో కూడుకున్న అంశం. సాధారణ రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తే 4–5 రోజుల్లోనే నిర్వీర్యమవుతుంది. కరోనా వైరస్‌పై ఫైజర్ టీకా ప్రభావవంతంగా పనిచేస్తోందని ఆ సంస్థ ఛైర్మన్ డాక్టర్ ఆల్బర్ట్ గత సోమవారం ప్రకటించారు. కొవిడ్‌ను కట్టడి చేసే సామర్థ్యం మా వ్యాక్సిన్‌కు ఉందని మూడు దశల ప్రయోగాల ద్వారా నిరూపితమైందని ఆల్బర్ట్ సంతోషం వ్యక్తం చేశారు. అమెరికాలో వ్యాక్సిన్ పంపిణీకి సిద్ధమవుతుండగా.. దుష్ప్రభావాలు తలెత్తినట్టు బయటపడటంతో ఏం చేస్తారనే? సందిగ్ధత నెలకుంది. సాధారణంగా వ్యాక్సిన్ మార్కెట్‌లోకి విడుదల చేయాలంటే రెగ్యులేటరీ ఆమోదం తప్పనిసరి. ప్రయోగాల అనంతరం వాలంటీర్లకు సంబంధించి రెండు నెలల పూర్తి విశ్లేషణ సమాచారాన్ని అందజేయాలి. ప్రస్తుతం ఫైజర్ ఈ సమాచారాన్ని సేకరించే పనిలో ఉంది. ఇప్పుడిప్పుడే వ్యాక్సిన్ అందుబాటులోకి రానున్న విషయంతో అందరూ కుదుట పడుతున్న సమయంలో మరలా ఈవిధంగా వ్యాక్సిన్ వినియోగంలో సైడ్ ఎఫెక్ట్స్ వచ్చినట్లు వార్తలు రావడం కాసింత విచారించాల్సిన విషయమే.

## క్యాబేజీ తినడం వల్ల ఉపయోగాలు...!

క్యాబేజీ తినడాన్ని చాలా మంది ఇష్టపడరు. కానీ ఇందులోని పోషకాల గురించి తెలిస్తే వదిలిపెట్టరు. రెగ్యులర్‌గా క్యాబేజీని తినడం వల్ల ఎన్నో సమస్యలను అదుపులోకి తెచ్చుకోవచ్చు.విటమిన్ సి ఎక్కువగా కలిగి ఉన్న క్యాబేజీ గుండెజబ్బుల నుంచి రక్షిస్తుంది. విటమిన్ సి ఎక్కువగా కలిగి ఉన్న క్యాబేజీ గుండెజబ్బుల నుంచి రక్షిస్తుంది. క్యాబేజీలో విటమిన్ ఎ, రిబోఫ్లేవిన్, ఫోలేట్, బి6లు, పీచుపదార్థాలు ఎక్కువగా ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగ్గా పనిచేస్తుంది. రక్తములో చక్కెర స్థాయి సమతుల్యము చేస్తుంది. శరీరములా కొవ్వు నిల్వలు పేరుకు పోకుండా చేస్తుంది. ముఖ్యంగా కాన్సర్ నిరోధకంగా క్యాబేజీ తినొచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. క్యాబేజ్‌లో అమినో యాసిడ్స్ గొ




ప్పగా ఉండటం వల్ల ఇది మంటను తగ్గించడంలో బాగా సహాయప డుతుంది. అంతేకాదు పొటాషియం ఎక్కువగా ఉన్న క్యాబేజీని తీసుకోవడం వల్ల రక్తపోటు సమస్య తగ్గుతుంది. క్యాబేజీని తినడం వల్ల అధిక బరువు, కండరాల నొప్పులు తగ్గించి జుట్టు పెరుగుదల పెరుగుతుంది. క్యాబేజ్ లోని బీటా కెరోటిన్ కంటెంట్ కళ్ళులోపల మచ్చల క్షీణత నివారణకు సహాయపడుతుంది. క్యాబేజీని ఆహారంలో క్రమం తప్పకుండా తీసుకున్నట్లయితే అధిక బరువుకు చెక్ పెట్టవచ్చునని వైద్యులు చెబుతున్నారు. క్యాబేజ్ మొత్తాన్ని ఉడికించినా అందులో 33 క్యాలరీలు మాత్రమే ఉంటాయి. క్యాబేజ్ లో అధికంగా ఫైబర్ కంటెంట్ మలబద్ధకం నుం డి ఉపశమనం అంధించడంలో సహాయపడుతుంది. క్యాబేజ్ లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉన్నాయి.కాబట్టి, వృద్ధాప్య గుర్తులకు దారితీసే ఫ్రీరాడికల్స్ నుండి చర్మాన్ని రక్షిస్తుంది. కంటి శుక్లాలు రాకుండా దూరంగా ఉంచతుంది. పిల్లలకు పాలిచ్చే తల్లులు ఎక్కువగా క్యాబేజీని తిన్నట్లయితే పాలు బాగా పడతాయి. క్యాజేజీ దగ్గుకు కూడా మంచి మందుగా పనిచేస్తుంది. క్యాబేజీ ఆకులను నమిలినా లేదా క్యాబేజీ ఆకుల రసం తీసి తాగిన దగ్గు మటుమాయమవుతుంది. క్యాబేజీ ఆకుల రసాన్ని అలాగే తాగలేనివారు కాస్త పంచదార కలుపుకుంటే సరి.

## చల్లని వాతావరణంతో ఆస్తమాతో మరింత ఇబ్బంది... ఎందుకు వస్తుంది?



వర్షాకాలం, శీతాకాలం వస్తుందంటే చాలు ఆస్తమా వున్నవారు అదిరిపోతుంటారు. అంటే.. ఎండాకాలంలో ఇది రాదని కాదు. ఎక్కువగా చల్లగా వున్నప్పుడే ఇది తలెత్తుతుంది. ఆస్తమా, సైనసైటిస్ ఈ రెండూ వేర్వేరు వ్యాధులైనప్పటికీ ఒకదానికొకటికి సంబంధం వుంది. దీర్ఘకాలంగా సైనసైటిస్‌తో బాధపడుతున్నప్పుడు అది ఆస్తమాగా మారే అవకాశం ఎక్కువ. 5 మైక్రాన్ల కన్నా తక్కువ వుండే కణాలు సైనస్‌లో ఆగకుండా నేరుగా ఊపిరితిత్తులలోకి వెళ్లిపోతాయి. వీటిని బయటకు పంపించేందుకు శరీరం విశ్వప్రయత్నం చేస్తుంది. ఫలితంగానే తుమ్ములు వస్తాయి. అంతేకాకుండా వాతావరణ కాలుష్యం, ఇంట్లో పరిసరాలు శుభ్రంగా లేకపోవడం, దుమ్ము, ధూళి ఎక్కువగా వుండే ప్రదేశాల్లో వుండటం వల్ల కూడా ఆస్తమా వచ్చేందుకు కారణమవుతుంది.

తరచూ జలుబు చేయడం, జలుబుతో ఎక్కువ రోజులు బాధపడటం అనేది సైనస్ వ్యాధి ప్రాథమిక లక్షణం. ఆ తర్వాత దశలో జలుబు చేసినప్పుడు ముక్కులు బిగదీసుకుపోవడం వుంటుంది. తల బరువుగా అనిపించడమే కాకుండా ముక్కు నుంచి ఆకుపచ్చని, పసుపచ్చని ద్రవం కారుతుంటుంది. ఆస్తమాలో ప్రధానంగా కనిపించేవి దగ్గు, ఆయాసం, పిల్లికూతలు. కొందరిలో అయితే దగ్గు మాత్రమే కనిపిస్తుంది. ఛాతీ పట్టేసినట్లు బరువుగా అనిపిస్తుంది. దీన్ని నిరోధించేందుకు హోమియో మందులు కూడా వున్నాయి. ఈ మందుల వల్ల ఆస్తమాను శాశ్వతంగా నిరోధించవచ్చని వైద్యులు చెపుతున్నారు. ఇంగ్లీషు మందుల ద్వారా ఆస్తమాను తరిమేయడం సాధ్యం కాదని అంటున్నారు.



# సినిమా



## ప్రొడ్యూసర్ మారాడు.. అ నిర్మాణ సంస్థకే ఎందుకిలా

ఈ ఏడాది రిలీజైన 'హనుమాన్' సినిమా బాక్సాఫీస్ వద్ద ఎంత సంచలన విజయం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రూ. 40 కోట్లతో రూపొందించిన ఈ సినిమా దేశవ్యాప్తంగా దాదాపు రూ.350 కోట్లు కొల్లగొట్టింది. ఈ సినిమాని ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై నిరంజన్ రెడ్డి నిర్మించారు. అయితే ఈ సినిమా రెండో పార్ట్ కి నిర్మాత మారిపోయారు. ఇక నిరంజన్ రెడ్డి నిర్మిద్దామనుకున్న ఇంకో ప్రాజెక్ట్ కూడా వేరే నిర్మాణ సంస్థ చేతిలోకి వెళ్ళింది. ఇంతకీ అ సినిమా ఏంటి? ఎం జరుగుతుందంటే..

ఇండస్ట్రీలోకి ఎంటర్ అయినా తక్కువ కాలంలోనే గేమ్ ఛేంజింగ్ నిర్మాణ సంస్థగా పేరు తెచ్చుకుంది 'ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్'. హనుమాన్‌తో బ్లాక్ బస్టర్ హిట్ సొంతం చేసుకున్న ఈ బ్యానర్ పార్ట్ 2ని మాత్రం 'మైత్రి మూవీ మేకర్స్'కి వదిలేసింది. తాజాగా నితిన్ హీరోగా విక్రమ్ కుమార్ డైరెక్షన్‌లో వస్తున్న ఓ సినిమాని వదిలేసుకుంది. దీంతో ఆ సినిమాని 'యువీ క్రియేషన్స్' సొంతం చేసుకుంది. ఇక నిరంజన్ రెడ్డి ప్రస్తుతం సాయి దుర్గ తేజ్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ 'SDT18' ని నిర్మిస్తున్నారు. ఇక ప్రస్తుతం నితిన్.. వెంకీ కుడుముల దర్శకత్వంలో తెరకెక్కిన రాబిన్ హుడ్ సినిమా రిలీజ్ కి సిద్ధంగా ఉంది. ఆయన నెక్స్ట్ వేణు శ్రీరామ్ డైరెక్షన్ లో నటిస్తున్నా 'తమ్ముడు' సినిమా మహా శివరాత్రికి రిలీజ్ కానుంది. అనంతరం వేణు యేల్దండి రూపొందిస్తున్న 'ఎల్లమ్మ' సినిమాతో పాటు విక్రమ్ కుమార్ సినిమా సమాంతరంగా షూటింగ్ జరుపుకోనుంది.



## నాగ చైతన్యతో మరోసారి జత కట్టనున్న బుట్టబొమ్మ..!

స్టార్ హీరో అక్కినేని నాగచైతన్య ప్రస్తుతం ఒక సాలిడ్ హిట్ కోసం ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. గతేడాది కస్టడీతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన చైతూ భారీ డిజాస్టర్‌ను అందుకున్నాడు. ఇక ప్రస్తుతం అతడి ఆశలన్ని తండేల్ చిత్రంపైనే ఉన్నాయి. కార్తికేయ 2 ఫేం చందూ మొండేటి దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమాలో సాయి పల్లవి కథానాయికగా నటిస్తుండగా.. గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ నిర్మిస్తున్నాడు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ఫిబ్రవరి 07న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమా అనంతరం నాగ చైతన్య విరుపాక్ష దర్శకుడితో ఒక సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. సాయి ధరమ్ తేజ్‌కి విరుపాక్ష లాంటి బ్లాక్ బస్టర్‌ను అందించిన దర్శకుడు కార్తీక్ వర్మ దర్శకత్వంలో చైతూ ఓ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ చేయబోతున్నట్లు తెలుస్తుంది. అయితే ఈ సినిమాలో కథానాయికగా పూజా హెగ్దేను తీసుకోనున్నారని టాక్ నడుస్తుంది. ఒకవేళ ఇదే నిజమైతే దాదాపు 10 ఏండ్ల తర్వాత వీరిద్దరి మళ్లీ కలిసి నటించనున్నారు. ఇంతకుముందు వీరిద్దరు కలిసి 'ఒక లైలా కోసం' అనే సినిమా చేశారు. 2014లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి హిట్ అందుకుంది.

## ధనుష్.. ఎందుకంత అసూయ'

### నయనతార హాట్ కామెంట్స్




సౌతిండియా లేడి సూపర్ స్టార్ 'నయనతార' స్టార్ హీరో ధనుష్‌పై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా ఆమె ధనుష్‌కి బహిరంగ లేఖ రాశారు. ధనుష్ వ్యక్తిత్వాన్ని టార్గెట్ చేస్తూ ఆమె తీవ్ర విమర్శలు చేశారు. "ఫ్యాన్స్‌కి సినిమా వేదికలపై నీతులు చెప్పే నీకు.. మిగతా తోటి ఆర్టిస్ట్‌తో ఎలా నడుచుకోవాలో తెలీదా" అంటూ మండిపడ్డారు. ఒక డాక్యుమెంటరీ రైట్స్ విషయంలో మొదలైన వీరిద్దరూ గొడవ ఇప్పుడు బహిరంగంగా రచ్చ చేస్తోంది. ఇంతకీ ఏమైందంటే.. 2015లో 'నానుమ్ రౌడీ ధాన్'(నేను రౌడీనే) అనే చిత్రాన్ని నయనతార, విగ్నేష్ జంటగా ధనుష్ నిర్మించారు. ఈ సినిమాతోనే ప్రేమలో పడ్డ నయనతార, విగ్నేష్ ఘనంగా పెళ్లి కూడా చేసుకున్నారు. ఈ పెళ్లిని డాక్యుమెంటరిగా చిత్రీకరించి నెట్‌ఫ్లిక్స్‌లో ఎప్పుడో విడుదల చేయాల్సి ఉంది. కానీ.. తీవ్ర ఆలస్యం అయ్యింది. దీనికి ప్రధాన కారణం ధనుష్ అని తెలుస్తోంది. ఈ డాక్యుమెంటరీలో నయనతార జీవితంలో ఎంతో ప్రధానమైన 'నానుమ్ రౌడీ ధాన్' సినిమా క్లిప్స్, లిరిక్స్ వాడుకునేందుకు ధనుష్ నిరాకరించాడు. అలాగే ఈ డాక్యుమెంటరీ ట్రైలర్‌లో సినిమాలోని 3 సెకన్ల విజువల్స్ వాడుకున్నందుకు ధనుష్ రూ. 10 కోట్లు డిమాండ్ చేశాడట. దీంతో ఆమె ధనుష్‌పై తీవ్రంగా ఫైర్ అయ్యింది.

## పుష్ప 2 ప్రమోషన్స్ కోసం రూ.150 కోట్లు




'పుష్ప ది రూల్' చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమయ్యారు ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ రష్మిక మందన్నా కథానాయికగా సుకుమార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్స్‌లో జోరు పెంచేందుకు మూవీ మేకర్స్ సిద్ధమయ్యారు. ఈ ప్రమోషన్స్ కోసం పుష్ప 2 టీమ్ ఖర్చుచేయబోయే డబ్బుతో మరో పాన్ ఇండియన్ సినిమానే నిర్మించొచ్చు. ఎన్ని కోట్లు ఖర్చు పెడుతున్నారో తెలుసా.. ఈ సినిమా ప్రమోషన్స్ కేవలం నిర్మాణ సంస్థ 'మైత్రి మూవీ మేకర్స్'మాత్రమే చూసుకోవడం లేదు. పుష్ప రాజ్ కోసం పలు కార్పొరేట్ సంస్థలు కూడా బరిలోకి దిగాయి. దేశవ్యాప్తంగా పుష్ప సినిమా క్రియేట్ చేసిన సంచలనాన్ని దృష్టిలో పెట్టుకొని 'పుష్ప 2' సినిమాని జోరుగా ప్రచారం చేసేందుకు సిద్ధమయ్యారు. దీనికోసం ఏకంగా రూ.150 కోట్లు ఖర్చుపెట్టనున్నారు. పలు బ్రాండ్‌లు ఈ సినిమాని ప్రమోట్ చేయనున్నాయి. ప్రతి సిటీలోను పుష్ప హొర్డింగ్స్ కనిపించేలా ప్లాన్ చేశారు. భాషతో సంబంధం లేకుండా ఏ ఛానల్ ఓపెన్ చేసిన పుష్పనే కనిపించనున్నాడు. ఇక 2021లో రిలీజైన 'పుష్ప' సినిమా కోసం ఎలాంటి ప్రమోషన్స్ చేయని విషయం తెలిసిందే. ఎలాంటి ప్రమోషన్స్ లేకుండానే నార్త్ మార్కెట్‌ని కూడా షేక్ చేసిన క్రెడిట్ ఆ సినిమాకే చెందుతుంది. అయితే 'పుష్ప 2' చివరి క్షణం వరకు షూటింగ్ జరుపుకుంటున్న సందర్భంగా మేకర్స్ ఇలా భారీ ప్రమోషన్స్ ప్లాన్ చేశారు. త్వరలోనే ఈ చిత్ర ప్రమోషన్స్‌ను పాట్నా, కలకత్తా, చెన్నయ్, కొచ్చి, బెంగళూరు, ముంబయ్, హైదరాబాద్‌లో మాసివ్‌గా నిర్వహించబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా తెలియజేసిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే 'పుష్ప-2 ది రూల్' చిత్ర ట్రైలర్ లాంచ్‌ను ఈ నెల 17న బిగ్గెస్ట్ ఈవెంట్ ఫర్ ఇండియన్ బిగ్గెస్ట్ ఫిలింగా పాట్నాలో అత్యంత గ్రాండ్‌గా నిర్వహించబోతున్నారు. 17 నవంబర్ రోజు సాయంత్రం 6 గంటల 03 నిమిషాలకు ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ ప్రకటించారు.

## రూ. 50 కోట్ల క్లబ్‌లోకి 'క'



దీపావళికి థియేటర్లలోకి వచ్చిన 'క'.. డే 1 నుండి పాజిటివ్ టాక్‌తో రన్ అవుతూ.. కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. థ్రిల్లర్ జానర్‌లో ప్రేక్షకులకు సరికొత్త సినిమాటిక్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చి ఘన విజయాన్ని అందుకుందీ చిత్రం. దీపావళి బాక్సాఫీస్ రేసులో విన్నర్‌గా నిలిచిన ఈ సినిమా ఇప్పుడు రూ. 50 కోట్ల క్లబ్‌లోకి సైతం చేసి.. సక్సెస్‌కు కొలమానంగా నిలిచింది. ఈ చిత్రం వరల్డ్ వైడ్‌గా 50 కోట్ల రూపాయల గ్రాస్ కలెక్షన్స్ సాధించినట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. బ్లాక్‌బస్టర్ సక్సెస్‌తో సెకండ్ వీక్ కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం థర్డ్ వీక్‌కి చేరుకుని.. థర్డ్ వీక్‌లోనూ విజయవంతంగా ప్రదర్శింపబడుతుండటం విశేషం. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు ఓవర్సీస్‌లోనూ 'క' సినిమాకు ఇప్పటికీ మంచి వసూళ్లు వస్తున్నాయని మేకర్స్ చెబుతున్నారు. సినిమా బాగుంటే ప్రేక్షకులు ఎప్పుడైనా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా ఆదరిస్తారని చెప్పేందుకు కిరణ్ అబ్బవరం 'క' ది బెస్ట్ ఎగ్జాంపుల్ అనేగా బాక్సాఫీస్ వద్ద టాక్‌ని రాబట్టుకుంటోంది. కిరణ్ అబ్బవరం డిఫరెంట్ పాత్రలో నటించిన ఈ సినిమాలో నయన్ సారిక, తన్వీ రామ్ హీరోయిన్లుగా నటించారు. శ్రీమతి చింతా వరలక్ష్మి సమర్పణలో శ్రీచక్రాస్ ఎంటర్ టైన్‌మెంట్స్ బ్యానర్ పై చింతా గోపాలకృష్ణ రెడ్డి భారీ ప్రొడక్షన్ వ్యాల్యూస్‌తో ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శక ద్వయం సుజీత్, సందీప్ ఈ సినిమాతో తమ ప్రతిభ నిరూపించుకున్నారు. ఈ సినిమాను తెలుగులో ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి రిలీజ్ చేయగా.. ఈ నెల 22న మలయాళంలో స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ తన వేఫరర్ ఫిలింస్‌పై రిలీజ్ చేయబోతున్నారు. త్వరలోనే ఇతర భాషలలోనూ ఈ సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ సక్సెస్‌తో టీమ్ అంతా ఆనందంగా ఉంది.

# 175 సీట్లు గెలుస్తాం



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార 'మహాయుతి' కూటమి గెలుపు తథ్యమని, మూడు పార్టీలు కనీస ఉమ్మడి కార్యక్రమంతో రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి పనిచేస్తాయని ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ చెప్పారు. నవంబర్ 20న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో తమ కూటమి 175 సీట్లు గెలుచుకుంటుందని శనివారంనాడిక్కడ ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు. బారామతి నియోజకవర్గం నుంచి తాను కనీసం లక్ష ఓట్ల అధిక్యంతో గెలుస్తానని ఎన్‌సీపీ చీఫ్ ధీమా వ్యక్తం చేశారు.

**ఏ ఒక్కరికీ సంపూర్ణ మెజారిటీ సాధ్యం కాదు**

ఉత్తరాది రాజకీయాలు, దక్షిణాది రాజకీయాలు భిన్నంగా ఉంటాయని, మహారాష్ట్ర ఎన్నికలు పూర్తిగా భిన్నమైనవని అజిత్ చెప్పారు. 1985 నుంచి మహారాష్ట్రలో ఓ ఒక్క పార్టీ సంపూర్ణ మెజారిటీ సాధించలేదని, ఈసారి కూడా ఇదే పరిస్థితి ఉంటుందని అన్నారు. మహారాష్ట్రలో ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే ఎవరో ఒకరి సహాయం తీసుకోక తప్పదని అన్నారు. నవాబ్ మాలిక్‌కు టికెట్‌పై అడిగినప్పుడు, అది తన ఒక్కడి నిర్ణయం కాదని, కూటమి కలిసికట్టుగా టిక్కెట్లు ఇచ్చిందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో 400 ప్లస్ సీట్లపై ఇచ్చిన నినాదంపై 'మహా వికాస్ అఘాడి' తప్పుడు ప్రచారం చేసిందని, ఇదే జరిగితే రాజ్యాంగాన్ని మార్చేస్తారని, రిజర్వేషన్లు ఆపేస్తారని, దేశాన్ని హిందూ దేశంగా ప్రకటిస్తారని తప్పుడు ప్రచారాన్ని వ్యాప్తి చేసిందని తప్పుపట్టారు. ఇలాంటివేవీ ఈ దేశంలో జరిగే ప్రసక్తే లేదన్నారు.

**నేను ద్రోహిని కాను..**

పవార్ కుటుంబంలో చిచ్చుపై మాట్లాడుతూ, ప్రభుత్వంలోకి వెళ్తామని ఎన్నోసార్లు శరద్ పవార్‌తో తమ ఎమ్మెల్యేలు చెప్పారని, ఆ సమయంలో ఆయన తన రిటైర్‌మెంట్‌ను ప్రకటించి మళ్లీ వెనక్కి తీసుకున్నారని చెప్పారు. శరద్ పవార్ మనసులో ఏముందో ఎవరూ చెప్పలేరని, చివరకు సుప్రియా సూలే కూడా చెప్పలేరని అన్నారు. తాను వంచకుడినికాదని, తాను పార్టీలోనే ఉన్నానని, పార్టీ గుర్తు కూడా తనతోనే ఉందని, అసెంబ్లీ స్పీకర్ తమకు గుర్తు కేటాయించారని, ప్రస్తుతం ఇది సుప్రీంకోర్టు ముందు ఉందని అజిత్ పవార్ వివరణ ఇచ్చారు.

# అభివృద్ధి కోసం బీజేపీకి ఓటేయండి



**ముంబై :** మహారాష్ట్రలో మరోసారి మహాయుతి ప్రభుత్వం రావాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని మోదీ అన్నారు. తమ కూటమి ప్రభుత్వ పనితీరుపై ఇక్కడి ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సమాజంలోని ప్రతీ వర్గానికి సాధికారత కల్పించడమే తమ లక్ష్యమన్న ప్రధాని మోదీ.. అఘాడీ కూటమి కంటే తమది భిన్నమైన అభివృద్ధి పంథా అని ప్రకటించారు.మేరా బూత్ సబ్సే మజ్ బూత్ కార్యక్రమంలో భాగంగా.. మహారాష్ట్రకు చెందిన బీజేపీ కార్యకర్తలతో సమావేశమైన మోదీ.. మరోసారి మహారాష్ట్రలో బీజేపీ కూటమి విజయం సాధిస్తుందంటూ భరోసా కల్పించారు. 2.5 ఏళ్ల మహాయుతి ప్రభుత్వ హయంలో మహారాష్ట్ర ప్రజలకు మంచి పరిపాలన అందించారని ప్రశంసించిన మోదీ.. ప్రజలు సైతం అత్యంత సంతృప్తిగా ఉన్నారన్నారు. అందుకే..రానున్న ఐదేళ్లు మనమే ఉండాలని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారంటూ ప్రకటించారు.ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తల కృషిని ప్రశంసించిన ప్రధాని మోదీ.. మీ అవిశ్రాంతి ప్రయత్నాల వల్లే పార్టీ ఈ తీరుగా బలపడింది అంటూ అభినందనలు తెలిపారు. నెలల తరబడి పార్టీ కోసం కార్యకర్తల పడిన కష్టాలకు ప్రతిఫలం మరికొన్ని రోజుల్లోనే వస్తుందన్నారు. అయితే.. ఎలక్షన్ల వరకు ఇలానే కృషి చేయాలంటూ కార్యకర్తలకు కర్తవ్య బోధ చేశారు.

కాగా.. మహారాష్ట్రలో పోటీ అంతా రెండు కూటముల మధ్యనే ఉంది. ఇందులో మహాయుతి కూటమిలో భారతీయ జనతా పార్టీ (బిజెపి), ఏక్‌నాథ్ షిండే శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్‌సిపి) ఉన్నాయి. మరోవైపు, ప్రతిపక్ష మహా వికాస్ అఘాడి లో కాంగ్రెస్, ఉద్ధవ్ థాకరేకి చెందిన శివసేన (), శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (్రాఖ), అఖిలేష్ యాదవ్ సమాజ్ వాదీ పార్టీ , ఇతర కొన్ని చిన్న పార్టీలు కలిసి పోటీ చేస్తున్నాయి. మహాయుతి కూటమిలో ఃఏఖ అత్యధికంగా 148 స్థానాల్లో పోటీ చేస్తోంది. షిండే వర్గానికి చెందిన శివసేన 85 స్థానాలలో, అజిత్ పవార్ నేతృత్వంలోని ఔఅఖ వర్గం 55 స్థానాల్లో పోటీ చేస్తోంది. మహా అఘాడీ వర్గంలో కాంగ్రెస్ 102 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన) 94 స్థానాల్లో, శరద్ పవార్ వర్గానికి చెందిన ఔఅఖ (్రాఖ) 85 అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టింది. అఖిలేష్ యాదవ్ కు చెందిన ఎస్పీ తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను నిలబెట్టగా.. మిగతా పార్టీలు 4 స్థానాల్లో పోటీ చేస్తున్నారు.

# ఇదేమన్నా స్కామా?



అమెరికాలో ఉన్నత విద్యాభ్యాసానికి వెళ్లిన విద్యార్థులపై అక్కడి సామాజిక మాధ్యమాల్లో ప్రస్తుతం విపరీతంగా చర్చ జరుగుతోంది. ఇంతమంది ఇండియన్లు అమెరికాకు ఎందుకు వస్తున్నారని, డిగ్రీ కోసం కాకుండా అమెరికాలో ఉద్యోగం, వీసాల కోసం ప్రయత్నిస్తున్నారని యూజర్లు కామెంట్లు పెడుతున్నారు. అమెరికాలోని ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్ ఫాం రెడ్డిట్ లో ఓ యువతి చేసిన పోస్టు ప్రస్తుతం చర్చకు దారితీసింది. అమెరికాలో పుట్టిపెరిగిన 26 ఏళ్ల యువతినంటూ చెప్పుకున్న సదరు యూజర్.. తాను కంప్యూటర్ సైన్స్ లో మాస్టర్స్ కోసం ఓ సాధారణ యూనివర్సిటీ కాలేజీలో చేరానన్నారు. తొలిరోజు క్లాసుకు వెళ్లినపుడు అక్కడున్న వారిని చూసి ఆశ్చర్యపోయానని వివరించారు. తన క్లాసులో 99 శాతం మంది విదేశీయులేనని, అందులోనూ ఇండియన్లేనని పేర్కొంది. ఆ యూనివర్సిటీ పెద్దగా పేరున్నదేమీ కాదని చెబుతూ.. ఇలాంటి కాలేజీలో ఇంతమంది విదేశీయులు చేరారంటే ఇదేమన్నా స్కామ్ అయి ఉంటుందా అని సందేహం వ్యక్తం చేసింది. ఇంతమంది ఇండియన్లు నిజంగా అమెరికాకు మాస్టర్స్ డిగ్రీ కోసమే వచ్చారా.. ఇక్కడ ఉద్యోగం సంపాదించుకుని, వీసా పొందాలని వచ్చే వారు చాలామంది నెలల తరబడి ఉద్యోగాల కోసం వెతుకుతున్నా దొరకడంలేదని చెప్పింది. ఎన్నో ఆశలతో వస్తున్న వారిలో చాలామంది యువతీయువకులు చివరకు బాధితులుగా మిగిలిపోతున్నారని సానుభూతి వ్యక్తం చేసింది. వారి పరిస్థితి చూస్తే, భవిష్యత్తుపై వారి ఆశలు వింటుంటే తనకు వారిపై జాలి కలుగుతోందని చెప్పింది. అదే సమయంలో క్లాస్ రూంలో వారి ప్రవర్తన సరిగా లేదని విమర్శించింది. ఓవైపు ప్రొఫెసర్ క్లాసు తీసుకుంటున్నా పలువురు విద్యార్థులు గట్టిగా మాట్లాడుతున్నారని, క్లాస్ రూంలో ఎలా ప్రవర్తించాలో వారికి తెలియదని ఎద్దేవా చేసింది. ఈ పోస్టుకు బదులిస్తూ.. అంతకుముందుతో పోలిస్తే ఇటీవలి కాలంలో అమెరికా వర్సిటీలలో చేరే భారత విద్యార్థుల సంఖ్య పెరుగుతోందని ఓ యూజర్ చెప్పారు. ఎడ్యుకేషన్ లోన్లు సులభంగా లభించడంతో పాటు యూనివ ర్సిటీల దరఖాస్తు విధానాలను సరళీకృతం చేయడమూ ఓ కారణమేనని వివరించారు. కాగా, అమెరికా ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. 2022-23 విద్యాసంవత్సరంలో అమెరికాలోని వివిధ యూనివర్సిటీలలో చేరిన ఇండియన్ స్టూడెంట్ల సంఖ్య 2,68,923.. ఏటేటా దాదాపు ఇంతే మొత్తంలో భారత విద్యార్థులు అమెరికా వర్సిటీలలో చేరుతున్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై బీజేపీ, కాంగ్రెస్ చీఫ్‌లకు ఈసీ నోటీసు



**న్యూఢిల్లీ:** మహారాష్ట్ర జార్ఖాండ్ అసెంబ్లీ ఎన్నికల వేళ బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం చేసుకున్న ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ చర్యలకు దిగింది. రెండు ప్రత్యర్థి పార్టీలు చేసిన ఫిర్యాదులపై స్పందన తెలియజేయాలంటూ బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు వేర్వేరుగా ఈసీ లేఖలు రాసింది. సోమవారం మధ్యాహ్నం ఒంటిగంట లోగా వారి వివరణను తమముందు ఫైల్ చేయాలని ఆదేశించింది. జార్ఖాండ్, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు, ఉప ఎన్నికల్లో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్టు నవంబర్ 11న బీజేపీ ఫిర్యాదు చేసినట్టు ఖర్గేకు రాసిన లేఖలో ఈసీ తెలిపింది. ఇదే తరహాలో నడ్డాకు కూడా ఈసీ లేఖ రాస్తూ, ఎన్నికల ప్రచారంలో స్టార్ క్యాంపెయినర్లు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని నవంబర్ 13న కాంగ్రెస్ రెండు ఫిర్యాదులు చేసినట్టు తెలిపింది.

**ఫిర్యాదులివే...**

ఎన్నికలకు సిద్ధమైన మహారాష్ట్రలో రాహుల్ గాంధీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తూ రాజ్యాంగం గురించి తప్పుడు ఆరోపణలు చేశారని, రాష్ట్రాల మధ్య విభేదాలు సృష్టించే ప్రయత్నం చేశారని పేర్కొంటూ ఆయనపై బీజేపీ ఈసీకి ఫిర్యాదు చేసింది. బీజేపీ ప్రతినిధి బృందం నవంబర్ 6న ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను కలిసిందని, రాహుల్ తన ప్రసంగాల్లో రాష్ట్రాలను ఒకరిపై మరొకరిని ఉసిగొలిపే ప్రయత్నాలు చేశారని, అబద్ధాలు ప్రచారం చేశారని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ నవంబర్ 11న మీడియాకు తెలిపారు. కాగా, కాంగ్రెస్ పార్టీ సైతం ఈసీకి రెండు ఫిర్యాదులు చేసింది. ఒకటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాగా, మరొకటి కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై చేసింది. మహారాష్ట్ర, జారా?ండ్‌లో వీరు తప్పుదారి పట్టించే విభజన ప్రసంగాలు చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తీవ్రమైన ఎన్నికల ఉల్లంఘనలకు పాల్పడటంపై విచారణ జరపాలని ఈసీని కోరినట్టు జైరాం రమేష్ తెలిపారు. ఈసీకి కాంగ్రెస్‌కు రాసిన లేఖల ప్రతులను కూడా ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. రెండు విడతల జారా?డ్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా తొలివిడత నవంబర్ 13న జరుగగా, రెండో విడత నవంబర్ 23న జరగాల్సి ఉంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు సైతం ఒకే విడతలో నవంబర్ 20న జరగనున్నాయి. రెండు రాష్ట్రాల కౌంటింగ్ నవంబర్ 23న జరిపి అదేరోజు ఫలితాలు ప్రకటిస్తారు.

## చంద్రబాబు సోదరుడు రామ్మూర్తినాయుడు కన్నుమూత

**హైదరాబాద్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సోదరుడు, టాలీవుడ్ హీరో నారా రోహిత్ తండ్రి రామమూర్తి నాయుడు శనివారం కన్ను మూశారు. కొద్దిరోజుల కిందట అనారోగ్యానికి గురైన ఆయన, హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో సీఎం చంద్రబాబుకు ఈ విషయం తెలిసింది.చిన్నాన్న ఆరోగ్యం విషయంలో తెలియగానే అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకున్నారు మంత్రి లోకేష్. అసెంబ్లీ నుంచి నేరుగా గన్నవరం ఎయిర్‌పోర్టుకు వెళ్లారు. అక్కడి నుంచి హైదరాబాద్‌కు వెళ్లారు. తీవ్ర అస్వస్థతో హైదరాబాద్‌లో గచ్చిబౌలిలోని ఏఐజీ ఆసుపత్రిలో వెంటి లేటర్‌పై చికిత్స పొందుతూ రామ్మూర్తి నాయుడు కన్ను మూసినట్లు నందమూరి రామకృష్ణ వెల్లడించారు. ఆయన మరణానికి సంతాపం ప్రకటించారు. ప్రస్తుతం ఢిల్లీలో ఉన్న చంద్రబాబు.. సోదరుడి మరణవార్త తెలియగానే హైదరాబాద్‌కు బయల్దేరారు.ఏఐజీ హాస్పిటల్ రిలీజ్ చేసిన హెల్త్ బులిటిన్ ప్రకారం.. ఈ నెల 14న ఉదయం 8 గంటలకు రామమూర్తి నాయుడు కార్డియాక్ అరెస్ట్‌తో అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆయన కుటుంబ సభ్యులు హుటాహుటిన హాస్పిటల్‌కు తరలించారు. అప్పటి నుంచి ఆయనకు వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందిస్తున్నారు. శనివారం ఆయన ఆరోగ్య పరిస్థితి మరింత విషమించింది. మధ్యాహ్నం 12 గంటల 45 నిమిషాలకు రామ్మూర్తి నాయుడు మరణించినట్లు వైద్యులు స్పష్టం చేశారు.నారా కర్జురనాయుడు-అమ్మన్నమ్మ దంపతుల రెండో కుమారుడు రామ్మూర్తి నాయుడు. సీఎం చంద్రబాబుకు తమ్ముడు. టీడీపీలో చేరిన రామమూర్తి నాయుడు 1994లో చంద్రగిరి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో ఆయన ఓటమి పాలయ్యారు. ఆ తర్వాత రాజకీయాల నుంచి తప్పుకున్నారు. రామమూర్తి నాయడుకి ఇద్దరు పిల్లలు. ఒకరు హీరో రోహిత్ కాగా, మరొకరు గిరీష్.

## ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లాను భారత్ రప్పిస్తారా..? కెనడా విదేశాంగ మెలోనీ ఏం చెప్పారంటే..?



అరెస్టయిన ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌కు అప్పగించాలని కోరుతామని కేంద్రం చెప్పిన విషయం తెలిసిందే. అయితే, ఉగ్రవాదిని భారత్‌కు అప్పగిస్తారా? అని కెనడా విదేశాంగ మంత్రిని మెలోనీ జాలీని ప్రశ్నించగా.. ఈ విషయం తనకు ఎలాంటి సమాచారం లేదన్నారు. ఖలిస్తానీ ఉగ్రవాది అర్ష్ దల్లా భారత్‌లో మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్నాడు. ఇటీవల అతన్ని కెనడా పోలీసులు అరెస్టు చేశారు. అయితే, దల్లాను భారత్‌కు అప్పగించాలని కోరుతామని భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. మెలోనీ జాలీని భారత్ డిమాండ్‌పై ప్రశ్నించగా.. ఈ విషయం ఇంకా విచరణలోనే ఉందని.. దానిపై ఇప్పుడు ఏమీ చెప్పలేనన్నారు. భారత దౌత్యవేత్తల నుంచి ఏదైనా సమాచారం కోరితే వారితో మాట్లాడుతామని.. అప్పగింత విజ్ఞప్తిపై నిర్దిష్ట సమాచారం లేదన్నారు. విదేశాంగ మంత్రిత్వ శాఖ స్థాయిలో చర్చలు కొనసాగిస్తామన్నారు. కెనడాలో కాల్పుల కేసులో అర్ష్ దల్లా అక్టోబర్ 28న అరెస్టయ్యాడు. అర్ష్ దల్లా భారత్ నుంచి పరారై కెనడాలో ఆశ్రయం పొందుతున్నాడు. అతనిపై హత్య, హత్యాయత్నం, దోపిడీ, ఉగ్రవాద చర్యలకు పాల్పడడం తదితర 50కిపైగా కేసులు నమోదయ్యాయి. మే 2022లో దల్లాపై రెడ్ కార్నర్ నోటీసు జారీ అయ్యింది. 2023 సంవత్సరంలో అర్ష్ దల్లాను భారత్ ఉగ్రవాదిగా ప్రకటించింది. అతన్ని అప్పగించాలని గతంలో కెనడా ప్రభుత్వాన్ని కేంద్రం కోరింది. భారత్, కెనడా మధ్య సంబంధాలు దెబ్బతిన్న తరుణంలో అర్ష్ దల్లా ఉదంతం మరోసారి వెలుగులోకి వచ్చింది. ఇటీవల, కెనడాలోని హిందూ దేవాలయంపై ఖలిస్తాన్ తీవ్రవాదులు దాడి చేయగా.. ప్రధాని నరేంద్ర మోదీ సైతం ఘటనపై విమర్శలు గుప్పించారు.

## 40 నిమిషాల్లోనే ఢిల్లీ టు శాన్‌ఫ్రాన్సిస్కో




**న్యూయార్క్ :** వ్యోమనౌక అంటే వ్యోమగాములను అంతరిక్షంలోకి తీసుకెళ్లేది అనే అర్థం మారే అవకాశం ఉన్నది. వ్యోమనౌకను సూపర్‌ఫాస్ట్ విమానంగా వినియోగించేందుకు స్పేస్‌ఎక్స్ సీఈఓ ఎలాన్ మస్క్ కొత్త ప్రణాళికలు రచిస్తున్నట్టు తెలుస్తున్నది. ప్రపంచంలోని ప్రధాన నగరాల మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించాలని మస్క్ భావిస్తున్నారట. తన స్పేస్‌ఎక్స్ సంస్థకు చెందిన స్టార్‌షిప్ వ్యోమనౌక ద్వారా అంగారకుడిపైకి మనుషులను పంపించాలని ఇంతకాలంగా మస్క్ ప్రణాళిక. అయితే, భూమిపై మనుషుల ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు స్టార్‌షిప్‌ను వినియోగించాలని మస్క్ వ్యూహాలు రచిస్తున్నట్టు ఒక కథనం వెలువడింది. స్టార్‌షిప్ ద్వారా సాధారణ విమాన ప్రయాణ దూరాన్ని దాదాపు 2,200 శాతం తగ్గించొచ్చని మస్క్ భావిస్తున్నట్టు 'యూనిలాడ్ టెక్' వార్తాసంస్థ పేర్కొన్నది.

**గంటకు 27 వేల కిలోమీటర్ల వేగం..**

మొదట అమెరికాలోని న్యూయార్క్ నుంచి చైనాలోని షాంఘై మధ్య స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ ప్రణాళికలు రచిస్తున్నట్టు వార్తాసంస్థ తెలిపింది. ఈ రెండు నగరాల మధ్య విమాన ప్రయాణ దూరం దాదాపుగా 14 గంటల 50 నిమిషాలు. స్టార్‌షిప్‌లో మాత్రం 39 నిమిషాల్లో చేరుకోవచ్చుట. గంటకు 27 వేల కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించే సామర్థ్యం స్టార్‌షిప్ వ్యోమనౌకకు ఉంది. రెండో దశలో లండన్ నుంచి న్యూయార్క్‌కు, పారిస్ నుంచి న్యూయార్క్‌కు, ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు సైతం స్టార్‌షిప్‌ను నడిపించాలని మస్క్ భావిస్తున్నారట. ఇది కనుక అందుబాటులోకి వస్తే ప్రయాణ సమయం బాగా తగ్గి ఢిల్లీ నుంచి శాన్ ఫ్రాన్సిస్కోకు కేవలం 40 నిమిషాల్లోనే చేరుకోవచ్చు.

## యూపీలో ఘోర రోడ్డు ప్రమాదం

పొగమంచు ఏడుగురి ప్రాణాలు తీసింది. వీరిలో అప్పుడే పెళ్లి చేసుకుని వస్తున్న జంట కూడా ఉంది. ఉత్తరప్రదేశ్‌లోని బిజ్నోర్‌లో ఈ ఉదయం జరిగిందీ విషాదం. పొగమంచు కమ్మేయడంతో బాధితులు ప్రయాణిస్తున్న వాహనానికి ముందు వెళ్తున్న టెంపో కనిపించకపోవడంతో దానిని బలంగా ఢీకొట్టింది. దీంతో ఏడుగురు అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన కొత్త జంటకు నిన్న సాయంత్రమే ఝూర?ండ్‌లో వివాహమైంది. అనంతరం వాహనంలో ధామ్‌పూర్‌లోని వరుడి ఇంటికి వస్తుండగా ఈ ఘటన జరిగింది. ముందు వెళ్తున్న టెంపోను బలంగా ఢీకొట్టడంతో వాహనాలు రెండూ పక్కనే ఉన్న లోయలోకి పడిపోయాయి. ప్రమాద సమయంలో వధూవరులు, అత్తమామలు, వరుడి సోదరుడు సహా వాహనంలో 11 మంది ఉన్నారు. ప్రమాదంలో నవదంపతులతోపాటు వారి కుటుంబంలోని మరో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పొగమంచు కారణంగా దారి కనిపించకపోవడం వల్లే ఈ ఘటన జరిగిందని పోలీసులు ప్రాథమికంగా తేల్చారు. ప్రమాదంపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్యసాయం అందించాలని అధికారులను ఆదేశించారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : **SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702.** E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.